శుభోదయం!
ప్రతీ అక్షరం..ప్రజా సమరం......!
WWW.SUBHODAYAMDAILY.COM
హైదరాబాద్, సంపుటి : 01, సంచిక : 292, పేజీలు : 08, ఎడిటర్ : వి. శ్రీనివాసరావు (6281773157) శనివారం - 04- జనవరి - 2025

## 2023లో కాస్ట్లీ గిఫ్ట్స్‌ను అందుకున్న బైడెన్ దంపతులు..
# మోదీ ఇచ్చిన బహుమతే అత్యంత ఖరీదైనది



20 వేల అమెరికన్ డాలర్ల విలువైన 7.5 క్యారెట్ల డైమండ్ ను మోదీ

భూమి నుంచి వచ్చిన వజ్రం తరహాలోనే ఆ గ్రీన్ డైమండ్ లక్షణాలు ఉంటాయట

నేషనల్ డెస్క్: మరికొన్ని రోజుల్లో అమెరికా అధ్యక్ష బాధ్యతల నుంచి దిగిపోతున్న మిగతా 2లో..

## చైనాలో మరో మహమ్మారి..
# హెచ్ఎంపీవీ లక్షణాలు, నివారణ చర్యలు ఇవే..!




ఈ వైరస్ సోకిన వారిలో కొవిడ్ తరహా లక్షణాలే కనిపిస్తాయని తెలిసింది

వైరస్ తీవ్రమైతే బ్రోన్కైటిస్, న్యుమోనియా వంటి సమస్యలకు దారితీస్తుంది

## సిడ్నీ టెస్టుకు రోహిత్ దూరం.. భారత క్రికెట్‌లో
# అసలేం జరుగుతోందని ప్రశ్నించిన సంజయ్ మంజ్రేకర్



సిడ్నీ టెస్టుకు దూరమైన కెప్టెన్ రోహిత్ శర్మ

విశ్రాంతి పేరుతో మ్యాచ్‌కు దూరంగా ఉండడం ఏంటని సర్వత్రా ప్రశ్నలు

టాస్ సమయంలో ఈ విషయమై కనీస చర్చ జరగకపోవడం దారుణమన్న సంజయ్ మంజ్రేకర్

న్యూఢిల్లీ,: సిడ్నీ వేదికగా జరుగుతున్న ఐదో టెస్టులో భారత కెప్టెన్ రోహిత్ శర్మ తప్పుకోవడం అందరినీ షాక్ కు గురి చేసింది. మిగతా 2లో..

## నేను చెప్పినవి తప్పయితే శాశ్వతంగా రాజకీయాల నుంచి తప్పుకుంటా.. ఎమ్మెల్సీ కవిత సంచలన వ్యాఖ్యలు




ఇది బీసీలకు కాంగ్రెస్ పార్టీ చేసిన ద్రోహం

రెండు జాతీయ పార్టీలు బీసీలకు తీరని అన్యాయం చేశాయి

1980లో మండల్ కమిషన్ నివేదిక ఇస్తే కాంగ్రెస్ ప్రభుత్వం ఎందుకు అమలు చేయలేదు..

హైదరాబాద్ : బీసీలకు రిజర్వేషన్ల అమలు విషయంలో కాంగ్రెస్, బీజేపీ ప్రభుత్వాలు నిర్లక్ష్యం వహించాయని బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత పేర్కొన్నారు.

## గోదావరి ఫేజ్-2 ప్రాజెక్టుపై
# అధికారులతో చర్చించిన సీఎం

- ట్రిపుల్ ఆర్ సౌత్ పార్ట్‌పై సీఎం రేవంత్ రెడ్డి కీలక నిర్ణయం తీసుకునే ఛాన్స్..!
- బోర్డు చైర్మన్ హోదాలో జలమండలి అధికారులతో తొలిసారి సీఎం రేవంత్ రెడ్డి సమావేశం
- 2050 నాటికి నగర అవసరాలను దృష్టిలో పెట్టుకొని ప్రణాళికలు సిద్ధం చేయాలని సూచన
- మంజీరా పైప్ లైన్‌కు అదనంగా ప్రత్యామ్నాయ పైప్ లైన్ నిర్మించాలని సూచన



తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జలమండలి అధికారులతో సమావేశమయ్యారు. బోర్డు చైర్మన్ హోదాలో ఆయన తొలిసారి ఈ సమావేశం నిర్వహించారు. 2050 నాటికి నగర ప్రజల అవసరాలను దృష్టిలో పెట్టుకొని భవిష్యత్తు ప్రణాళికలు సిద్ధం చేయాలని జలమండలి అధికారులను ఆదేశించారు. గోదావరి, ఫేజ్-2ప్రాజెక్టుపై అధికారులతో చర్చించారు. మల్లన్న సాగర్, కొండపోచమ్మ సాగర్ నుంచి నీటి సేకరణపై చర్చించారు. నగర ప్రజల అవసరాలకు మిగతా 2లో..

## ఎన్నికల సమయంలోనే బీఆర్ఎస్ నేతలు బీసీల గురించి మాట్లాడుతున్నారు



బీఆర్ఎస్ పాలనలో బీసీలకు ఏమాత్రం గౌరవం దక్కలేదని విమర్శ

అధికారంలో ఉన్నన్నాళ్లు బీసీలు గుర్తుకు రాలేదని మండిపాటు

పదేళ్ళు బీసీలకు ఏం చేసిందో చెప్పాలని నిలదీత

**హైదరాబాద్,** : ఎన్నికల సమయంలోనే బీఆర్ఎస్ నేతలు బీసీల గురించి మాట్లాడుతున్నారని మంత్రి పొన్నం ప్రభాకర్ విమర్శించారు. మిగతా 2లో..

## గంటకు 180 కిలోమీటర్ల వేగంతో దూసుకెళ్తున్న వందే భారత్ స్లీపర్ రైలు..



**న్యూఢిల్లీ,:** భారతీయ రైల్వేశాఖ ప్రతిష్టాత్మకంగా వందే భారత్ రైళ్లను ప్రవేశపెట్టిన విషయం తెలిసిందే. ఇప్పటికే దేశవ్యాప్తంగా పలు మార్గాల్లో ఈ రైళ్లు పరుగులు తీస్తున్నాయి. 2019లో ప్రారంభించిన వందే భారత్ ఎక్స్‌ప్రెస్‌కు మంచి ఆదరణ లభిస్తున్నది. ఈ క్రమంలో రైల్వేశాఖ స్లీపర్ వర్షన్ అందుబాటులోకి తెచ్చింది. ఈ వందే భారత్ స్లీపర్ రైళ్లు మరికొన్ని రోజుల్లో పట్టాలెక్కించేందుకు రైల్వే శాఖ కసరత్తు చేస్తోంది. ఇందులో భాగంగానే ఇప్పటికే ఈ రైలుకు ట్రయల్ రన్స్ చేపడుతున్నారు. రైలు వేగాన్ని పెంచేందుకు పలు పరీక్షలు నిర్వహిస్తున్నారు. తాజాగా రాజస్థాన్‌లోని కోటా రైల్వే డివిజన్‌లో వందే భారత్ స్లీపర్ రైలుకు పరీక్షలు నిర్వహించారు. ఈ పరీక్షల్లో రైలు గరిష్ఠంగా గంటకు 180 కిలోమీటర్ల వేగాన్ని అందుకుంది. మిగతా 2లో..

## సావిత్రిబాయి పూలేకు డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ నివాళులు




- మహిళా సాధికారత కోసం ఆమె తన జీవితాన్ని అంకితం చేశారన్న పవన్
- బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతి కోసం పూలే దంపతులు ఎంతో కృషి చేశారని వ్యాఖ్య
- సావిత్రిబాయి పూలే 194వ జయంతి

**అమరావతి,:** సావిత్రిబాయి పూలే 194వ జయంతి సందర్భంగా ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా స్త్రీ విద్యపై మొట్టమొదటిసారి గళమెత్తిన ఉద్యమకారిణి అని, మహిళల విద్య కోసం ఎంతోగానో శ్రమించిన దేశంలోని మొట్టమొదటి

## రైతులు మళ్లీ కొత్తగా ఎందుకు
# ప్రమాణ పత్రాలు ఇవ్వాలి....

ప్రమాణపత్రం ఇస్తేనే రైతుభరోసా పైసలు ఇస్తాం అంటున్నారు..

రైతు భరోసా కింద ఒక్క రూపాయి కూడా ఇవ్వలేదు..

కాంగ్రెస్ ప్రభుత్వాన్ని రైతులు ఊరురా నిలదీయాలి..

### రేవంత్ సర్కార్‌ను నిలదీసిన కేటీఆర్




హైదరాబాద్ : ప్రజాపాలనలో స్వీకరించిన దరఖాస్తులు కాకుండా.. రైతులు మళ్లీ కొత్తగా ఎందుకు ప్రమాణ పత్రాలు ఇవ్వాలి..? అని రేవంత్ రెడ్డి సర్కార్‌ను బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ నిలదీశారు. రైతులు కాదు ప్రమాణపత్రాలు ఇవ్వాల్సింది.. రేవంత్ రెడ్డి ఇవ్వాలి అని కేటీఆర్ సూచించారు. తెలంగాణ భవన్‌లో కేటీఆర్ మీడియాతో మాట్లాడారు. రాష్ట్రంలో వ్యవసాయ రంగానికి ఎన్నికల మేనిఫెస్టోలో కూడా హామీలు ఇచ్చారు. ఎన్నికలప్పుడేమో కాంగ్రెస్ నేతలు బాండ్ పేపర్లు రాసిచ్చారు.. మిగతా 2లో..

## ఏపీ-మేకర్ ల్యాబ్ ఆన్ వీల్స్ వాహనాన్ని
# పరిశీలించిన మంత్రి నారా లోకేశ్

- అధునాతన సాంకేతికతపై అవగాహన కోసం మేకర్ ల్యాబ్ ఆన్ వీల్స్
- స్కూళ్ల వద్దకే వెళ్లి అవగాహన కల్పించేలా వాహనాలకు రూపకల్పన
- విద్యార్థులకు భవిష్యత్ సాంకేతికతను వివరించే లక్ష్యంతో కీలక ప్రాజెక్టు



**అమరావతి,:** ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, రోబోటిక్స్, ఇంటర్నెట్ ఆఫ్ థింగ్స్ వంటి అధునాతన సాంకేతిక రంగాల్లో అంతర్జాతీయంగా వస్తున్న మార్పులపై విద్యార్థుల్లో అవగాహన కల్పించేందుకు ప్రఖ్యాత సాఫ్ట్ వేర్ సంస్థ ఇన్ఫోసిస్ సహకారంతో ఏపీ-మేకర్ ల్యాబ్ ఆన్ వీల్స్ ను ఏపీ ప్రభుత్వం మంగళగిరిలో ప్రయోగాత్మకంగా అందుబాటులోకి తెచ్చింది. రాష్ట్రంలోని విద్యార్థులకు భవిష్యత్ సాంకేతికతను వివరించే లక్ష్యంతో ప్రారంభించనున్న ఈ నమూనా వాహనాన్ని రాష్ట్ర విద్య, ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖ మంత్రి నారా లోకేశ్ ఉండవల్లి నివాసంలో నేడు పరిశీలించారు. పైలట్ ప్రాజెక్టుగా ఈ వాహనం మంగళగిరిలోని పాఠశాలలకు వెళ్లి పిల్లల్లో అవగాహన కల్పిస్తుంది. ఆ తరువాత రాష్ట్ర వ్యాప్తంగా వివిధ ప్రాంతాల్లోని మిగతా 2లో..

## ప్రభుత్వ ఆసుపత్రులకు రోజుకు 5 బ్రెయిన్ డెడ్ కేసులు వస్తున్నాయి



- గుంటూరు మెడికల్ కాలేజీలో అవయవదానంపై అవగాహన కార్యక్రమం
- అవయవదానం చేసేందుకు ప్రజలు ముందుకు రావాలన్న సత్యకుమార్
- పేదలను మభ్యపెట్టి అవయవాలు తీసుకునే ఆసుపత్రులపై చర్యలు తప్పవని వార్నింగ్ మిగతా 2లో..

## నేటి నుంచి ఇంటర్ విద్యార్థులకు
# మధ్యాహ్న భోజనం...



- ఇంటర్మీడియట్ విద్యను బలోపేతం చేసేందుకు మంత్రి నారా లోకేశ్ చర్యలు
- డొక్కా సీతమ్మ పథకం పేరిట ఇంటర్ విద్యార్థులకు మధ్యాహ్న భోజనం
- నేడు విజయవాడలో లాంఛనంగా ప్రారంభించనున్న మంత్రి లోకేశ్

**అమరావతి,:** రాష్ట్రంలో ఇంటర్మీడియట్ విద్యను బలోపేతం చేసేందుకు విద్య, ఐటీ శాఖ మంత్రి నారా లోకేశ్ నిర్మాణాత్మక చర్యలకు శ్రీకారం చుట్టారు. ప్రభుత్వ కళాశాలల్లో విద్యార్థుల హాజరుశాతం, ఫలితాల మెరుగుదలకు పలు చర్యలు చేపట్టారు. ఇందులో మిగతా 2లో..

## 2023లో కాస్లీ గిఫ్ట్‌ను అందుకున్న బైడెన్ దంపతులు..
# మోదీ ఇచ్చిన బహుమతే అత్యంత ఖరీదైనది

నేషనల్ డెస్క్: మరికొన్ని రోజుల్లో అమెరికా అధ్యక్ష బాధ్యతల నుంచి దిగిపోతున్న జో బైడెన్ విదేశీ ప్రముఖుల నుంచి ఖరీదైన బహుమతులు అందుకున్నట్లు తెలిసింది. విదేశీ ప్రముఖులు తమ అధికారిక పర్యటనల్లో భాగంగా అధ్యక్షుడు జో బైడెన్‌తోపాటు ఫస్ట్ లేడీ జిల్ బైడెన్ కు ఖరీదైన బహుమతులు అందజేశారు. వీటిల్లో భారత ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ .. జిల్ బైడెన్‌కు ఇచ్చిన గిఫ్ట్ మాత్రం అత్యంత ఖరీదైనదిగా తెలిసింది. 2023 జూన్‌లో ప్రధాని మోదీ అమెరికాలో పర్యటించిన విషయం తెలిసిందే. వాషింగ్టన్ డీసీలో ఉన్న శ్వేతసౌధంలో ఆ దేశ అధ్యక్షుడు జో బైడెన్ .. ప్రధాని మోదీకి విందు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా బైడెన్ దంపతులకు మోదీ అరుదైన కానుకలను అందజేశారు. 20 వేల అమెరికన్ డాలర్ల విలువైన 7.5 క్యారెట్ల డైమండ్ ను మోదీ.. జిల్ బైడెన్‌కు గిఫ్ట్‌గా ఇచ్చారు. దీని ఖరీదు మన భారత కరెన్సీలో రూ.17.15 లక్షలు. 2023లో అమెరికా అధ్యక్ష దంపతులకు లభించిన అన్ని బహుమతుల్లోకెల్లా ఇదే అత్యంత ఖరీదైనదిగా నిలిచింది. పరిశోధనశాలలో అభివృద్ధి చేసిన 7.5 క్యారెట్ల గ్రీన్ డైమండ్‌ను అమెరికా ఫస్ట్ లేడీ జిల్ బైడెన్‌కు మోదీ గిఫ్ట్‌గా ఇచ్చారు. భూమి నుంచి వచ్చిన వజ్రం తరహాలోనే ఆ గ్రీన్ డైమండ్ లక్షణాలు ఉంటాయట. ఆ వజ్రం ఎకో ఫ్రెండ్లీ. సౌర, పవన విద్యుత్తు ద్వారా ఆ వజ్రాన్ని తయారు చేశారు. ఈ వజ్రాన్ని కాగితపు గుజ్జుతో తయారు చేసిన చిన్న పెట్టెలో ఉంచి జిల్‌కు అందించారు. ఇక జిల్‌కు యూఎస్‌లోని ఉక్రేనియన్ రాయబారి నుంచి ఓ బ్రూచ్ కూడా బహుమతిగా అందినట్లు తెలిసింది. దీని విలువ 14 వేల అమెరికన్ డాలర్లు ఉంటుంది. 2023లో అధ్యక్షుడు బైడెన్ దంపతులు అందుకున్న ఖరీదైన బహుమతుల వివరాలను యునైటెడ్ స్టేట్స్ చీఫ్ ఆఫ్ ప్రొటోకాల్ కార్యాలయం తాజాగా విడుదల చేసింది.

## చైనాలో మరో మహమ్మారి..
## హెచ్‌ఎంపీవీ లక్షణాలు, నివారణ చర్యలు ఇవే..!

నేషనల్ డెస్క్: ఐదేళ్ల క్రితం ప్రపంచాన్ని గడగడలాడించిన కరోనా మహమ్మారికి పుట్టినిల్లుగా చెప్పుకునే చైనాలో ఇప్పుడు మరో వైరస్ వ్యాప్తి కలవరానికి గురిచేస్తోంది. ప్రస్తుతం అక్కడ హ్యూమన్ మెటాప్న్యూమోవైరస్ తీవ్రంగా వ్యాప్తి చెందిందని, కొవిడ్ వెలుగులోకి వచ్చిన సరిగ్గా ఐదేండ్ల తర్వాత మరో ప్రమాదకర వైరస్ వ్యాప్తి చెందుతున్నదని స్థానిక, సామాజిక మాధ్యమాల్లో వార్తలు వస్తున్నాయి. ఈ వైరస్ బారినపడి అక్కడి ప్రజలు పెద్ద ఎత్తున ఆసుపత్రుల్లో చేరుతున్నట్లు సమాచారం. హెచ్‌ఎమ్‌పీవీతోపాటు ఇన్‌ఫ్లూయెంజా ఏ, మైకోప్లాస్మా, నిమోనియా, కొవిడ్ -19 వైరస్‌లు కూడా వ్యాప్తి చెందుతున్నట్లు తెలిసింది. ప్రస్తుత పరిస్థితుల్లో ఆ దేశవ్యాప్తంగా ఎమర్జెన్సీ ప్రకటించినట్లు పలువురు నెటిజన్లు పేర్కొంటున్నారు. అయితే, దీనిపై స్పష్టత లేదు. ఈ నేపథ్యంలో ఈ కొత్త వైరస్ లక్షణాలు, ఎలా వ్యాపిస్తుంది, నివారణ చర్యలు వంటి విషయాలు ఇప్పుడు తెలుసుకుందాం.

కొవిడ్ తరహా లక్షణాలే

ఈ వైరస్ సోకిన వారిలో కొవిడ్ తరహా లక్షణాలే కనిపిస్తాయని తెలిసింది. దగ్గు, జ్వరం, ముక్కు రంధ్రాలు మూసుకుపోవడం, శ్వాస తీసుకోవడంలో ఇబ్బందులు వంటి లక్షణాలు ఈ వైరస్ సోకిన వారిలో ప్రధానంగా కనిపిస్తుంటాయి. వైరస్ తీవ్రమైతే బ్రోన్కైటిస్, న్యుమోనియా వంటి సమస్యలకు దారితీస్తుంది. మూడు లేదా ఆరురోజుల వరకూ లక్షణాలు ఉంటాయి. ఇన్‌ఫెక్షన్ తీవ్రతను బట్టి లక్షణాలు వేర్వేరు వ్యవధిలో ఉంటాయి. కరోనా మాదిరిగానే ఒకరి నుంచి మరొకరికి ఈ వైరస్ ఈజీగా సోకుతుంది. చిన్న పిల్లలు, వృద్ధులు, రోగనిరోధక శక్తి తక్కువగా ఉన్న వాళ్లపై ఈ వైరస్ ప్రభావం ఎక్కువగా ఉంటుంది. ఈ వైరస్ దరి చేరకుండా పలు జాగ్రత్తలు తీసుకోవాల్సి ఉంటుంది. చేతులను తరచూ సబ్బుతో శుభ్రంగా కడుక్కోవాలి. దగ్గినప్పుడు లేదా తుమ్మినప్పుడు నోరు, ముక్కును కప్పుకోవడం.. మన పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడం, రద్దీ ఉన్న ప్రదేశాలకు దూరంగా ఉండడం వంటివి తప్పనిసరిగా పాటించాలి. తద్వారా వైరస్ వ్యాప్తిని కాస్తమేర కట్టడి చేసే అవకాశం ఉంటుంది.

## నేను చెప్పినవి తప్పయితే శాశ్వతంగా రాజకీయాల నుంచి తప్పుకుంటా.. ఎమ్మెల్సీ కవిత సంచలన వ్యాఖ్యలు

హైదరాబాద్ : బీసీలకు రిజర్వేషన్ల అమలు విషయంలో కాంగ్రెస్, బీజేపీ ప్రభుత్వాలు నిర్లక్ష్యం వహించాయని బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత పేర్కొన్నారు. రెండు జాతీయ పార్టీలు బీసీలకు తీరని అన్యాయం చేశాయని, నేను చెప్పినవి తప్పయితే శాశ్వతంగా రాజకీయాల నుంచి తప్పుకుంటానని కవిత సంచలన వ్యాఖ్యలు చేశారు. ఇందిరా పార్క్ వద్ద నిర్వహించిన బీసీ మహాసభలో కవిత పాల్గొని ప్రసంగించారు. ఈ దేశ మొదటి ప్రధాని నెహ్రూ కాకా కాలేల్కర్ కమిషన్ నివేదికను తిరస్కరించారు. ఇది బీసీలకు కాంగ్రెస్ పార్టీ చేసిన ద్రోహం కాదా..? మండల్ కమిషన్ మొరార్జీ దేశాయ్ నియమించారు కానీ కాంగ్రెస్ ప్రభుత్వాలు కాదు. మండల్ కమిషన్ నివేదికను కాంగ్రెస్ పార్టీ తొక్కిపెట్టింది కానీ అమలు చేయలేదు. 1980లో మండల్ కమిషన్ నివేదిక ఇస్తే కాంగ్రెస్ ప్రభుత్వం ఎందుకు అమలు చేయలేదు..? మళ్లీ కాంగ్రెసేతర ప్రధాని వీపీ సింగ్ వచ్చినప్పుడే కమిషన్ నివేదికను అమలు చేసింది. బీసీల కోసం పని చేస్తున్న వీపీ సింగ్ ప్రభుత్వాన్ని బీజేపీ పార్టీ కూలగొట్టింది అని కవిత గుర్తు చేశారు. నెహ్రూ, ఇందిరా గాంధీ, రాజీవ్ గాంధీ హయాంలో బీసీలకు అన్యాయం జరిగింది. బీసీలకు రిజర్వేషన్లు ఇస్తే దేశం విచ్ఛిన్నం అవుతుందని రాజీవ్ గాంధీ అన్నారు. 2011 కులగణన చేసిన నివేదికను అప్పటి యూపీఏ ప్రభుత్వం బహిర్గతం చేయలేదు. ఆ తర్వాత వచ్చిన బీజేపీ ప్రభుత్వం కూడా నివేదిక బయటపెట్టలేదు. కులగణన చేయబోమని బీజేపీ స్పష్టం చేసింది. రెండు జాతీయ పార్టీలు బీసీలకు తీరని అన్యాయం చేశాయి. నేను చెప్పినవి తప్పయితే శాశ్వతంగా రాజకీయాల నుంచి తప్పుకుంటానని కవిత సవాల్ విసిరారు. కేవలం ప్రాంతీయ పార్టీలు మాత్రమే బీసీలకు న్యాయం చేశాయి. కేసీఆర్, ఎన్టీఆర్ వంటి ప్రాంతీయ పార్టీల నాయకులు మాత్రమే బీసీలకు న్యాయం చేశారు. దేశానికి స్వాతంత్ర్యం వచ్చి 75 ఏళ్లు గడిచినా బీసీలకు జరిగిన లాభం ఏమిటో ఆలోచించాలి. సావిత్రీబాయి పూలే ఆడబిడ్డ కాదు పులిబిడ్డ. మహిళా విద్యాకు ఎంతగానో కృషి చేశారు. ఎంతో మంది మహిళలకు చదువును నేర్పించారు సావిత్రీబాయి. ఎన్ని అవాంతరాలు ఎదురైనా సమాజ వికాసం కోసం పని చేశారు అని కవిత ప్రశంసించారు.

## ఎన్నికల సమయంలోనే బీఆర్ఎస్ నేతలు
# బీసీల గురించి మాట్లాడుతున్నారు

**హైదరాబాద్, :** ఎన్నికల సమయంలోనే బీఆర్ఎస్ నేతలు బీసీల గురించి మాట్లాడుతున్నారని మంత్రి పొన్నం ప్రభాకర్ విమర్శించారు. ఈరోజు ఆయన మీడియాతో మాట్లాడుతూ... బీఆర్ఎస్ పాలనలో బీసీలకు ఏమాత్రం గౌరవం దక్కలేదన్నారు. అధికారంలో ఉన్న పదేళ్లు బీఆర్ఎస్ నేతలకు బీసీలు గుర్తుకు రాలేదని, ఇప్పుడు మాత్రం వారి గురించి మాట్లాడటం విడ్డూరంగా ఉందన్నారు. బీఆర్ఎస్ అధికారంలో ఉన్న పదేళ్లలో బీసీలకు ఏం చేసిందో చెప్పాలని నిలదీశారు. బీఆర్ఎస్ ముఖ్య రాజకీయ పదవుల్లో ఏదో ఒక పదవిని బీసీలకు ఇవ్వాలని డిమాండ్ చేశారు. తమ పార్టీలో ఒక కులానికి చెందిన వ్యక్తి సీఎం అయితే... మరో కులానికి చెందిన వ్యక్తి పీసీసీ చీఫ్ అయ్యారని తెలిపారు. పార్టీలో తానూ హక్కుదారుడినే అని ఈటల రాజేందర్ అన్నందుకే ఆయనను బయటకు పంపించారన్నారు. బీసీ హాస్టళ్లను బీఆర్ఎస్ పదేళ్లు పట్టించుకోలేదని విమర్శించారు. స్థానిక సంస్థల్లో బీసీల రిజర్వేషన్లు తగ్గించిందే బీఆర్ఎస్ అన్నారు. తమ ప్రభుత్వం చేయిస్తున్న కుటుంబ సర్వే వివరాలను పబ్లిక్ డొమైన్‌లో పెట్టి నిపుణులతో చర్చించి అన్ని వర్గాలకు న్యాయం చేస్తామన్నారు. కామారెడ్డి బీసీ డిక్లరేషన్‌ను అమలు చేసి తీరుతామన్నారు. కాంగ్రెస్ పార్టీలో వ్యక్తుల ఇష్టాయిష్టాలతో సంబంధం ఉండదన్నారు. పార్టీ అజెండానే ముఖ్యమన్నారు.

## సావిత్రిబాయి పూలేకు డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ నివాళులు

మొదటి పేజి తరువాయి

ఈ సందర్భంగా స్త్రీ విద్యపై మొట్టమొదటిసారి గళమెత్తిన ఉద్యమకారిణి అని, మహిళల విద్య కోసం ఎంతోగానో శ్రమించిన దేశంలోని మొట్టమొదటి మహిళా ఉపాధ్యాయురాలు అని జనసేనాని పేర్కొన్నారు. తన జీవితాన్ని మహిళలకు విద్య అందించడం కోసం, మహిళా సాధికారత కోసం అంకితం చేసిన ప్రప్రథమ మహిళా ఉపాధ్యాయురాలు అని కొనియాడారు. కుల వ్యవస్థకు, పితృస్వామ్యానికి, అంటరానితనానికి వ్యతిరేకంగా ఉద్యమించిన సావిత్రిబాయి స్ఫూర్తి అందరికీ ఆదర్శం అన్నారు. బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతి కోసం పూలే దంపతులు ఎంతో కృషి చేశారని పవన్ గుర్తు చేశారు. కులమత భేదాలకు అతీతంగా సమాజం కోసం పరితపించిన సావిత్రిబాయి పూలే జయంతి సందర్భంగా ఆమెకు ఘననివాళి అర్పిస్తున్నానని డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ తెలిపారు.

## ప్రభుత్వ ఆసుపత్రులకు రోజుకు 5 బ్రెయిన్ డెడ్ కేసులు వస్తున్నాయి

**అమరావతి,:** అవయవదానం చేయడానికి ప్రజలు ముందుకు రావాలని ఏపీ ఆరోగ్య మంత్రి సత్యకుమార్ పిలుపునిచ్చారు. అవయవదానంపై గుంటూరు మెడికల్ కాలేజీలో అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సత్యకుమార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అవయవదానంపై ప్రజల్లో అవగాహన తీసుకురావడం అభినందనీయమని చెప్పారు. ప్రభుత్వ ఆసుపత్రులకు రోజుకు ఐదు బ్రెయిన్ డెడ్ కేసులు వస్తున్నాయని తెలిపారు. పేదలను మభ్యపెట్టి అవయవాలు తీసుకునే ఆసుపత్రులపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అవయవాలపై వ్యాపారం చేస్తే కఠిన చర్యలు తప్పవని వార్నింగ్ ఇచ్చారు.

## నేటి నుంచి ఇంటర్ విద్యార్థులకు మధ్యాహ్న భోజనం...

**అమరావతి,:** రాష్ట్రంలో ఇంటర్మీడియట్ విద్యను బలోపేతం చేసేందుకు విద్య, ఐటీ శాఖ మంత్రి నారా లోకేశ్ నిర్మాణాత్మక చర్యలకు శ్రీకారం చుట్టారు. ప్రభుత్వ కళాశాలల్లో విద్యార్థుల హాజరుశాతం, ఫలితాల మెరుగుదలకు పలు చర్యలు చేపట్టారు. ఇందులో భాగంగా రాష్ట్రవ్యాప్తంగా 475 ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో విద్యనభ్యసిస్తున్న 1,48,419 మంది ఇంటర్మీడియట్ విద్యార్థులకు 'డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకం' అమలు చేయాలని నిర్ణయించారు. జనవరి 4 విజయవాడ పాయకాపురంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మధ్యాహ్న భోజన పథకాన్ని మంత్రి లోకేశ్ లాంఛనంగా ప్రారంభిస్తారు. రాష్ట్రవ్యాప్తంగా నిర్వహించే ఈ కార్యక్రమంలో మంత్రులు, ఎమ్మెల్యేలు పాల్గొననున్నారు. 475 ప్రభుత్వ జూనియర్ కళాశాలలకు 398 పాఠశాలలు అనుసంధానమై ఉండగా, అక్కడ భోజనాలను తయారు చేస్తారు. మిగిలిన 77 కళాశాలలను కేంద్రీకృత వంటశాలలకు అనుసంధానించారు. ఇంటర్మీడియట్ విద్యార్థుల మధ్యాహ్న భోజన పథకం అమలుకు ఈ ఏడాది రూ.27.39 కోట్లు, వచ్చే విద్యాసంవత్సరంలో రూ.85.84 కోట్లు ఖర్చుచేయనున్నారు.

# సిడ్నీ టెస్టుకు రోహిత్ దూరం.. భారత క్రికెట్‌లో అసలేం జరుగుతోందని ప్రశ్నించిన సంజయ్ మంజ్రేకర్



**న్యూఢిల్లీ,:** సిడ్నీ వేదికగా జరుగుతున్న ఐదో టెస్టులో భారత కెప్టెన్ రోహిత్ శర్మ తప్పుకోవడం అందరినీ షాక్ కు గురి చేసింది. అది కూడా డూ ఆర్ డై లాంటి మ్యాచ్‌లో ఒక జట్టు కెప్టెన్ ఇలా విశ్రాంతి పేరుతో మ్యాచ్‌కు దూరంగా ఉండడం ఏంటని సర్వత్రా ప్రశ్నలు తలెత్తుతున్నాయి. అయితే, హిట్‌మ్యాన్ ఇటీవల పేలవమైన ఫామ్‌తో సతమతమవుతున్న విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలోనే అతడు మ్యాచ్‌కు దూరమై ఉండొచ్చని వార్తలు వస్తున్నాయి. కాగా, ఒక జట్టు కెప్టెన్, అందులోనూ కీలక మ్యాచ్‌లో టీమ్ కు దూరం కావడం పట్ల టాస్ సమయంలో కనీసం వివరాలు కూడా అడగకపోవడం దారుణమని కామెంటేటర్ సంజయ్ మంజ్రేకర్ అన్నాడు. రోహిత్ గైర్హాజరుపై రవిశాస్త్రి అసలేం మాట్లాడకపోవడం ఆశ్చర్యం కలిగించిందని పేర్కొన్నాడు. ఒక కెప్టెన్.. సిరీస్‌ను నిర్ణయించే నిర్ణయాత్మక మ్యాచ్‌లో విశ్రాంతి పేరుతో జట్టుకు దూరం కావడం ఏంటని, అసలు భారత క్రికెట్‌లో ఏం జరుగుతోందని మంజ్రేకర్ ప్రశ్నించారు. ఇది ఈ ఏడాది భారత క్రికెట్‌లో అతిపెద్ద సంఘటనలలో ఒకటి అని వ్యాఖ్యానించాడు. అయితే, టాస్ తర్వాత ఈ విషయం గురించి చాలా తక్కువగా మాట్లాడటం ఆసక్తికరంగా మారిందని మంజ్రేకర్ పేర్కొన్నాడు. ఇక మ్యాచ్‌లో రోహిత్ బెంచ్‌కే పరిమితం కావడంతో టాస్‌కు వచ్చిన తాత్కాలిక సారథి బుమ్రా మాట్లాడుతూ.. "మా కెప్టెన్ ఈ గేమ్‌లో విశ్రాంతి తీసుకోవడంతో జట్టు పగ్గాలు చేపట్టాల్సి వచ్చింది. ఇందులో ఎటువంటి స్వార్థం లేదు. జట్టుకు ఏది మేలు చేస్తుందో మేము అదే చేస్తాం" అని అన్నాడు. "రోహిత్ శర్మ సాదాసీదా క్రికెటర్ కాదు. భారత క్రికెట్‌లో అతనో గొప్ప ఆటగాడు. ఎన్నో చిరస్మరణీయమైన విజయాలు అందించాడు. అలాంటి ఆటగాడు కీలక మ్యాచ్ కు ముందు కఠిన నిర్ణయం తీసుకోవడం శోచనీయం. అసలేం జరిగిందనేది అభిమానులతో మనం పంచుకోవాలి. టాస్ కోసం జస్ప్రీత్ బుమ్రా బయటకు వెళ్లడం చూసినప్పుడు, వారి మనసుల్లో మొదటి ఆలోచన రోహిత్ శర్మకు ఏమైంది? అతనే స్వచ్ఛందంగా తప్పుకున్నాడా? లేదా తొలగించబడ్డాడా? అనేది తెలుసుకోవాలని వారికి ఉంటుంది" అని స్టార్ స్పోర్ట్స్‌తో మంజ్రేకర్ అన్నాడు. "అతను విశ్రాంతి తీసుకుంటున్నాడని బుమ్రా చెప్పిన ఆ మాట నేను నమ్ముతున్నాను. మరి అభిమానులు దానిని అంగీకరిస్తారా? రోహిత్ ఈ సిరీస్‌లో మొదటి టెస్టు ఆడలేదు. న్యూజిలాండ్ సిరీస్‌కు ముందు దేశవాళీ క్రికెట్ ఆడలేదు. ఎవరికైనా విశ్రాంతి అవసరమైతే కీలక మ్యాచ్ తర్వాత తీసుకుంటారు. అందులోనూ జట్టు కెప్టెన్ ఇలాంటి నిర్ణయం తీసుకోవడం నిజంగా ఆశ్చర్యం కలిగించింది" అని అన్నారాయన. "రోహిత్ తన మినహాయింపును రహస్యంగా ఉంచడానికి అతను ఆల్-టైమ్ గ్రేట్ కాదు. ఒకవేళ విరాట్ కోహ్లీ కనుక అలా చేసుంటే నేను అర్థం చేసుకోగలను. కానీ రోహిత్ కేవలం 40 సగటుతో 60కి పైగా టెస్టులు మాత్రమే ఆడాడు. కానీ, అతని గైర్హాజరు వెనుక ఉన్న కారణాన్ని ఎందుకు రహస్యంగా ఉంచుతున్నారో నాకు అర్థం కాలేదు. చాలా మిస్టీరియస్‌గా ఉంది" అని సంజయ్ మంజ్రేకర్ చెప్పినట్లు విజ్డెన్ పేర్కొంది.

# గోదావరి ఫేజ్-2 ప్రాజెక్టుపై అధికారులతో చర్చించిన సీఎం

మొదటి పేజి తరువాయి



గోదావరి ఫేజ్-2 ప్రాజెక్టుపై అధికారులతో చర్చించారు. మల్లన్న సాగర్, కొండపోచమ్మ సాగర్ నుంచి నీటి సేకరణపై చర్చించారు. నగర ప్రజల అవసరాలకు అనుగుణంగా 20 టీఎంసీలు తెచ్చుకునేలా మార్పులకు ముఖ్యమంత్రి ఆమోదం తెలిపారు. మంజీరా పైప్ లైన్‌కు అదనంగా ప్రత్యామ్నాయ పైప్ లైన్‌ను నిర్మించాలని అధికారులను ఆదేశించారు.

### ట్రిపుల్ ఆర్ సౌత్ పార్ట్‌పై సీఎం రేవంత్ రెడ్డి కీలక నిర్ణయం తీసుకునే ఛాన్స్..!

రీజనల్ రింగ్ రోడ్ (ట్రిపుల్ ఆర్) ప్రాజెక్టు గురించి సీఎం రేవంత్ రెడ్డి శుక్రవారం జనవరి 3 సమీక్ష నిర్వహించనున్నారు. ముఖ్యంగా నార్త్ పార్ట్ పై కేంద్రం ఇటీవల టెండర్లు పిలిచింది. ఈ భాగంలో 95 శాతం భూసేకరణ పూర్తయినట్లు సమాచారం. త్వరగా టెండర్లు ఖరారు చేసి, పనులు ప్రారంభించేందుకు సిద్ధమవుతోంది కేంద్ర ప్రభుత్వం. అయితే నిధుల సమీకరణపై సర్కార్ కసరత్తు మొదలు పెట్టింది. సౌత్ పార్ట్ విషయంలో రాష్ట్ర ప్రభుత్వం స్వయంగా నిర్మించాలని నిర్ణయం తీసుకోగా, డీపీఆర్ తయారీకి టెండర్లను ఆహ్వానించింది. అయితే, టెండర్ దాఖలు చేయడానికి ఏ ఒక్క కంపెనీ ముందుకు రాకపోవడంతో మళ్లీ టెండర్లు పిలవాల్సి వచ్చింది. సౌత్ పార్ట్ నిర్మాణానికి దాదాపు రూ.18,000 కోట్ల ఖర్చు అవుతుందని అంచనా వేశారు. ఈ నిధుల కోసం జైకా, వరల్డ్ బ్యాంక్ వంటి సంస్థల నుండి రుణాలను పొందే యోచనలో ఉంది సర్కార్. కానీ ప్రాజెక్టు వ్యయం అధికంగా ఉండే అవకాశం, ప్రస్తుత పరిస్థితుల్లో అంత పెద్ద మొత్తంలో రుణాలు తీసుకోవడంపై ప్రభుత్వం పునరాలోచనలో పడింది. ఇదే సమయంలో, సౌత్ పార్ట్ నిర్మాణ బాధ్యతను కేంద్రమే చేపట్టాలని రాష్ట్ర ప్రభుత్వం లేఖ రాసింది. భూసేకరణ, అటవీ అనుమతులు, అలైన్‌మెంట్‌లో సమీప ప్రాంతాల ప్రాముఖ్యత వంటి అంశాలపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమీక్షలో చర్చించనున్నారు. ఈ సందర్భంగా, రాష్ట్రంలో నేషనల్ హైవే పనుల పురోగతి, భూసేకరణ సమస్యల గురించి సంబంధిత అధికారులతో సీఎం సమాచారం తీసుకోనున్నారు. సమీక్షకు ముందు గురువారం(జనవరి 2) ఆర్ అండ్ బీ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి వికాస్ రాజ్, సెక్రటరీ దాసరి హరిచందన, ఎన్‌హెచ్ఏఐ ప్రాంతీయ అధికారి శివశంకర్ తో సీఎస్ శాంతి కుమారి సమావేశమయ్యారు. ఈ నేపథ్యంలోనే శుక్రవారం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ట్రిపుల్ ఆర్‌పై సమగ్ర సమీక్ష నిర్వహించనున్నారు. ఇదిలావుంటే, రీజనల్ రింగ్ రోడ్ ఉత్తరభాగంలో నిర్మించే 4 లేన్ల రహదారికి 11 జాతీయ, రాష్ట్ర రహదారులు అనుసంధానం కానున్నాయి. గ్రీన్‌ఫీల్డ్ రీజినల్ ఎక్స్‌ప్రెస్‌వేగా వ్యవహరించే ఈ రహదారికి అనుసంధానంగా ఉండే మార్గాల ద్వారా.. మన మహానగరంతో పాటు నగర శివార్లలోకి కూడా రాకుండానే నేరుగా ఇతర రాష్ట్రాలకు ప్రయాణం చేయవచ్చు. వివిధ జిల్లా కేంద్రాలకు కూడా నేరుగా వెళ్లొచ్చు. అంతర్రాష్ట్ర వాహనాలకు ఎంతో దూరాభారం తగ్గనుంది. ఫలితంగా హైదరాబాద్ ప్రాంత పరిధిలో వీటి తాకిడి తగ్గే అవకాశాలున్నాయి. కనెక్టివిటీ పెరగడంతో ఎకనామిక్ కారిడార్‌గా ఈ ప్రాంతం మరింత అభివృద్ధి చెందనుంది. ఈ రహదారితో అనుసంధానమయ్యే జిల్లాల్లోనూ వ్యాపార రంగం మరింత వృద్ధి చెందనుంది. ఇంటర్‌ఛేంజ్‌ల దగ్గర వివిధ ఆకృతుల్లో రోడ్లను నిర్మించనుండడంతో ఈ ప్రాంత రూపురేఖలు కూడా పూర్తిగా మారిపోనున్నాయి.

# గంటకు 180 కిలోమీటర్ల వేగంతో దూసుకెళ్తున్న వందే భారత్ స్లీపర్ రైలు..

మొదటి పేజి తరువాయి



ఈ పరీక్షల్లో రైలు గరిష్ఠంగా గంటకు 180 కిలోమీటర్ల వేగాన్ని అందుకుంది. ఇందుకు సంబంధించిన వీడియోని రైల్వే శాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్ ఎక్స్ వేదికగా షేర్ చేశారు. ఈ వీడియోలో రైలు గంటలకు 180 కిలోమీటర్ల వేగంతో పట్టాలపై రయ్‌రయ్‌మంటూ దూసుకెళ్లింది. ప్రస్తుతం ఈ వీడియో వైరల్ అవుతోంది.

ప్రత్యేకతలు..

వందే భారత్ స్లీపర్ రైలుకు చాలానే ప్రత్యేకలున్నాయి. విమానం తరహాలో ప్రయాణికులు ఈ రైలులో సౌకర్యాలుంటాయి. ఈ రైలు ముందు విలాసవంతమైన హోటల్స్ సైతం దిగదుడుపేనని రైల్వే వర్గాలు పేర్కొంటున్నాయి. ఈ రైలు గంటకు 160 నుంచి 200 కిలోమీటర్ల వేగంతో దూసుకెళ్లనున్నది. వందే భారత్ స్లీపర్ రైలులో ఒకేసారి 823 మంది ప్రయాణికులు ప్రయాణించేందుకు అవకాశం ఉంటుంది. ఇందులో ఒక ఫస్ట్ ఏసీ కోచ్, నాలుగు సెకండ్ ఏసీ, 11 థర్డ్ ఏసీ కోచ్‌లు ఉంటాయి. వందేభారత్ రైలును గంటకు 160 నుంచి 200 కి.మీ. స్పీడ్‌తో వెళ్లేలా తయారుచేశారు. దాంతో ప్రయాణ సమయం గణనీయంగా తగ్గనున్నది. రైలులో ఫైర్ సేఫ్టీతో పాటు ప్రతి బెర్త్ వద్ద అత్యవసర స్టాప్ బటన్స్ సైతం ఉంటాయి. ప్రయాణికులు సౌకర్యవంతంగా ప్రయాణించేందుకు బెర్తులను మెరుగైన కుషన్‌తో ఏర్పాటు చేశారు. అప్పర్ బెర్తులు ఎక్కేలా మెట్లు ఏర్పాటు చేశారు. దాంతో ప్రయాణికులకు సరికొత్త అనుభవాన్ని అందించనున్నాయి. అలాగే, రైలులో అత్యాధునిక సేవలు అందించనున్నారు. బయో వాక్యూమ్ టాయిలెట్లు, టచ్ ఫ్రీ ఫిట్టింగ్‌లు, షవర్ క్యూబికల్స్, ఆటోమేటిక్ డోర్లు, జీపీఎస్ ఆధారిత డిస్‌ప్లేలు, ఛార్జింగ్ సాకెట్లు వంటి సౌకర్యాలు ఈ మరింత ఆకర్షణీయంగా ఏర్పాటు చేస్తున్నది. టాయిలెట్‌లో ఎలాంటి బటన్ నొక్కకుండానే నీళ్లు వస్తాయి. ఒక కోచ్ నుంచి మరో కోచ్‌లోకి వెళ్లేందుకు ఆటో మేటిక్ డోర్లు ఏర్పాటు చేశారు. ప్రతి కోచ్‌లో ఎమర్జెన్సీ టాక్ బ్యాక్ యూనిట్ సైతం ఉంటుంది. ప్రతి కోచ్‌లోనూ సీసీ కెమెరాలు ఉంటాయి. చార్జింగ్ పెట్టుకునేందుకు ప్రతి బెర్త్ వద్ద సాకెట్ ఉంటుంది. అలాగే, బెర్త్ వద్ద చిన్న లైట్ సైతం ఉంటుంది. దాంతో ఎవరైనా బుక్‌లు, పేపర్ చదువుకునేందుకు అవకాశం ఉంటుంది. సేఫ్టీ 'కవచ్' సిస్టమ్, బ్లాట్ ప్రూఫ్ బ్యాటరీ, 3 గంటల ఎమర్జెన్సీ బ్యాకప్ ప్రయాణీకుల భద్రతను నిర్ధారిస్తాయని రైల్వేశాఖ పేర్కొంది.

# రైతులు మళ్లీ కొత్తగా ఎందుకు ప్రమాణ పత్రాలు ఇవ్వాలి....

మొదటి పేజి తరువాయి




రాష్ట్రంలో వ్యవసాయ రంగానికి ఎన్నికల మేనిఫెస్టోలో కూడా హామీలు ఇచ్చారు. ఎన్నికలప్పుడేమో కాంగ్రెస్ నేతలు బాండ్ పేపర్లు రాసిచ్చారు.. ఇప్పుడేమో రైతులు ఊర్లలో ప్రమాణపత్రం ఇవ్వాలట. ఇంతకంటే విచిత్రమైన ముచ్చట వినలేదు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక.. ప్రజాపాలన అని కింద అన్ని వర్గాల నుంచి దరఖాస్తులు స్వీకరించింది. మహాలక్ష్మి, రైతు భరోసా, గృహజ్యోతి, చేయూత, ఇందిరమ్మ ఇండ్ల కోసం కోటి 6 లక్షల మంది దరఖాస్తులు పెట్టుకున్నారు. మరి ఈ సమాచారం ప్రభుత్వం దగ్గర ఉండాలి కదా..? ఇప్పుడేందుకు కొత్తగా రైతులను ప్రమాణపత్రాలు అడుగుతున్నారని కేటీఆర్ అడిగారు.

ప్రమాణపత్రం ఇస్తేనే రైతుభరోసా పైసలు ఇస్తాం అంటున్నారు..

అధికారంలోకి వచ్చిన వెంటనే ప్రజాపాలన అన్నారు.. మొన్నటి దాకా కుల గణన, ఇప్పుడ మళ్లా కొత్తగా ప్రమాణ పత్రం ఇవ్వాలని అంటున్నారు. ప్రమాణపత్రం ఇస్తేనే రైతుభరోసా పైసలు ఇస్తాం అంటున్నారు. రైతును శాసించే స్థాయికి కేసీఆర్ తీసుకొచ్చారు. వీళ్లేమో రైతును యాచించే స్థాయికి తీసుకెళ్తున్నారు. ఎన్నికలకు ముందు కాంగ్రెస్ సన్నాసులు.. అఫిడవిట్లు దేవుండ్ల వద్ద పెట్టారు.. మేం రాగానే అమలు చేస్తామని డిక్లరేషన్ల పేరిట బిల్డప్‌లు ఇచ్చారు. కానీ ఇప్పుడు దిక్కుమాలిన విధానాలు తీసుకొస్తున్నారు అని కేటీఆర్ మండిపడ్డారు.

రైతు భరోసా కింద ఒక్క రూపాయి కూడా ఇవ్వలేదు..

రైతు భరోసా కింద ఒక్క రూపాయి కూడా ఇవ్వలేదు ఈ కాంగ్రెస్ ప్రభుత్వం. వానాకాలం పంట పెట్టుబడి ఎగ్గొట్టారు.. వదిలిపెట్టం.. దాన్ని జమ చేసే వరకు పోరాడుతాం. ఈ ప్రభుత్వాన్ని అడుగుతున్నా.. ప్రమాణపత్రం ఎవ్వరివ్వాలి.. నీవు, నీ ప్రభుత్వం ప్రమాణపత్రం ఇవ్వాలి. ఏ ఊర్లో ఏ రైతుకు ఎంత రుణమాఫీ అయిందో దమ్ముంటే బయటపెట్టు. ప్రజలకు కూడా తెలుస్తది. ఈ ఊరిలో ఎంత మంది భూ యజమాలు, కౌలు రైతులు ఉన్నారో స్పష్టంగా చెప్పాలి. ఏ ఊరిలో బోనస్ ఎంత మందికి ఇచ్చావో బయటపెట్టు. రైతు కూలీలు ఎంత మంది ఉన్నారో బయటపెట్టు అని రేవంత్ రెడ్డిని కేటీఆర్ డిమాండ్ చేశారు.

కాంగ్రెస్ ప్రభుత్వాన్ని రైతులు ఊరూరా నిలదీయాలి..

నీతి తప్పిన ప్రభుత్వం ఇది. రైతు బంధు పథకాన్ని బొందపెట్టే ప్రయత్నం చేస్తున్నది. కేసీఆర్ ఆనవాళ్లను లేకుండా చేస్తున్నానని రేవంత్ చెప్పినట్టే.. దీన్ని కూడా మింగేస్తాడు అని రైతులు గ్రహించాలి. రైతుబంధులో రూ. 22 వేల కోట్లు పక్కదారి మళ్లాయని బద్నాం చేస్తున్నారు సీఎం, అధికారులు. మరి రూ. 22 వేల కోట్లు ఎవరి ఖాతాలో పోయాయో ప్రజలకు తెలియాలి. ఇది పచ్చి దొంగమాట. చెత్తమాట. ఎందుకంటే.. వ్యవసాయ అధికారులను సంప్రదిస్తే.. పత్తి రైతు, కంది రైతు, చెరుకు, పసుపు రైతులు, పోడు రైతులకు రెండో పంట పండదు.. దాంట్లను కూడా ఇండ్లకే నూకాం.. అయినా రైతు మంచిగా ఉండాలనే ఉద్దేశంతో రెండో పంటకు కూడా రైతుబంధు వేశాం. అడ్డమైన మాటలు మాట్లాడుతున్నారంటే రైతుబంధు పథకానికి బొంద పెట్టడమే ప్రభుత్వ ప్రధాన ఉద్దేశంలాగా కనబడుతుంది. రైతున్నలు ప్రభుత్వాన్ని నిలదీయండి. ప్రజా పాలనలో దరఖాస్తు ఇచ్చాం కదా.. మళ్లీ ప్రమాణ పత్రం ఎందుకు అని నిలదీయండి. 70 లక్షల ఖాతాలు నీ దగ్గర ఉన్నాయి.. పొలం వివరాలు అన్నీ తెలుసు.. తెలిసీ కూడా ఈ ప్రయత్నం చేస్తున్నావంటే కటింగ్ పెట్టుందకు ప్లాన్ చేస్తున్నవ్.. కాబట్టి రైతులు ఊరూరా నిలదీయాలి కాంగ్రెస్ ప్రభుత్వాన్ని అని కేటీఆర్ సూచించారు.

# ఏపీ-మేకర్ ల్యాబ్ ఆన్ వీల్స్ వాహనాన్ని పరిశీలించిన మంత్రి నారా లోకేశ్

మొదటి పేజి తరువాయి



పైలట్ ప్రాజెక్టుగా ఈ వాహనం మంగళగిరిలోని పాఠశాలలకు వెళ్లి పిల్లల్లో అవగాహన కల్పిస్తుంది. ఆ తరువాత రాష్ట్రవ్యాప్తంగా వివిధ ప్రాంతాల్లోని స్కూళ్లకు ఇటువంటి వాహనాలను పంపిస్తారు. పరివర్తనాత్మక నైపుణ్య అవకాశాలను విద్యార్థుల వద్దకే తీసుకెళ్లేందుకు ఇన్ఫోసిస్ భాగస్వామ్యం కావడం అభినందనీయమని మంత్రి లోకేశ్ పేర్కొన్నారు. డిజిటల్ ఇండియా విజన్, ఈఎస్‌జి విజన్ 2030 ( ఎన్విరాన్ మెంటల్, సోషల్ అండ్ గవర్నెన్స్) లక్ష్యాలకు అనుగుణంగా మారుమూల ప్రాంతాలకు ఉచిత డిజిటల్, ఎస్‌టిఈఎం లెర్నింగ్ అవకాశాలను అందించడం మేకర్ ల్యాబ్ ఆన్ వీల్స్ లక్ష్యం. ఏపీ స్కిల్ డెవలప్ మెంట్-ఇన్ఫోసిస్ సంయుక్త సహకారంతో ఏపీ-మేకర్ ల్యాబ్ ఆన్ వీల్స్ కార్యక్రమాన్ని రాష్ట్రంలో ప్రారంభిస్తారు. ఎలక్ట్రానిక్స్, రోబోటిక్స్, మైక్రో కంట్రోలర్, ఇంటర్నెట్ ఆఫ్ థింగ్స్, ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్ రంగాలపై ల్యాబ్ ఆన్ వీల్స్ ద్వారా విద్యార్థులకు బేసిక్ స్కిల్ అందించడమే ఈ కార్యక్రమం ముఖ్యోద్దేశం. ఏపీ మేకర్ ల్యాబ్‌లో 90 నిమిషాల వ్యవధిలో ఇంటరాక్టివ్ లెర్నింగ్ సెషన్ ఉంటుంది. తర్వాత విద్యార్థుల ఆసక్తిని బట్టి ఇన్ఫోసిస్ స్ప్రింగ్ బోర్డు ప్లాట్‌ఫామ్ ద్వారా ఉచితంగా వివిధ కోర్సులు నేర్చుకోవడానికి అవకాశం కల్పించి, వరల్డ్ క్లాస్ టెక్నాలజీ సర్టిఫికేషన్ అందజేస్తారు. మొబైల్ ల్యాబ్‌లో ల్యాప్‌టాప్‌లు, ట్యాబ్ లు, వర్క్‌స్టేషన్‌లు, ప్రయోగాల కోసం కిట్‌లతో సహా అత్యాధునిక మౌలిక సదుపాయాలు అందుబాటులో ఉంటాయి. ఇందుకోసం ఇన్ఫోసిస్ సంస్థ రూ.5 కోట్లతో ల్యాబ్ తో కూడిన బస్సు ఏర్పాటు చేయడంతో పాటు ప్రతి ఏడాది రూ. 40 లక్షల నిర్వహణ వ్యయాన్ని భరించడమేగాక విద్యార్థులకు కోర్సు కంటెంట్ తో పాటు ట్రైనర్ సపోర్టు అందిస్తుంది. ఇందుకోసం ఇన్ఫోసిస్ సంస్థ ఒక్కో విద్యార్థికి సగటున రూ.1,500 ఖర్చుచేస్తుంది. ఈ కార్యక్రమం కింద ప్రతి మూడు నెలలకు 4,800 మంది విద్యార్థులను చేరుకోవాలని లక్ష్యంగా పెట్టుకుంది. ప్రతిరోజూ 20 మంది విద్యార్థులతో కూడిన 4 బ్యాచ్‌లకు అవగాహన కల్పించాలన్నది ప్రధాన లక్ష్యమని ఇన్ఫోసిస్ ప్రతినిధులు తెలిపారు. ఈ కార్యక్రమంలో నర్సరావుపేట ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలు, ఏపీ స్టేట్ స్కిల్ డెవలప్మెంట్ కార్పొరేషన్ ఎండీ జి. గణేశ్ కుమార్, ఇన్ఫోసిస్ సిబ్బంది పాల్గొన్నారు.

# మంచితనం మానవత్వం కలిగిన నాయకుడు.. హరి ప్రసాద్...



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, స్టాఫ్ రిపోర్టర్ - కొమ్ము శ్రీనివాసరావు, (శుభోదయం న్యూస్) జనవరి..3 : ఆసియా లోనే అతిపెద్ద కర్మాగారం అయిన ఐ.టి.సి..(భద్రాచలం) నందు త్వరలో జరగబోయే ఎన్నికలు గుర్తింపు సంఘాలకు ప్రతిష్టాత్మకంగాను. కార్మికులకు ఆసక్తికరంగాను మారాయి. ఇటీవల డిప్యూటీ కమిషనర్ ఆఫ్ లేబర్ వారు. జాయింట్ మీటింగ్ ఏర్పాటు చేసి ఎన్నికల నిర్వహణకు సిద్ధమవుతుండటంతో ఐటిసి భద్రాచలం గుర్తింపు సంఘాల వాతావరణం వేడెక్కింది. ప్రధానంగా మూడు సంఘాలకు ప్రధానమైన పోటీ త్రిముకంగా మారిన ఈ ఎన్నికలు మూడు సంఘాలు పూర్తిస్థాయిలో తమ ఆస్త్రాలకు పదును పెడుతున్నాయి. ప్రస్తుత గుర్తింపు సంఘం, (టి.ఎన్.టి యు,సి) మిత్రపక్షాల మరియు ప్రధాన ప్రతిపక్షమైన (బి.ఆర్ జె.యు)కి మధ్య ప్రధాన పోటీ ఉండబోతోంది... ప్రస్తుత గుర్తింపు సంఘం యువ నాయకుడు కనకమేడల హరిప్రసాద్..సకాలంలో వేతన ఒప్పందం చేసి స్టీరింగ్ కమిటీ వేసి డిపార్ట్మెంట్ మీటింగులతో దూకుడుగా ముందుకు వెళుతున్నారు. కార్మికులు మరోసారి టియన్.టి.యు. సి యువనాయకులు హరి ప్రసాద్ ను గెలిపించుకోవాలని ఆశగా ఎదురుచూస్తున్నారు. మంచితనం మానవత్వం కలబోసిన బలమైన యువ నాయకులు కనకమెడల హరి ప్రసాదును. రాజకీయాలకి కులాలకి మతాలకి అతీతంగా కార్మికులంతా ఒక్కటై తమ ఆత్మీయ నాయకులు హరి నాయకత్వాన్ని కోరుకుంటున్నారు..

# రైతులను మోసం చేసేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం మరో కుట్ర

## బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు చిమ్ముల గోవర్ధన్ రెడ్డి



గుమ్మడిదల, (శుభోదయం న్యూస్): రైతులను మోసం చేసేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం మరో కుట్ర చేస్తుందని ఎలాంటి షరతులు లేకుండా రెండు విడత రైతు భరోసాలను అందజేయాలని బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు చిమ్ముల గోవర్ధన్ రెడ్డి డిమాండ్ చేశారు. తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు పంట వేసిన వారికి మాత్రమే రెండో విడత రైతు భరోసాను అందజేస్తానని ప్రకటించడం పట్ల బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు చిమ్ముల గోవర్ధన్ రెడ్డి స్పందించారు. ఈ సందర్భంగా గుమ్మడిదల మండల కేంద్రంలోని సిజీఆర్ ట్రస్ట్ కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడారు. గోవర్ధన్ రెడ్డి మాట్లాడుతూ గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ హయాంలో రైతులకు అనేక పథకాలను అందజేశామని అన్నారు. ముఖ్యంగా రైతుబంధు, రైతు బీమా, రైతు భరోసా, పంటలకు మద్దతు ధర, కొనుగోలు కేంద్రాలు ఇలా చెప్పుకుంటూ పోతే గత ప్రభుత్వంలో రైతులకు అనేక సంక్షేమ పథకాలను అందించామని అన్నారు. నేడు కాంగ్రెస్ ప్రభుత్వం లో రైతులకు కేవలం పంట వేసిన వారికే రైతు భరోసాను అందజేస్తామని ప్రకటించడం బాధాకరమని అన్నారు. కొన్ని రకాల రాగడు భూముల్లో మొక్కజొన్న, చెనిగా, పత్తి, కూరగాయలు ఇలా అనేక రకాల పంటలు పండుతాయని అన్నారు. కేవలం వరి వేసిన పంటలకు మాత్రమే రెండు విడతల రైతు భరోసాని అందజేస్తామని తెలపడం మిగిలిన పంటలకు కేవలం ఒక విడత రైతు భరోసాన్ని మాత్రమే అందజేస్తామని అనడం ఎంతవరకు సమంజసం అని ప్రశ్నించారు. ఎన్నికల సమయంలో రైతులే రాజులని వారికి మూడు విడతల రైతులు భరోసాని అందజేస్తామని తెలిపిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వం నేడు అధికారంలోకి రాగానే ఇలాంటి షరతులు విధించి రైతులను నష్టపరుస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇప్పటికైనా రైతులకు ఇచ్చిన హామీలను పూర్తిస్థాయిలో ఎలాంటి షరతులు లేకుండా ఇవ్వాలని డిమాండ్ చేశారు. లేకుంటే రానున్న రోజుల్లో కాంగ్రెస్ ప్రభుత్వానికి భారీ గుణపాఠం తప్పదని హెచ్చరించారు. రైతుల పక్షన బీఆర్ఎస్ పార్టీ ఎల్లప్పుడు అండగా ఉంటుందని అన్నారు.

# అంతిమ సంస్కారాలకైనా కనీస విలువ ఇవ్వాలి

## వైకుంఠ ధామాన్ని నిర్లక్ష్యం చేస్తే సహించేది లేదు : కెజెఆర్ ఆనంద్ కృష్ణారెడ్డి



జిన్నారం, (శుభోదయం న్యూస్): మనిషి జీవితంలో చివరి అంకానికి కనీస మర్యాద ఇవ్వాలని ప్రభుత్వం నిర్మించిన వైకుంఠధామం నిర్లక్ష్యానికి గురవటం పట్ల బొల్లారం బిజెపి పట్టణ అధ్యక్షుడు కెజెఆర్ ఆనంద్ కృష్ణారెడ్డి ఆగ్రహం వ్యక్తంచేశారు. పరిశు భ్రమైన వాతావరణంలో అంతిమ సంస్కారాలను చేసే అవకాశం లేకుండా ఇక్కడ పరిస్థితి ఏర్పడిందని ఆయన అన్నారు. శుక్రవారం ఆయన స్మశాన వాటికను ఆయన పరిశీలించారు. అక్కడ ఉన్న అపరిశు భ్రమైన వాతావరణం, పిచ్చి మొక్కలు, చెత్తాచెదారంతో నిండిన వ్యవహారాన్ని ఆయన వీడియో రూపంలో తీసి బొల్లారం మున్సిపల్ కమిషనర్ మంగతాయారుకు పిర్యాదు చేశారు. వైకుంఠ ధామాన్ని శు బ్రపరిచే కార్యక్రమం చేపట్టాలని, అక్కడ ఒక వ్యక్తిని విధులను నిర్వర్తించడం కోసం నియమించి, మొక్కలు పెంచి, శుభ్రంగా ఉంచాలని,మరో డంప్ యార్డు కాకుండా చూడాలని ఆయన కమీషనర్ కు విజ్ఞప్తి చేశారు.

# మహిళల అభ్యున్నతి కోసం పోరాటం చేసిన సామాజిక విప్లవ కారిణి : నీలం మధు ముదిరాజ్..

## చిట్కుల్ లో ఘనంగా సావిత్రిబాయి పూలే జయంతి



పటాన్చెరు, (శుభోదయం న్యూస్): మహిళల సమానత్వం కోసం వారి అభ్యున్నతి కోసం ఉద్యమం చేసిన సామాజిక విప్లవకారిణి సావిత్రిబాయి పూలే అని మెదక్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ కంటెస్టెడ్ క్యాండిడేట్ నీలం మధు ముదిరాజ్ అన్నారు. శుక్రవారం సావిత్రిబాయి పూలే జయంతిని పురస్కరించుకొని చిట్కుల్లోని ఎన్ఎంఆర్ క్యాంపు కార్యాలయంలో ఆమె చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా నీలం మధు మాట్లాడుతూ భారతదేశ మొట్టమొదటి మహిళా ఉపాధ్యాయురాలు గా సావిత్రిబాయి పూలే మహిళలకు విద్యను సులభతరం చేసేందుకు విశేషంగా కృషి చేశారని కొనియాడారు.



విద్య యొక్క ప్రాముఖ్యతను తెలియజేస్తూ అనేక రకాల కార్యక్రమాలను నిర్వహించారని తెలిపారు. ఆమె "గో గేట్ ఎడ్యుకేషన్" కవిత ద్వారా అణగారిన వర్గాలకు విద్యాభ్యాసం గొప్పతనాన్ని వివరిస్తూ ప్రోత్సహించిందన్నారు.మొదటి మహిళా ఉపాధ్యాయురాలుగా ప్రస్థానం ప్రారంభించిన ఆ మహనీయురాలు తర్వాత కాలంలో 17 పాఠశాలలను ప్రారంభించి మహిళా విద్యను ప్రోత్సహించిందని తెలియజేశారు. ఆమె సేవలను గుర్తించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని తెలంగాణ రాష్ట్ర ప్రజా ప్రభుత్వం ఆమె జయంతి అయిన జనవరి 3వ తేదీని ప్రతి ఏట మహిళా ఉపాధ్యాయ దినోత్సవంగా ప్రకటించిందని స్పష్టం చేశారు.ఈ సందర్భంగా మహిళా ఉపాధ్యాయులందరికీ మహిళా ఉపాధ్యాయ దినోత్సవ శుభాకాంక్షలు ఆయన తెలిపారు.

# హైదరాబాద్‌లో వేయి గొంతులు లక్షడప్పుల ప్రదర్శన మహాసభను విజయవంతం చేయాలి

## జయశంకర్ జిల్లా భూపాలపల్లి అధ్యక్షులు అంబాల చంద్రమౌళి మాదిగ పిలుపు



రేగొండ మండల రిపోర్టర్ - మంతెన సురేష్ (శుభోదయం న్యూస్) : రేగొండ మండల కేంద్రంలో ఈరోజు శు క్రవారం జయశంకర్ భూపాలపల్లి జిల్లా రేగొండ మండలంలోని ముఖ్య కార్యకర్తల సమీక్ష సమావేశం రేగొండ మండల కేంద్రం వద్ద ఏర్పాటు చేయడం జరిగింది సభ అధ్యక్షులు రేగొండ మండల అధ్యక్షులు సిలువేరు సంపత్ మాదిగ అధ్యక్షత వహించగా ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా అంబాల చంద్రమౌళి మాదిగ అలాగే కళా బృందం జిల్లా ప్రధాన కార్యదర్శి పుల్ల ప్రతాప్ %వీ=ూ మీ=ూ% జయశంకర్ భూపాలపల్లి జిల్లా అధ్యక్షులు హాజరై మాట్లాడుతూ గౌరవ శ్రీ మంద కృష్ణ మాదిగ గారి ఆదేశాల మేరకు తెలంగాణ రాష్ట్రంలో లక్ష డబ్బులు వేల గొంతుల మహా ప్రదర్శన ఫిబ్రవరి 7న హైదరాబాద్ కేంద్రంగా జరగబోతుందని తెలియజేశారు దానిని విజయవంతం చేసుకోవడానికి కళాకారుల యాత్ర భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండలంలో ఈనెల ఏడవ తారీఖున ప్రారంభం కాబోతుందని దానికి మండలంలోని ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీ కుల సంఘాల నాయకులు వర్గీకరణ జరగాలని కోరుకునే ప్రతి బిడ్డ ఇంటికి తాళం వేసి చంకన డప్పు వేసుకొని కళాకారుల సన్నాహక యాత్రకు హాజరై విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎమ్మార్పీఎస్ ఎంఎస్పి సీనియర్ నాయకులు నోముల శ్రీనివాస్ మాదిగజిల్లా సీనియర్ నాయకులు మైస రమేష్ మాదిగ రామ్ రాంచందర్ మాదిగ కన్నూరి సారయ్య మాదిగ ఎం ఎస్ పి భూపాలపల్లి నియోజకవర్గ ఇన్చార్జి గాజుల బిక్షపతి మాదిగ నియోజకవర్గం ఇంచార్జ్ అంతడుపుల సురేష్ జిల్లా సీనియర్ నాయకులు అంబాలా అనీల్ కుమార్ మాదిగ యువ సేన జిల్లా అధ్యక్షులు మంద తిరుపతి మాదిగ భూపాలపల్లి మండల అధ్యక్షులు ఎర్ర భద్రయ్యమాదిగ భూపాలపల్లి మండల అధ్యక్షులు చిరుపంగా చంటి మాదిగ రేగొండ మండల ఉపాధ్యక్షులు మోరే బిక్షపతి గొరికొత్తపల్లి మండల అధ్యక్షులు బట్టు శ్రీనివాస్ మాదిగ ఎంఎస్పి మండల ఇన్చార్జి ఈర్ల రాంబాబు మాదిగ గురికొత్తపల్లి గ్రామ కమిటీ అధ్యక్షుడు జూపాక అశోక్ మాదిగ నిజాం పల్లె గ్రామ కమిటీ అధ్యక్షులు కాడపాక రమేష్ మాదిగ బొమ్మకంటి బీమ్ రాజు మొగుళ్ళపల్లి మండల సీనియర్ ఇన్చార్జి జీడి సంపత్ సీనియర్ నాయకులుమాదిగ రొన్ టాల రాజకుమార్ మాదిగ రేగొండ మండల నాయకులు కొండమల్ల విష్ణు మాదిగ గజ్జి రాజయ్య మాదిగ బోట్ల రమేష్ మాదిగ కన్నం పోచయ్య మాదిగ శిలపాక భద్రయ్య మాదిగ మరియు ఎమ్మార్పీఎస్ ఎంఎస్పి మరియు అనుబంధ సంఘాల నాయకులు కార్యకర్తలు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# ఐక్య విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో ఘనంగా మహనీయురాలు సావిత్రిబాయి పూలే 195వ జయంతి వేడుకలు



మంచిర్యాల జిల్లా - ప్రతినిధి (శుభోదయం న్యూస్) : శుభోదయం న్యూస్: ఈరోజు మంచిర్యాల జిల్లా కేంద్రంలోని బాలుర గిరిజన సంక్షేమ వసతిగృహం నందు ఐక్య విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో భారతదేశపు మొదటి మహిళా ఉపాధ్యాయురాలు సావిత్రిబాయి పూలే గారి 195వ జయంతి వేడుకను ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఐక్య విద్యార్థి సంఘాల నాయకులు చిప్పకుర్తి శ్రీనివాస్, జుమ్మిడి గోపాల్ మాట్లాడుతూ స్వాతంత్రానికి ముందు ఈ దేశంలో ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ వర్గాల ప్రజలు చదువుకు అనర్హులని, చదువుకోడానికి విద్యార్థులు వెళితే వారి చెవుల్లో సీసం పోయడం, కళ్ళను తీసేయడం, నాలుకలు కోయడం లాంటి ఘోరమైన శిక్షలు ఉండేవని ఇలాంటి దురాచారాలను రూపుమాపడానికి కంకణం కట్టుకున్న మహాత్మ జ్యోతిరావు పూలే సమాజంలో స్త్రీలు చదువుకుంటేనే మార్పు వస్తుందని ఆ మార్పు తన ఇంటి నుండే మొదలు కావాలని చెప్పి తన సతీమణి అయినటువంటి సావిత్రిబాయి పూలే గారికి అక్షరాలు దిద్దించడం జరిగిందని అన్నారు. మహనీయురాలు సావిత్రిబాయి పూలే తను నేర్చుకున్న విద్యను అట్టడుగు వర్గాల ప్రజలకు మరియు మహిళలకు అందించాలనే గొప్ప ఆశయంతో మొదటి మహిళ ఉపాధ్యాయురాలుగా ముందుకు సాగారని ఆ క్రమంలోనే బాలికల కోసం ప్రత్యేకమైన పాఠశాలలు నెలకొల్పి విద్యను అందించారని అన్నారు. అంతేకాకుండా సమాజంలోని అట్టడుగు వర్గాల ప్రజల పట్ల ఉన్న దురాచారాలైన సతి సహగమనం, అంటరానితనం, బాల్య వివాహాలకు వ్యతిరేకంగా పోరాడిన గొప్ప మహిళ అని కొనియాడారు. సావిత్రిబాయి పూలే జయంతి కార్యక్రమాన్ని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వహించడాన్ని ఐక్య విద్యార్థి సంఘాలుగా స్వాగతిస్తున్నామన్నారు. అదేవిధంగా కేంద్రంలోని భారతీయ జనతా పార్టీ ప్రభుత్వం కూడా జనవరి 3 సావిత్రిబాయి పూలే జయంతిని పురస్కరించుకుని జాతీయ మహిళా ఉపాధ్యాయ దినోత్సవం గా జరపాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బాలుర గిరిజన సంక్షేమ హాస్టల్ వార్డెన్ నైతం లక్ష్మణ్, కుంటల శంకర్, మరియు విద్యార్థి సంఘాల నాయకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# ఘనంగా సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలు



వలిగొండ మండల రిపోర్టర్ వెంకట్ రెడ్డి (శుభోదయం న్యూస్) : యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల కేంద్రంలోని గ్రంథాలయంలో శుక్రవారం చదువుల తల్లి సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బీసీ సంఘం అధ్యక్షులు సాయిని యాదగిరి మాట్లాడుతూ తొలి మహిళా ఉపాధ్యాయురాలు సంఘసంస్కర్త రచయిత్రి మరియు నిమ్న వర్గాల అభ్యున్నతి కృచేసిన గొప్ప త్యాగశీలి,కులమతాలకు అతీతంగా సమాజాన్ని ప్రేమించిన ప్రేమ స్వరూపిణి విద్య ద్వారానే స్త్రీ విముక్తికి సాధ్యపడుతుందని నమ్మిన సావిత్రిబాయి అని అన్నారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ ఉద్యమకారుల జాయింట్ యాక్షన్ కమిటీ రాష్ట్ర కార్యదర్శి సంగిశెట్టి క్రిస్టఫర్ ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు దుబ్బ దానయ్య కొండూరు సాయి ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు పల్లెర్ల రామచందర్, మాల మహానాడు జిల్లా అధ్యక్షులు పెరమల్ల యాదగిరి, ఎమ్మార్పీఎస్ నాయకులు కందుల అంజయ్య చిత్తాపురం మాజీ ఎంపీటీసీ నలబోలు నరసింహ,బీసీ సంఘం నాయకులు చంద్రశేఖర్అశోక్ మహేందర్ శ్రీకాంత్ గ్రంథాలయ అధికారి పిట్టల అంజనేయులు, తదితరులు పాల్గొన్నారు.

# రామచంద్రపురం డివిజన్ కాకతీయ నగర్ కాలనీ సొసైటీ కార్యాలయంలో ఏర్పాటుచేసిన సమావేశంలో పాల్గొన్న పుష్ప నాగేష్ యాదవ్



రామచంద్రపురం, (శుభోదయం న్యూస్):రామచంద్రపురం డివిజన్ కాకతీయ నగర్ కాలనీ లో ఉన్న కాకతీయ నగర్ కాలనీ సొసైటీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన అభివృద్ధి కొరకు సమావేశంలో పాల్గొని కాలనీ లో ఉన్న సమస్యలు గురించి ఇంజనీరింగ్ విభాగ అధికారులతో కలిసి చేర్చించిన స్థానిక కార్పొరేటర్




బూరుగడ్డ పుష్పనగేష్. కాలనీ లో విధి దీపాలు లే అని,కొన్ని రోడ్లు చీకటిమయం అయ్యాయి అని,రోడ్ నెంబర్ 4 లో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ సమస్య,సీసీ రోడ్ సమస్య,కరెంటు వైర్ కిందకు వచ్చాయి అని వాటి గురించి కార్పొరేటర్ కి సమావేశం అనంతరం వినతపత్రం ఇచ్చిన కాలనీ అధ్యక్షులు అమృత్ సాగర్,కార్యవర్గం,కాలనీ వాసులు అందచేయడం జరిగింది.వారితో ఏఈ ఫైజాన్,సీఎం మల్లేష్,నరేంద్ర బాబు,సంజీవ రెడ్డి,ప్రభాకర్ రెడ్డి,ప్రవీణ్ కుమార్,రాములు,మునిన్దర్,సలామ్ రావు, రమేష్,బసవరాజ్,వెంకట్ రావు,ఎమ్ఎస్ రెడ్డి,సత్యం,రమేష్,కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# సావిత్రి భాయి పూలే ఆశయ స్ఫూర్తినీ కొనసాగిద్దాం

## సిర్పంగి స్వామి వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి




వలిగొండ, మండల రిపోర్టర్ వెంకట్ రెడ్డి (శుభోదయం న్యూస్) : భారతీయ మొట్టమొదటి మహిళా ఉపాధ్యాయురాలు సావిత్రి భాయి పూలే ఆశయస్ఫూర్తితో పోరాటాలు కొనసాగిద్దామని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి సిర్పంగి స్వామి అన్నారు.శుక్రవార మండల కేంద్రంలో సావిత్రిబాయి పూలే 194వ జయంతి కార్యక్రమాన్ని వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో నిర్వహించారు.ఈ సందర్భంగా వారి చిత్రపటానికి పూలమాలవేసి మాట్లాడారు, శూద్రులు,అశ్పృష్యులు చదివితే నాలుకలు కోయాలి,పాఠాలు వింటే చెవుల్లో సీసం పోయాలి'అనే మానసిక చట్టాలను మట్టిలో పాతిపెట్టిన సామాజిక విప్లవ మాతృమూర్తి సావిత్రిబాయి పూలే అని అన్నారు.మను వాదుల విషమ షరతులను తన కాలిగోటికి కట్టేసి అనేక అవమానాలను, ఛీత్కారాలను భరించి చదువు నేర్పిన ధీరవనితని వారిని కొనియాడారు, సావిత్రిబాయి పూలే గొప్ప సాంఘిక విప్లవకారిణి అని పురుషులతో పాటు మహిళలలకు సమానత్వం కోసం సాగిన ఉద్యమాల్లో ఆమె ప్రత్యక్షంగా పాల్గొన్నారని గుర్తుచేశారు1852 లో మహిళా సేవ మండలి పేరిట మహిళా సంఘాన్ని స్థాపించి,వితంతువుల పట్ల వివక్ష,బాల్య వివాహాలకు వ్యతిరేకంగా పోరాటాలు నడిపారని అనాధ బాలలు, శూద్ర బాలికలందరూ తన బిడ్డలని అక్కున చేర్చుకున్నారని తెలిపారు.1873 లో సత్యశోధక్ సమాజ్ మహిళా విభాగం పేరిట కులాంతర వివాహాలు చేపట్టారు.భారతీయు లందరికీ సమాన ఉన్నత విద్య అందుబాటులో ఉండాలని వారు పోరాడారని, కానీ నేడు దేశాన్ని కార్పొరేట్ శక్తులు ఏలుతున్నాయన్నారు. విద్య పేదలకు అందే పరిస్థితి లేదని సావిత్రిబాయి పూలే స్ఫూర్తితో విద్య అందరికీ అందే వరకు పోరాడాలని పిలుపునిచ్చారు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సావిత్రిబాయి పూలే జయంతిని మహిళా ఉపాధ్యాయురాల దినోత్సవం గా జరపడం హర్షనీయమన్నారు.ఈ కార్యక్రమంలో రైతు సంఘం మండల నాయకులు మెరుగు వెంకటేశం, వ్యవసాయ కార్మిక సంఘం మండల నాయకులు వేముల లక్ష్మయ్య,కొండూరు సత్తయ్య,మాదుగుల వెంకటేశం, ఉంద్రాటి పాపయ్య, శ్రీకాంత్, సతీష్, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల మనిషిగా ముద్దసాని నర్సింహారెడ్డి

## ఐలు రాష్ట్ర ఉపాధ్యక్షులు మామిడి వెంకట్ రెడ్డి



వలిగొండ, మండల రిపోర్టర్ వెంకట్ రెడ్డి (శుభోదయం న్యూస్) : యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని మొగిలిపాక గ్రామంలో ప్రజల మనిషిగా గుర్తింపు పొంది ప్రజా సమస్యల పరిష్కారం కోసం జీవితాంతం కృషి చేసిన వ్యక్తిగా గుర్తింపు పొందిన మహావ్యక్తి ముద్దసాని నరసింహారెడ్డి అని ఆల్ ఇండియా లాయర్స్ యూనియన్ ఐ లు రాష్ట్ర ఉపాధ్యక్షులు మామిడి వెంకట్ రెడ్డి అన్నారు. ఆయన పార్థివ దేహానికి పూలమాలవేసి నివాళులర్పించిన అనంతరం ఆయన మాట్లాడుతూ చిన్ననాటి నుండి ప్రజా సేవకుడిగా, సర్పంచ్ గా తన చిన్ననాటి నుండి నేటి వరకు ఎవరు ఏపని చెప్పినా చేసి ప్రతి కుటుంబంలో ఏ సమస్య వచ్చినా ఆయన ప్రజల మనిషిగా ఉండి సేవలందించిన సహాయం చేసే మహా వ్యక్తి అని ఆయన కొనియాడారు,ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు కంచర్ల రామకృష్ణారెడ్డి, రవాణా శాఖ జిల్లా అధికారి యాస సురేందర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు పాశం సత్తిరెడ్డి మత్స్యగిరి లక్ష్మీనరసింహస్వామి కొమ్మారెడ్డి నరేష్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు తుమ్మల యుగంధర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల కోర్ కమిటీ సభ్యులు మామిడి సత్తిరెడ్డి మాజీ సర్పంచ్ మొగిలిపాక గోపాల్ అభయాంజనేయ స్వామి దేవస్థానం కమిటీ చైర్మన్ బుద్ధసాని లక్ష్మారెడ్డి కాంగ్రెస్ పార్టీ నాయకులు ముద్దసాని చందురెడ్డి మాజీ ఎంపీటీసీ పలుసం సతీష్ గౌడ్ జక్కుల శంకరయ్య మాజీ ఎంపిటిసి మొగిలిపాక రమేష్ రైతు సంఘం నాయకులు జక్క రాఘవరెడ్డి సిపిఎం పార్టీ శాఖ కార్యదర్శి గుండెపురి నరసింహ కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు పబ్బు ఎల్లయ్య మాజీ ఉపసర్పంచ్ వెలిసోజు విష్ణుచారి తదితరులు పాల్గొన్నారు.

# మాల మహానాడు గోదావరిఖని కార్యాలయంలో సావిత్రిబాయి పూలే 194 వ జయంతి వేడుకలు



గోదావరిఖని టౌన్ రిపోర్టర్- సురేష్,(శుభోదయం న్యూస్) స్థానిక ప్రధాన చౌరస్తాలో మాల మహానాడు గోదావరిఖని కార్యాలయంలో సావిత్రిబాయి పూలే 194 వ జయంతి పురస్కరించుకొని జాతీయ మాల మహానాడు కార్యాలయంలో సావిత్రిబాయి పూలే జయంతి పురస్కరించుకొని వారి చిత్రపటానికి పూలమాలవేసి జయంతి నిర్వహించడం జరిగింది.సావిత్రిబాయి పూలే జయంతి రాష్ట్ర మహిళా ఉపాధ్యాయ దినోత్సవం గాప్రకటించినందుకు ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలియజేయడం జరిగిందిఅనంతరం నాయకులు మాట్లాడుతూ. అణగారిన బలహీన వర్గాలకు దళితులైన మహిళలకు పాఠశాలలు నెలకొల్పి విద్యాదానం చేసిన మొదటి తరం మహిళా ఉపాధ్యాయుని మూఢనమ్మకాలను బాల్య వివాహాలను వ్యతిరేకించి వితంతువులకు పునర్వాహమూలను జరిపించిన ఉద్యమకారుని అని వారు కొనియాడారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు జాతీయ మాల మహానాడు నగర శాఖ అధ్యక్షులు పిట్టల వెంకటి, టి ఈ ఏ ఎం టీ జిల్లా శాఖ వర్కింగ్ ప్రెసిడెంట్ అందుగుల రాజేశం, సీనియర్ నాయకులు మాదాసు రామ్మూర్తి, సలహాదారులు ఎరుకల లక్ష్మణరావు, మాల సంఘం నాయకులు దేవ వెంకటేశం, కత్తెరమళ్ళ రమేష్, ఉపాధ్యక్షుడు దాసరి రామస్వామి, సోగాల వెంకటి, నూకల ముండయ్య, దుబాసి సంజీవరావు, చైన్ సెక్రెటరీ కొండా కుమార్, బొమ్మక వెంకటేశ్వర్లు, ట్రెజరర్ ఎరుకల లింగమూర్తి, నంది నగేష్, గడ్డం వెంకటేశ్వర్లు, దాసరి వెంకటేశ్వర్లు, దాసరి కిష్టయ్య, కుంభాల రామరాజు, అందుగుల లింగయ్య, నగునూరి రాజయ్య, ఈదా రాజయ్య, దాసరి రాజమల్లు, సోనగంటి రాజయ్య, మరి ఐలయ్య, ఆరే దేవకరణ, భోగి ఓదెలు, జంగంపల్లి లక్ష్మీనారాయణ, సంబోధన మల్లయ్య, తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ రక్షణ సమితి డెమోక్రటిక్ పార్టీ టిఆర్ఎస్ (డి)

## ఉమ్మడి కరీంనగర్ జిల్లా అధ్యక్షునిగా మార్క వెంకట్ గౌడ్ నియామకం



రామగుండం మండలం రిపోర్టర్- తిరుపతి, (శుభోదయం న్యూస్) : తెలంగాణ రక్షణ సమితి డెమోక్రటిక్ పార్టీ టిఆర్ఎస్ (డి) ఉమ్మడి కరీంనగర్ జిల్లా అధ్యక్షునిగా గోదావరిఖనికి చెందిన మార్క వెంకట్ గౌడ్ నియమిస్తూ తెలంగాణ రక్షణ సమితి రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు నరాల సత్యనారాయణ గౌడ్ నియమిస్తూ నియామక పత్రాన్ని అందజేశారు అనంతరం వారు మాట్లాడుతూ... మార్క వెంకట్ గౌడ్ రామగుండం ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేయాలని భావించినారు. కనుక వారికి నాలుగు సంవత్సరాలు ముందుగానే టికెట్ డిక్లేర్ చేయడం జరిగినది మేరకు ఆ పార్టీ రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు నరాల సత్యనారాయణ గౌడ్ ఉత్తర్వులను జారీ చేసినారు.కాగా వెంకట్ గౌడ్ వారికి కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం వెంకటేష్ మాట్లాడుతూ...గతం లో రామగుండం నియోజకవర్గం లో పల్లు పత్రిక లో,ఎలక్ట్రానిక్ మీడియా లో రిపోర్టర్ గా మరియు పల్లు తెలంగాణ పత్రికలో ఎడిటర్ గా పని చేసి ఉన్నారు జర్నలిస్ట్ సంఘం ఉమ్మడి జిల్లా ప్రధాన కార్యదర్శిగా పని చేసి ఉన్నారు మరియు రామగుండం నియోజకవర్గం నుండి ఎమ్మెల్యేగా పోటీ చేసి ఉన్నారు విటి అన్నిటికి సహకరించి ప్రోత్సాహం ఇచ్చిన జర్నలిస్టు సోదరుల అందరికి సహకరించిన అందరు శ్రేయోభిలాషులు అందరికీ కృతజ్ఞతలు తెలిపారు.

## రామగుండం నగరపాలక సంస్థ కార్యాలయంలో సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలు



రామగుండం మండలం రిపోర్టర్- తిరుపతి, (శుభోదయం న్యూస్) సావిత్రి భాయి పూలే జయంతి పురస్కరించుకొని రామగుండం నగర పాలక సంస్థ కార్యాలయంలో శుక్రవారం నిర్వహించిన కార్యక్రమంలో ఆమె చిత్ర పటానికి పూల మాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో నగర మేయర్ బంగి అనిల్ కుమార్, కార్పొరేటర్ బాల రాజ్ కుమార్ నాయకులు పాతపెల్లి ఎల్లయ్య , పెద్దెల్లి ప్రకాష్ , నగర పాలక సంస్థ అసిస్టెంట్ కమిషనర్ రాయలింగు , సీనియర్ అసిస్టెంట్ పబ్బాల శ్రీనివాస్ , నగర పాలక సంస్థ , మెప్మా సిబ్బంది , అంబేద్కర్ సంఘం ప్రతినిధులు , తదితరులు పాల్గొన్నారు.

## మతోన్మాదానికి వ్యతిరేకంగా పోరాడుదాం భారత రాజ్యాంగాన్ని కాపాడుకుందాం

### భారత ప్రజాతంత్ర యువజన సమాఖ్య ఆధ్వర్యంలో (డివైఎఫ్ఐ)



గోదావరిఖనిటౌన్ రిపోర్టర్- సురేష్,(శుభోదయం న్యూస్) భారత ప్రజాతంత్ర యువజన సమాఖ్య ( డివైఎఫ్ఐ) రాష్ట్ర స్థాయి విస్తృత సమావేశాలు పెద్దపెల్లి జిల్లా గోదావరిఖని గౌతమ్ నగర్ లో ఘనంగా ప్రారంభమయ్యాయి. డివైఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షులు కోట రమేష్ జెండా ఆవిష్కరణ చేశారు. చదువుల తల్లి సావిత్రిబాయి పూలే జయంతి సందర్భంగా సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూలమాలలు వేసినివాళు లర్పించడం జరిగింది .అనంతరం మతోన్మాదం - రాజ్యాంగ హక్కుల పరిరక్షణ అంశంపై సెమినార్



నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శులు కోట రమేష్, అనగంటి వెంకటేష్ మాట్లాడుతూ కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వంమతోన్మాదాన్ని మనువాదాన్ని ఎజెండాగా పెట్టుకొని పని చేస్తూ ప్రజా సంక్షేమం ప్రజల ప్రయోజనాలనువిస్మరిస్తుందని ఈ సందర్భంగా వారు అన్నారు. ఇందులో భాగంగానే పార్లమెంటు సాక్షిగా అమిత్ షా చేసిన వాక్యాలు నిదర్శమని గుర్తుచేశారు.అంబేద్కర్ అంబేద్కర్ అనే తలిచే బదలుభగవంతున్ని తలిస్తే పదిసార్లు పుణ్య ప్రాప్తి కలుగుతుందని అని అనడమే దీనికినిదర్శనమన్నారు.కార్పొరేట్ సంస్థలు ఆదాని అంబానీ కోసం బిజెపి ప్రభుత్వం పని చేస్తుంది తప్ప ఏనాడూ ప్రజల సంక్షేమం అభివృద్ధి పై దృష్టి పెట్టి పనిచేయట్లేదని మండిపడ్డారు. అంబేద్కర్ రచించిన రాజ్యాంగ హక్కుల ద్వారా ఈరోజు దేశంలోని చాలా రాష్ట్రాల్లో బిజెపి నాయకులుఅధికారంలో ఉన్నారని కానీ ఇప్పుడు వారే రాజ్యాంగాన్ని రద్దు చేయాలని మార్చాలని మాట్లాడడం దేనికి సంకేతం అని వారి సందర్భంగా ప్రశ్నించారు. కాబట్టి రానున్న రోజులలో దేశంలోని యువత అంతా కూడా ఐక్యంగా బిజెపి యొక్క మతోన్మాద విధానాలను ప్రతిఘటించి రాజ్యాంగాన్ని పరిరక్షించడమే బాధ్యతగా పనిచేయాలని ఈ సందర్భంగా వారుపిలుపునిచ్చారు. భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ పార్లమెంటులో అవమానించిన కేంద్ర హెూం మంత్రి అమిత్ షా ను తక్షణమే కేంద్ర మంత్రి పదవి నుండి బర్తరఫ్ చేయాలని, దేశ ప్రజలందరికీ కేంద్ర హెూం మంత్రి అమిత్ షా బహిరంగ క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు.ఈ సమావేశంలో డివైఎఫ్ఐ రాష్ట్ర ఉపాధ్యక్షులు తిరుపతి శివ వర్మ మల్ల మహేష్ జగన్ పెద్దపెల్లి జిల్లా కార్యదర్శి సాగర్ రాష్ట్ర నాయకులు శ్రావణి, రమేష్, టీకానంద్, మహేష్, ప్రవీణ్, మహేష్, సాంబమూర్తి, రాజ్ కుమార్, శివ శంకర్, శివ కుమార్, శంకర్, కృష్ణ కుమార్, సూర్య అధిక సంఖ్యలో యువత పాల్గొన్నారు.

## ఘనంగా సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలు



బాపట్ల, (శుభోదయం న్యూస్):ఆంధ్రప్రదేశ్ బీసీ సమన్వయ కమిటీ బాపట్ల జిల్లా చైర్మన్ ఉప్పాల మురళి గౌడ్: ఆధ్వర్యంలో మొట్టమొదటి మహిళా ఉపాధ్యాయురాలు సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు,మండల ఆఫీస్ దగ్గర పూలే దంపతులకు పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించిన బీసీ సమన్వయ కమిటీ నాయకులు ఈ సందర్భంగా బాపట్ల జిల్లా చైర్మన్ ఉప్పాల మురళి గౌడ్ మాట్లాడుతూ మొట్టమొదట మహిళ ఉపాధ్యాయులు సావిత్రిబాయి పూలే అని మహాతల్లి బడుగు బలహీన వర్గాలకు తన జీవితాన్ని త్యాగం చేసి చదువుల తల్లిగా చరిత్రలో నిలిచిపోయిన మహెూన్నతమైన వ్యక్తి సావిత్రిబాయి పూలే, అటువంటి వ్యక్తిని ప్రతి పట్టణాల్లో కూడా విగ్రహాలు పెట్టి సావిత్రిబాయి పూలేని పూజించాల్సిన అవసరం ఎంతైనా ఈ దేశ ప్రజలకు ఉందని, సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలు ఒక పండగ వాతావరణం లాగా చేయడం సంతోషదాయకమని అదే విధంగా మండల ఆఫీస్ దగ్గర ఆ మహాతల్లి జయంతి సందర్భంగా పెన్నులు పంపిణీ చేస్తూ మరొక్కసారి సావిత్రిబాయి పూలేను స్మరించుకుంటూ జోహార్లు అర్పిస్తున్న బీసీ సమన్వయ కమిటీ బాపట్ల జిల్లా అధ్యక్షులు బావనారాయణ, బీసీ నాయకులు చీమకుర్తి కృష్ణ చైతన్య, పొట్టి శ్రీరాములు కమిటీ గౌరవ అధ్యక్షులు రైల్వే చెకింగ్ ఇన్స్పెక్టర్ గంట శంకర్రావు, రిపోర్టర్ బాల కోటేశ్వరరావు, పొట్టి శ్రీరాములు కమిటీ సలహాదారులు ఆర్టీసీ యూనియన్ నాయకులు తుళ్లూరు వెంకటేశ్వరరావు, బడుగు బలహీన వర్గాల నాయకులు ప్రభాకర్ ,మహిళా నాయకురాలు, కులమతాలు అతీతంగా అధిక సంఖ్యలో పాల్గొని సావిత్రిబాయి పూలే కు ఘన నివాళులర్పించారు ఈ కార్యక్రమంలో తదితరులు పాల్గొన్నారు,

## ఘనంగా చదువులతల్లి సావిత్రి భాయి పూలే జయంతి వేడుకలు



బుచ్చియ్యపేట మండలం రిపోర్టర్ జి.శ్రీను (శుభోదయం న్యూస్):స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, దిబ్బిడి పాఠశాలలో చదువులతల్లి సావిత్రిభాయి పూలే వేడుకలు గణంగా జరిగాయి. ముందుగా ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించారు. మహిళా ఉపాధ్యాయులచే జ్యోతి ప్రజ్వలన చేయించి ఆమె కృషిని స్మరించుకున్నారు. అదే విధంగా పాఠశాలలో పనిచేస్తున్నా మహిళా ఉపాధ్యాయులందరిని అభినందించారు. కార్యక్రమం లో ఉపాధ్యాయులు డి.వి. జే అప్పారావు , వెంకట్ ,పద్మావతి, ప్రమీల, అనసూయ, భాను ఉపాధ్యాయలంతా పాల్గొన్నారు.

## బుచ్చియ్యపేట ఆటో డ్రైవర్ లతో ఎస్ ఐ శ్రీనివాసరావు సమావేశం



బుచ్చియ్యపీట మండలం రిపోర్టర్ జి.శ్రీను (శుభోదయం న్యూస్):స్థానిక బుచ్చయ్యపేట ఆటో స్టాండ్ డ్రైవర్లతో శుక్రవారం ఎస్ ఐ శ్రీనివాసరావు సమావేశం నిర్వహించ్చారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆటోలో ప్రయాణికుల సంఖ్య ఎక్కువగా వేసుకొని ప్రయాణించడం నేరం, ఆటో కు సంబంధించిన రికార్డులు సరిగా ఉంచుకోవాలితెలిపారు.పాఠశాల పిల్లలను తీసుకెళ్ళేటప్పుడు కనీస వేగాన్ని పాటించాలిపాఠశాల బాగ్సని ఆటో వెలుపల వేలాడ ఉండకూడదని తెలిపారు.మద్యం తాగి వాహనం నడిపించకూడదని తెలిపారు. ఎమ్. వి ఛాలాన్ కేసుల గురించి అవగాహన కల్పించారు. గంజాయి ఆక్రమణ కు ఎవరైనా సహకరించిన వారి పై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు

## వి ఎస్ ఆర్ చారిటబుల్ ట్రస్ట్ అధినేత డి .ఆర్ సత్యారావు కుమార్తె జన్మదిన వేడుకలు

### నిరుపేదలకు దుప్పట్లు బట్టలు పంపిణీ



బుచ్చయ్యపేట మండలం రిపోర్టర్ జి.శ్రీను (శుభోదయం న్యూస్): అనకాపల్లి జిల్లా బుచ్చయ్యపేట మండలం పొట్టిదొరపాలెం గ్రామానికి చెందిన వి యస్ ఆర్ చారిటబుల్ ట్రస్ట్ అధినేత డాక్టర్ వడ్డి సత్యారావు కుమార్తె వడ్డి రహిని శ్రీ (హాని ) పుట్టినరోజు సందర్భంగా శుక్రవారం రోడ్డు సైడ్ ఉన్న నిరుపేదలకు ఉదయం టిఫిన్ దుప్పట్లు పంపిణీ కార్యక్రమం చేసి . అలాగే మధ్యాహ్నం వృద్ధాశ్రమంలో ఉన్న వృద్ధులకు



వికలాంగులకు అన్నదానం ఏర్పాటు చేసి వారి సమక్షంలో కేక్ కట్ చేయించి వారి యొక్క ఆశీర్వాదం తీసుకొని అనంతరం మధ్యాహ్నం చోడవరం కమ్యూనిటీ ఫ్రిజ్ దగ్గర కేక్ కట్ చేసి రోడ్డు సైడ్ నిరుపేదలకు అన్నదానం చేసి పాప చదువుతున్న స్కూల్లో పిల్లలకి పెన్స్ బుక్స్ పంపిణీ చేసి స్వీట్స్ చాక్లెట్స్ పంచిపెట్టారు. జన్మదిన వేడుకలు ఈ విధంగా జరుపుకోవడం జరిగింది.

## ఆర్ ఎస్ ఆర్ లోఘనంగా బాలికల దినోత్సవం



బిట్రగుంట, (శుభోదయం న్యూస్) : బోగోలు మండలం కడనూతలలోని రామిరెడ్డి సుబ్బరామిరెడ్డి ఇంజనీరింగ్ కళాశాలలోశుక్రవారం సావిత్రిబాయిపూలేజన్మదినాన్ని పురస్కరించుకొని "బాలికల దినోత్సవం" ఘనంగా నిర్వహించినట్లుఘనంగానిర్వహించినట్లు కళాశాలప్రిన్సిపల్ డాక్టర్ పివిఎన్ రెడ్డితెలిపారు. కార్యక్రమానికినెల్లూరుఅపోలో హాస్పిటల్లోపనిచేస్తున్న సీనియర్ గైనకాలజిస్ట్ డాక్టర్ పి.స్రవంతి ముఖ్యఅతిథిగాపాల్గొన్నారు.పైకార్యక్రమంలోఆమెమాట్లాడుతూ బాలికలకు, మహిళలకు వచ్చేటువంటి గైనకాలజీ సమస్యలనుఎలాగుర్తించాలి,ఏవిధమైనటువంటినివారణాచర్యలుతీసుకోవాలిఅనేఅంశాలను విద్యార్థినులకువివరించారు. అలాగేబాలికలకు, మహిళలకు తరచూవచ్చేఅనారోగ్యసమస్యలు గుర్తించటం, వాటిని నివారించుకోవటంచాలా సులభమని, కంగారుపడాల్సిన అవసరంలేదని, కొన్నికొన్ని సమస్యలుసహజంగానేవస్తూ పోతుంటాయని, అయితేవాటినివారణవిషయంలో అలసత్వంచేయకూడదని తెలిపారు. పైకార్యక్రమంలో ఏవో ఆర్. వి. రమణారెడ్డి, ఉమెన్ ఎంపవర్మెంట్ సెల్ కోఆర్డినేటర్ డాక్టర్ లక్ష్మీ, మహిళ అధ్యాపకులు, విద్యార్థులు, ఎన్ ఎస్ ఎస్ వాలంటరీస్ తదితరులు పాల్గొన్నారు.

## బిలకూట క్షేత్ర అభివృద్ధికి ప్రణాళికలు : ఎమ్మెల్యే



బిట్రగుంట, (శుభోదయం న్యూస్) : బోగోలు మండలం కొండబిట్రగుంటలోనిసుప్రసిద్ధపుణ్యక్షేత్రమైన శ్రీబిలకూటక్షేత్రప్రసన్నవెంకటేశ్వరస్వామి దేవస్థానాన్నిఅభివృద్ధిచేసేందుకుప్రణాళికలుసిద్ధంచేస్తున్నామని, త్వరలోనేఅవసరమైనపనులుప్రారంభించడంజరుగుతుందని, కావలి శాసనసభ్యుడుకావ్యకృష్ణారెడ్డి శుక్రవారంకొండబిట్రగుంటలో అన్నాడు. స్థానికతెలుగుదేశంపార్టీ నాయకులు,అధికారులతోకలిసి గిరిప్రదక్షణచేస్తూ ఆలయ పరిసరాలు, నిర్మాణదశలోఉన్న గాలిగోపురం, పుష్కరిణి, అన్నదానసత్రంపనులను పరిశీలించాడు. అనంతరం ఆలయఅభివృద్ధిప్రణాళికలపై అధికారులతోసమీక్ష నిర్వహించాడు. పైకార్యక్రమంలో ఆయనవెంట ఆలయముఖ్య కార్యనిర్వహణఅధికారి అరవరాధాకృష్ణ,దేవస్థానంమాజీచేర్మేన్ శ్రీరాంమాల్యాద్రి,బిట్రగుంటఎస్సైభోజ్యానాయక్, బోగోలుమండల తెలుగుదేశంపార్టీకన్వీనర్ మాలేపాటినాగేశ్వరరావు,చిలకపాటివెంకటేశ్వర్లు, రావి విజయకుమార్, పార్టీనాయకులు అధికారులు తదితరులుఉన్నారు.

## తెలుగుదేశం పార్టీ నాయకుడు వెంకటప్ప నాయుడు సతీమణి పార్థవదేహానికి.....

### పూలమాల వేసిన కందుకూరి ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు



లింగసముద్రం, మండల రిపోర్టర్ - సురేష్ (శుభోదయం న్యూస్ ): లింగసముద్రం మండలం ముత్యాలపాడు పంచాయతీలో తెలుగుదేశం పార్టీ నాయకుడు కాట్రగడ్డ వెంకటప్ప నాయుడు భార్య



విజయలక్ష్మి శుక్రవారం మరణించారు. పార్ధవ దేహాని కందుకూరు శాసనసభ్యులు శ్రీ ఇంటూరి నాగేశ్వరరావు వెంకటప్ప నాయుడు ఇంటికి వెళ్లి విజయలక్ష్మి పార్థివదేహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఆమె మృతి ఎంతో బాధాకరమని వాపోయారు.

## కాకర్ల సురేష్ కు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన వేమూరి



ప్రకాశం జిల్లా బ్యూరో - చంద్ర (శుభోదయం న్యూస్): ఉదయగిరి శాసనసభ్యులు కాకర్ల సురేష్ ను మర్యాదపూర్వకంగా కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన నక్కల గండి ప్రాజెక్ట్ చైర్మన్ వేమూరి మధుసూదన్ రావు.ఈ కార్యక్రమంలో కార్యక్రమంలో వరికుంటపాడు టిడిపి కన్వీనర్ చంద్ర మధుసూదన్ రావు, జడ్పిటిసి రావిళ్ళ నాగేంద్ర, క్లస్టర్ ఇంచార్జి పోక మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## సమస్యల పరిష్కారంలో సర్పంచ్ స్టైలే వేరు



ప్రకాశం జిల్లా బ్యూరో- చంద్ర (శుభోదయం న్యూస్): ఉదయగిరి నియోజకవర్గం వరికుంటపాడు గ్రామ సర్పంచ్ కొండే పోగు దిలీప్ కుమార్ సమస్యల పరిష్కారంలో తన స్టైలే వేరు అన్నట్లు తన దృష్టికి వచ్చిన సమస్యలను పరిష్కరించడంలో వేగంగా స్పందిస్తారు. అందుకు ఉదాహరణగా సర్పంచ్ సర్కార్అనే కార్యక్రమంలో నాలుగు ప్రధానమైన సమస్యలు తన దృష్టికి రావడంతో అందులో ముఖ్యమైనది వరికుంటపాడు పంచాయతీ పరిధిలో పందుల బెడద ఎక్కువగా ఉన్నట్లు సమాచారం అందగా పందుల యజమానులకు పిలిపించి వాటిని బంధించి ఇతర ప్రాంతాలకు తీసుకువెళ్లేలా చేసి ఆ సమస్యను పరిష్కారం చేయడం జరిగింది. ఈ సందర్భంగా దిలీప్ మాట్లాడుతూ తన దృష్టికి వచ్చిన ప్రతి సమస్యను పరిష్కరించి పంచాయతీ అభివృద్ధిలో పోటీపడి పనిచేయడం జరుగుతుందని తెలిపారు. సమస్య విన్న వెంటనే పరిష్కారం చూపిన సర్పంచ్ దిలీప్ కుమార్ ను స్థానికులు అభినందించారు.గ

## కాకర్ల సురేష్ కు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన చంద్ర, ముజ్జే, నాదెండ్ల, గుర్రం, ఆరెకొండ



ప్రకాశం జిల్లా బ్యూరో - చంద్ర (శుభోదయం న్యూస్): ఉదయగిరి శాసనసభ్యులు కాకర్ల సురేష్ ను మర్యాదపూర్వకంగా కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన వరికుంటపాడు మండల టిడిపి



కన్వీనర్ చంద్ర మధుసూదన్ రావు, తెలుగు యువత మండల అధ్యక్షులు ముజ్జే లక్ష్మీనారాయణ, యూనిట్ ఇంచార్జ్ నాదెండ్ల రాజా, గుర్రం గోపి,టిడిపి యువ నాయకులు ఆరె కొండ వెంకట రత్నం,నక్కల గండి ప్రాజెక్ట్ చైర్మన్ వేమూరి మధుసూదన్ రావు. ఈ కార్యక్రమంలో పలువురు టిడిపి నాయకులు పాల్గొన్నారు.

## ఫిక్సడ్ డిపాజిట్ బాండ్లను పరిశీలించిన దేవాదాయ శాఖ అధికారులు



ప్రకాశం జిల్లా బ్యూరో - చంద్ర (శుభోదయం న్యూస్): శ్రీ మదన వేణుగోపాలస్వామి, శ్రీ వల్లి సమేత భుజంగేశ్వర స్వామి, శ్రీ వరదరాజుల స్వామి లకు చెందిన బ్యాంకుల్లో ఫిక్సడ్ డిపాజిట్ గా ఉన్న పత్రాలను స్థానిక ఆలయ కార్యాలయంలో పరిశీలించిన దేవాదాయ శాఖ అసిస్టెంట్ కమిషనర్ ఎం పానకాలరావు, ఇన్స్పెక్టర్ సత్యనారాయణ, ఈవో గిరిరాజు నరసింహ బాబు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆలయ భూములు,ఆలయ ఆస్తులు అన్యాక్రాంతం కాకుండా కాపాడడంలో ఎటువంటి అలసత్వం ప్రదర్శించే ప్రసక్తి లేదని అన్నారు. స్వామివారికి చెందిన ఆస్తులు క్రయవిక్రయాలు జరిపితే చట్టరీత్య శిక్షార్హులవుతారనేది ప్రతి ఒక్కరు గుర్తించాలని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు బండ్ల నారాయణ దేవాదాయ శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రికి చంద్రబాబుకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన దారపనేని





ప్రకాశం జిల్లా బ్యూరో- చంద్ర (శుభోదయం న్యూస్):కనిగిరి నియోజకవర్గం పామూరు మండలం తూర్పు కోడిగుడ్లపాడు సర్పంచ్ దారపునేని కొండబాబు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ను మర్యాదపూర్వకంగా కలిసి ఘనంగా సన్మానించి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా దారపనేని పట్టణంలోని విరాట్ నగర్ నుండి తూర్పు కోడిగుడ్లపాడు మీదుగా జంగాలపల్లి వరకు ఉన్న తారు రోడ్డు మరమ్మత్తులకు గురైందని నూతన తారు రోడ్డు నిర్మించేందుకు నిధులు కేటాయించాలని ముఖ్యమంత్రికి వినతి పత్రం అందజేశాడు. డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి, పువ్వాడి వెంకటేశ్వర్లు ల ఆదేశాలతో రోడ్డు నిర్మాణానికి ఎస్టిమేషన్ వేపించడం జరిగిందని రోడ్డు నిర్మాణానికి ఆదేశాలు ఇవ్వాలని ముఖ్యమంత్రిని కోరినట్లు దారపనేని తెలిపారు.

## తాతపూడి గ్రేస్ ను పరామర్శించి రూ. 20000/- ఆర్థిక సహాయం చేసిన ఇంచార్జి దద్దాల



ప్రకాశం జిల్లా బ్యూరో - చంద్ర (శుభోదయం న్యూస్): కనిగిరి నియోజకవర్గం వెలిగండ్ల మండలం రామగోపాలపురం ఎస్సీ కాలనీకి చెందిన తాతపూడి ఏలియా కుమార్తె తాతపూడి గ్రేస్ రాత్రి తండ్రితో కలిసి వెలిగండ్ల నుండి కనిగిరి వస్తున్న సమయంలో ప్రమాదపు శాత్తు బైక్ మీద నుండి జారిపడి బలమైన గాయాలు అవ్వటంతో ఒంగోలు సంఘమిత్ర హాస్పిటల్ లో అడ్మిట్ అయ్యారు.. ఈ విషయం తెలుసుకున్న కనిగిరి వైసీపీ ఇంచార్జి దద్దాల నారాయణ యాదవ్ హాస్పిటల్ కి వెళ్లి ఐసీయూలో ఉన్నా గ్రేస్ ను పరామర్శించి డాక్టర్ లను అడిగి ప్రస్తుతం తన ఆరోగ్య పరిస్థితి వివరాలు అడిగి తెలుసుకున్నారు...అనంతరం వైద్య ఖర్చులు నిమిత్తం రూ. 20000/- ఆర్థికసహాయం చేసి త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు..ఈ కార్యక్రమంలో కుప్పనబోయిన వెంకటరామయ్య,వెంకటయ్య, వెంకటరెడ్డి, రాగిపిండి కృష్ణారెడ్డి,గురవయ్య,మూలే రాజశేఖర్ రెడ్డి,నవీన్,విక్రమ్,ప్రభుదాసు, నాగిరెడ్డిపల్లి సర్పంచ్ సైకం స్వర్ణ ఏడుకొండలు రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## వైసిపి కార్యాలయంలో ఘనంగా సావిత్రిబాయి పూలే జయంతి



కనిగిరి రిపోర్టర్ జి. ప్రసాద్ రావు (శుభోదయం న్యూస్): కనిగిరి వైసీపీ ఇన్చార్జి దద్దాల నారాయణ యాదవ్ ఆదేశాల మేరకు కనిగిరి పార్టీ కార్యాలయంలో సావిత్రిబాయి పూలే 193 వ జయంతి కార్యక్రమాన్ని నాయకులు నిర్వహించారు ఈ సందర్భంగా సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళి అర్పించారు అనంతరం నాయకులు మాట్లాడుతూ శ్రీ స్వేచ్ఛ స్వాతంత్రం కోసం సావిత్రిబాయి పూలే చేసిన సేవలను స్మరించుకున్నారు మొదటి మహిళా ఉపాధ్యాయునిగా ఆమె అందించిన విద్యా దీపం నేడు ఎందరో మహిళల ను ఉపాధ్యాయునుగా తీర్చిదిద్దుతుందని అన్నారు కార్యక్రమంలో కనిగిరి ఎంపీపీ దంతులూరి ప్రకాశం,కనిగిరి జెడ్పిటిసి మడతల కస్తూరి రెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్ పులి శాంతి,ఎస్సీ సెల్ నాయకులు కటికల వెంకటరత్నం, హనుమంతునిపాడు మండల సీనియర్ నాయకులు ఆదినారాయణ రెడ్డి, కనిగిరి పట్టణ నాయకులు గోవర్ధన్ రెడ్డి,వెలిగండ్ల మండల నాయకులు పల్నాటి భాస్కర్ రెడ్డి, పిల్లి లక్ష్మీనారాయణ రెడ్డి, మాజీ సర్పంచ్ గొబ్బిల శ్రీను, మహేందర్ రెడ్డి, మహిళ నాయకులు నాగమణి, షకీలా బేగం, సుస్మిత తదితరులు పాల్గొన్నారు.

## త్వరగా గ్రంథాలయ భవన నిర్మాణం పూర్తిచేయాలి మున్సిపల్ చైర్మన్ అబ్దుల్ గఫార్



కనిగిరి రిపోర్టర్, జి.ప్రసాద్ రావు (శుభోదయం న్యూస్): జిల్లా పరిషత్ బాలికల పాఠశాల కనిగిరి నందు రూ 23.5 లక్షలతో గ్రంథాలయం పి యం శ్రీ నిధులతో గత నెలలోమంజురైన విషయం విదితమే. స్థానిక శాసన సభ్యులు డాక్టర్ ముక్కు ఉగ్రనరసింహరెడ్డి పాఠశాల నందు భవన నిర్మాణంకు స్థలం గుర్తించి నిర్మాణాన్ని ప్రారంభించే విధంగా స్థలం ఎంపిక చేశారు. ఆయన ఆదేశాలతో నిర్మాణాలు ప్రారంభం అయ్యాయి.గతంలో ఈ పాఠశాలకు నాడు నేడు కింద రూ 65 లక్షలు భవన నిర్మాణాలకు మంజూరూ ఐనా స్థలము ఎంపిక కాకపోవడంతో నిధులు వెనుకకు పోయాయి. సుమారు 700 మంది విద్యార్థినిలు ఉన్న ఈ పాఠశాలగా కు గ్రంథాలయం ఆవశ్యకతను గుర్తించిన కేంద్ర ప్రభుత్వం గ్రంథాలయం అవసరం ఈ పాఠశాలకు ఎంతో ఉందని గుర్తించి వెంటనే నిర్మాణాలను పూర్తి చేయవలసిందిగా పాఠశాల యాజమాన్య కమిటీకి సూచించారు. ఇందులో భాగంగా పనులు చురుకుగా మొదలయ్యాయి.రెండు నెలల కాలంలో నిర్మాణం పూర్తి అయ్యేలా నిర్మాణం జరుగుతుంది. ఈరోజు జరిగే నిర్మాణాలను మున్సిపల్ చైర్మన్ పరిశీలించి నాణ్యత లోపం లేకుండా మరియు త్వరగతంగా పనులు పూర్తి చేయాలని ఈ విద్యా సంవత్సరంలో పూర్తి చేయగలిగితే మరల వచ్చే విద్యా సంవత్సరంలో మరలా అదే పథకం కింద నిధులు వచ్చే అవకాశాన్ని ఉపయోగించుకునే విధంగా పనులు పూర్తి చేయాలని సూచించారు చైర్మన్ తో పాటు ప్రధాన ఉపాధ్యాయురాలు కె. విజయలక్ష్మి డాక్టర్ పెరుగు మురళీకృష్ణ జె.వి.జె. గయాజ్ భాషా తదితరులు పాల్గొన్నారు.

## సహకార సంఘాల ఎన్నికలకు ఎరిక్షన్ బాబు సహకారం ఎవరికి..?




ఎర్రగొండపాలెం, మండల రిపోర్టర్ - నారాయణ (శుభోదయం న్యూస్):ప్రాథమిక సహకార సంఘాల ఎన్నికల నిర్వహణకు కూటమి ప్రభుత్వం సంక్రాంతి పండుగను పురస్కరించుకొని జనవరి నెలలో భర్తీ చేసేందుకు సన్నహాలను మొదలు పెట్టింది. అందులో భాగంగా సహకార సంఘాలకు త్రిమెన్ కమీటీ పేరుతో ఆరు నెలలు కాలా వ్యవధితో గత ప్రభుత్వ విధానాన్నే కొనసాగించనున్నట్టు తెలుస్తుంది. తాజాగా సంక్రాంతి పండుగ నేపథ్యంలో జనవరి చివరికల్ల సహకార సంఘాల ఎన్నికలతో పాటు ,మార్కెట్ యార్డు కమీటీ చైర్మన్ పదవులు భర్తీ చెస్తామనే ప్రకటన వెలుబడటంతో తెలుగుదేశం పార్టీ నేతల అనందానికి అవదులు లేకుండగా పోతుంది.మండలంలో 3 ప్రాథమిక సహకార సంఘాలు ఉన్నాయి. ఈ సంఘాలకు గత వైసీపీ ప్రభుత్వ హయాంలో ఎన్నికలను నిర్వహించకుండా త్రిమెన్ కమిటీలను ఏర్పాటు చేసి వైసీపీ నాయకులనే ఈ పదవుల్లో నియమించుకొని ఎన్నికలు లేకుండగానే 5 ఏళ్ళ కాలం నెట్టుకొచ్చింది, సహకార సంఘాల గడువు డిశంబరు 20తో ముగిసింది. ఈ పదవులపై తెలుగుదేశం పార్టీ నాయకులు చాలామంది ఆశలు పెట్టుకున్నారు యర్రగొండపాలెం మండలంలో యర్రగొండపాలెం, వీరభద్రపురం, గుర్రపుసాల సహకార సంఘాలు ఉన్నప్పటికి ఆశమహులసంఖ్య ఎక్కువగానే ఉంది, ముఖ్యంగా యర్రగొండపాలెం సహకారసంఘానికి రెండు పేర్లు బలంగా వినిపిస్తున్నాయి. %దీ%దాంతో పాటు వైసీపీ ప్రభుత్వ హయాంలో కొనసాగిన త్రిమెన్ కమీటీ విధానమే తెలుగుదేశం ప్రభుత్వం కొనసాగించ నుండటంతో ఆపార్టీ నాయకులు ఎవరికి వారు ఎరిక్షన్ బాబు పై వత్తిడి తెస్తున్నట్లు తెలుస్తుంది, రైతువారి సభ్యత్వం కలిగిన వారు యర్రగొండపాలెం పరిధిలో 5000 మంది ఓటర్లుగా ఉన్న ఓటు అన్లైన్ విధానమంటు 3000 వేల ఓట్లను పక్కన పెట్టినట్లు తెలుస్తుంది, త్రిమెన్ కమిటీవిధానం అయితే ముగ్గురే సభ్యులుంటారు, ఇలా మండలంలో 3 ప్రాథమిక సంఘాల పరిధిలో సుమారు 9 మంది నేతలకు పదవవులను పంచ వచ్చని ఎరిక్షన్ బాబు భావిస్తున్నట్లు తెలుస్తుంది,సంక్రాంతి పండుగకు ముందే సహకార సంఘాలకు కమీటీ ఎర్పడే అవకాశం ఉందని పలువురు అభిప్రాయపడుతున్నారు. నీటి సంఘాల ఎన్నికల లాగే .. 'సహకార సంఘ ఎన్నికలు కూడ రాసుకునే విధానంలో జరిగే పరిస్దితి ఉంది ,...... దీంతో సహకారనికి కూడ ఎరిక్షన్ బాబు పై నాయకుల వత్తిడి తీవ్రంగా మారింది , ఈ పదవికి మైనార్టీ ముస్లీం నేత ఒకరు, రెడ్డి సామాజీక వర్గానికి చెందిన నాయకుడు పోటీపడుతున్నారు, పట్టణ తెలుగుదేశంపార్టీ అధ్యక్షుడు అయిన షేక్ మస్తాన్ వలీ, ఒంగోలు ఆదిరెడ్డి ఇద్దరు కూడ ఎరిక్షన్ బాబును సహకారం అందించమని త్రిమెన్ కమీటీలో మొదటి పేరు రాయలంటు కోరుతున్నారు, అయితే వీరిలో ఒకరు పార్టీ అవిర్భవ నాయకులైతే ఇంకొకరు ఇటివలే ఎన్నికల ముందు వైసీపీ నుంచి తెలుగుదేశం పార్టీలో చేరిన వ్యక్తి మధ్య పోటీ కావాడంతో ఎరిక్షన్ బాబుకు ఈ సమస్య తలనొప్పిగా మారింది. పార్టీ అవిర్భవ నాయకునికి సహకారం చెయక పోతే పార్టీలో గందరగోళం జరిగే పరిస్దితి ఉందనేది కొందరు చర్చించుకుంటున్నారు , ఇప్పటికే తెలుగుదేశంపార్టీకి చెందిన సోషల్ మీడియాలలో సహకార పరపతి సహాయక సంఘం అధ్యక్ష పదవి పార్టీకి సేవచేసేవారికా, వలసదారులకా అంటు బహిరంగంగా పోస్టులు ప్రత్యక్షం కావాడంతో అనున్నంత జరిగిందనే చర్చ పార్టీలో మొదలయింది. ఎన్నికలు జరిగితే రెడ్డి ,కమ్మ సామాజీక వర్గాలకు తప్ప వేరే సామాజీక వర్గాలు పోటీలో నిలబడలేవు కాబట్టి నామినేట్ విధానంలో ఎన్నిక చెస్తున్న పేర్లు గనుక తప్పకుండగా ఎస్సీ , ఎస్టీ ,బీసీ , ముస్లీం మైనార్టీ వర్గాలకు ఈ అవకాశాన్ని ఇవ్వవలసిందే నంటు వాదన కూడ మొదలయ్యింది, సోషల్ మీడియాలో పదవుల పంపంకం పార్టీ సేవకులకా , వలస దారులకా అనే ప్రశ్నా కు ఎరిక్షన్ బాబు ఏవిధమైన రాజకీయ నిర్ణయం తో పాటు ఎలాంటి జవాబు ఇవ్వనున్నరనే చర్చ పట్టణంలో జరుగుతుంది.



## ఇంటర్ విద్యార్థులకు మధ్యాహ్న భోజన సదుపాయం హర్షనీయం డిగ్రీ విద్యార్థులకు కూడా తక్షణమే వర్తింప చేయండి : పివి శేషయ్య



కనిగిరి, రిపోర్టర్ జి. ప్రసాదరావు, (శుభోదయం న్యూస్): ప్రభుత్వ జూనియర్ కళాశాల నందలి ఇంటర్ విద్యార్థులకు మధ్యాహ్న భోజన పథకాన్ని తిరిగి ఈ నెల జనవరి ఒకటి 2025 నుండి అమలు చేసేందుకు జీవో నెంబర్ 40 విడుదల చేయడం జరిగింది. రాష్ట్ర ప్రభుత్వ నిర్ణయం పట్ల ఎస్ఎఫ్ఐ మాజీ జిల్లా నాయకులు పివి శేషయ్య హర్షం వ్యక్తం చేశారు. అదే సందర్భంలో డిగ్రీ విద్యార్థులకు వర్తింప చేయకపోవడం అన్యాయం అన్నారు. గత టిడిపి ప్రభుత్వంలో ఇంటర్ విద్యార్థులకు ఈ సౌకర్యం కలిగించిందని, అనంతరం వచ్చిన వైసీపీ ప్రభుత్వం దీనిని రద్దు చేయడం జరిగిందన్నారు. ఈ సమస్య తీవ్రతను గుర్తించిన విద్యార్థి సంఘంగా మేము ఇంటర్, డిగ్రీ విద్యార్థులకు 2024 ఆగస్టు 15 నుండి ప్రారంభమయ్యే అన్నా క్యాంటీన్ల నుండి మధ్యాహ్నము పూట భోజనం సరఫరా చేసి ఆదుకోవాలని ప్రభుత్వాన్ని మరియు గౌరవ శాసనసభ్యులను కోరడం జరిగిందని ఆయన గుర్తు చేశారు.తక్షణమే డిగ్రీ విద్యార్థులకు కూడా మధ్యాహ్న భోజన పథకం వర్తింపజేసి, ఆకలి సమస్యనుంచి వారిని కాపాడేలా ప్రభుత్వం మానవతను చాటాలని, పివి శేషయ్య ప్రభుత్వాన్ని కోరుచున్నారు..

## ఎం నిడుమనూరులో జరిగిన రెవెన్యూ సదస్సు!




టంగుటూరు మండల రిపోర్టర్ :- వెంకటేశ్వర్లు టి (శుభోదయం న్యూస్) :- రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా తీసుకున్న గ్రామ రెవెన్యూ సదస్సుల్లో భాగంగా శుక్రవారం టంగుటూరు మండల పరిధిలోని ఎం నిడమనూరు గ్రామంలో గ్రామ రెవెన్యూ సదస్సు జరిగింది ఈ కార్యక్రమంలో గ్రామంలోని రైతులు ప్రజలు తమ భూముల సమస్యలను పరిష్కరించుకునేందుకు ఫిర్యాదులను అర్జీల రూపంలో సంబంధిత రెవెన్యూ అధికారులకు అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో టంగుటూరు మండల రెవెన్యూ అధికారి జి ఆంజనేయులు ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ




గ్రామంలో రెవిన్యూ సమస్యలకు సంబంధించిన సమస్యలను తమ దృష్టికి తీసుకొని వచ్చి పరిష్కరించుకోవాలని తెలిపారు. ప్రభుత్వం కల్పించిన ఈ అవకాశాలను ప్రజలు సద్వినియోగం చేసుకొని సత్వరమే సమస్యలను పరిష్కరించుకోవాలని కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో రెవెన్యూ ఇన్స్పెక్టర్ హనుమంతరావు, సర్వేయర్ నందయ్య వారి సిబ్బంది మరియు ఎం నిడమనూరు గ్రామ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు కాకుమాని శ్రీకాంత్, టంగుటూరు మండల ఐ టి డి పి అధ్యక్షులు కాకుమాని శ్రీనివాస్, గ్రామ టిడిపి ప్రధాన కార్యదర్శి పేరాబత్తిన రంగారావు, టంగుటూరు మండల ఎస్సీ సెల్ కార్యదర్శి పిడుగురాళ్ల సురేష్, జనసేన పార్టీ నాయకులు మేడం శ్రీనివాసరావు తదితరులు పెద్ద సంఖ్యలో ప్రజలు ఈ రెవెన్యూ సదస్సులో పాల్గొనడం జరిగింది.

## మాదిగ ఉద్యోగస్తుల కుల గణన జాబితాను ఇవ్వండి ఎమ్మార్పీఎస్ నాయకులు రావినూతల కోటయ్య



కనిగిరి, రిపోర్టర్ జి. ప్రసాద్ రావు (శుభోదయం న్యూస్):ఎమ్మార్పీఎస్ నియోజకవర్గ ఇన్చార్జి రావినూతల కోటయ్య,కనిగిరి మండల టౌన్ అధ్యక్షులు మాసిపోగు బాబు ఎమ్మార్పీఎ స్ వ్యవస్థాపక అధ్యక్షుడు మాన్యశ్రీ మందకృష్ణ మాదిగ పిలుపుమేరకు కనిగిరి నియోజకవర్గం లోని మాదిగ ఉద్యోగస్తుల జాబితాను ఇవ్వమని అధికారులను కోరారు. ఇందులో భాగంగా ఎమ్మార్వో ఆఫీస్, ఎంపీడీవో ఆఫీస్ సిడిపిఓ ఆఫీస్, ఆర్టీసీ డిపో, ఎం ఈ ఎఫ్ తదితర కార్యాలయాలలోని అధికారులను కలిసి, మా మాదిగ ఉద్యోగస్తుల కుల గణన జాబితాను ఇవ్వమని కోరారు. ఈ కార్యక్రమంలో బాలసాని కోటయ్య మాదిగ, బలసాని తిరుపాల్ మాదిగ, తిమోతి మాదిగ, గోచిపాతల సుమన్ మాదిగ,దాసరి బాబురావు మాదిగ ఇంటూరి కిరణ్ మాదిగ మట్టె మల్ల ఏసుదాస్ మాదిగ పాల్గొన్నారు.గ



## 5న జరిగే హైందవ శంఖారావం సభకు భారీగా తరలిరావాలి - విశ్వహిందూ పరిషత్



కనిగిరి, రిపోర్టర్ జి. ప్రసాద్ రావు (శుభోదయం న్యూస్): జనవరి 5న విజయవాడలో జరిగే హైందవ శంఖారావం సభకు ప్రతీ ఒక్క హిందువు కదలిరావాలని హిందు బంధువులు ఆహ్వానిస్తున్నారు.ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలో దేవాలయాలను ప్రభుత్వాల కబంద హస్థాల్లోంచి విముక్తి కలిగించాలని, అలాగే దేవాలయాలకు స్వయం ప్రతిపత్తి ఉండాలని కోరుతూ విశ్వ హిందూ పరిషత్ ఆధ్వర్యంలో ఆదివారం జనవరి 5న విజయవాడలో గన్నవరం సమీపంలోని కేసరపల్లె గ్రామం వద్ద హైందవ శంఖారావం పేరుతో భారీ బహిరంగ సభ జరగనుందనీ శుక్రవారం కనిగిరి నియోజకవర్గ విశ్వ హిందూ పరిషత్ సభ్యులు ఒక ప్రకటనలో తెలిపారు. అనంతరం సభ్యులు మాట్లాడుతూ దేవాలయాల్లో రాజకీయ జోక్యాలు మితిమీరిపోతున్నాయని, హిందూ సమాజానికి దేవాలయాలను స్వయంగా నిర్వహించగల సామర్థ్యం ఉందని తెలిపారు. దేవాలయాలు రాజకీయ నిరుద్యోగుల కోసం కాక, హిందూ ధర్మ పరిరక్షణకు నిలయాలుగా ఉండాలని స్పష్టం చేశారు. ప్రస్తుత కాలంలో దేవాలయాల రక్షణ ఇబ్బందికరంగా మారిందని, హిందువుల అనైక్యత, ఉదాసీనత వల్ల కొందరు ఇతర మతాల వ్యక్తులు హిందుత్వం పై విషం కక్కుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. దేవాలయాలపై ప్రభుత్వ ఆధిపత్యం వల్ల, అలాగే ఆలయాల్లో ఇతర మతాలకు చెందిన వ్యక్తులు పనిచేయడం వల్ల ఆలయాల ప్రతిష్ట భంగపడుతుందని తెలిపారు. లక్షలాది హిందువులు ఈ హైందవ శంఖారావం సభకు తరలి వచ్చి, హిందూ ధర్మ పరిరక్షణకు మద్దతు తెలపాలని విశ్వ హిందూ పరిషత్ కార్యకర్తలు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మామిడి సోమశేఖర్, పైడిమర్రి ప్రసన్నాంజనేయులు, మారెళ్ళ ఉమాకాంత్, రాచర్ల నరేష్, పైడిమర్రి సుబ్బయ్య, బచ్చు వెంగళ రావు గుప్తా, అంబాల కిషోర్ పాల్గొన్నారు.

## శనాగ పంటలో తుప్పు తెగులు - ఎండు తెగులు నివారణ గురించి వివరించిన...

### వ్యవసాయ శాఖ అధికారి శ్రీమతి జి స్వర్ణలత




టంగుటూరు మండల రిపోర్టర్ - వెంకటేశ్వర్లు టి (శుభోదయం న్యూస్) : మండల పరిధిలోని జయవరం టి నాయుడుపాలెం గ్రామాల్లో పొలం పిలుస్తుంది కార్యక్రమం మండల వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో శుక్రవారం జరిగింది. ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాఖ అధికారి జి స్వర్ణలత మాట్లాడుతూ వర్షాలు వలన శనగ పంట సాగు చేయటం ఆలస్యం అవుతున్న కారణంగా శనగ పంటకు తుప్పు తెగులు వచ్చే అవకాశం ఉందన్నారు. రైతులు తొలి దశ నుండి తెగులు మందు 'హెక్స కొనాజోల్' 500 మిల్లీ లీటర్ల మందును ఒక ఎకరానికి పిచికారి చేసుకున్న ఎడల తుప్పు తెగులు రాకుండా నివారించవచ్చునని ఆమె తెలిపారు. అదేవిధంగా రైతులు శనగలో ఎండు తెగులు నివారణకు ముందుగా 'మేవర్ గోల్డ్' అనే మందును 1 కిలో విత్తనానికి 1 యం.యల్ మందుతో శుద్ధిచేసి తరువాత 'ట్రైకో దర్మ' 1 కిలో విత్తనానికి 8 నుండి 10 గ్రాముల పొడితో విత్తన శుద్ధి చేసుకుని విత్తనాలు వాడుకోవాలన్నారు. మట్టి పరీక్షల ఆధారంగా రసాయన ఎరువులు వాడుకోవాలని స్వర్ణలత తెలియజేయడం జరిగింది. ఈ సదస్సులో సంబంధిత వ్యవసాయ విస్తరణ అధికారి సిహెచ్ఎన్ శ్రీనివాస రావు ఎన్ వెంకటేశ్వర్లు వ్యవసాయ సహాయకులు శ్రీమతి ప్రావీణ్యం వారి సిబ్బంది ఇరు ప్రాంతాల రైతులు ఈ కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది.

## శంకర బాలాజీ ని విధుల నుంచి తొలగించాలి : నొస్సం నాగేంద్ర చారి



ప్రకాశం జిల్లా బ్యూరో - చంద్ర (శుభోదయం న్యూస్): శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వామి వారి మఠం కింది మల్లాయపల్లి కడప జిల్లా మఠంలో దేవాదాయ శాఖ ఉద్యోగి శంకర బాలాజీ అర్ధరాత్రి అక్రమంగా స్వామివారి వంశస్థులు మరియు స్వామివారి శిష్యులు ఆర్యవైశ్య ప్రముఖుడు మునగా సింగరయ్య రత్నమయ్య శ్రేష్టి వారి సమాధులు గుప్తనిధుల కోసం త్రవ్వడం దుర్మార్గమైన చర్య అని ప్రకాశం జిల్లా పామూరు పట్టణానికి చెందిన విశ్వబ్రాహ్మణ సంఘం నాయకులు నొస్సం నాగేంద్రా చారి అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సామాన్య వ్యక్తి సమాధులు తొలగించాల అంటే పురావస్తు శాఖకు తెలిపి కుటుంబ సభ్యుల అనుమతితో మరియు పోలీస్ అధికారులు రెవెన్యూ అధికారుల అనుమతితో తొలగించాల్సి వస్తుందని అలాంటిది, వందల సంవత్సరాల చరిత్ర కలిగినటువంటి మటములో అర్ధరాత్రి అక్రమంగా ఎవరికి సమాచారం ఇవ్వకుండా వారి అనుచరులతో సమాధులు తొలగించుట అత్యంత తీవ్రమైన చర్యగా రాష్ట్ర వ్యాప్తంగా అలజడి కలిగిందని, శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వామి భక్తులు హిందూ సమాజం తీవ్ర ఆవేదనకు గురైనట్లు ఆయన తెలిపారు. ఇటువంటి అవినీతి, అక్రమార్కుడుని చట్టపరంగా శిక్షించాలని, వెంటనే విధుల నుంచి తొలగించాలని ఆయన డిమాండ్ చేశారు.

## హైందవ శంఖారావం సభకు భారీగా తరలి రండి ఆర్యవైశ్య నాయకులు వెంగళరావు గుప్తా




కనిగిరి, రిపోర్టర్ జి. ప్రసాదరావు (శుభోదయం న్యూస్): హైందవ శంఖారావ సభకు తరలి రావాలని కనిగిరి ఆర్యవైశ్య నాయకులు వెంగళరావు గుప్తా పిలుపునిచ్చారు. ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ అజమాయిషి నుంచి తప్పించి దేవాలయాలకు స్వయం ప్రతిపత్తి కలిగించాలని ప్రధాన డిమాండ్తో ఈనెల 5 వ తేదీ కృష్ణ జిల్లా గన్నవరం మండలం కీసరపల్లి వద్ద ఏర్పాటు చేసిన హైందవ శంఖారావ సభకు హిందువులు భారీగా తరలి వచ్చి విజయవంతం చేయాలని కోరారు

## హైందవ శంఖారావానికి తరలివచ్చి, జయప్రదం చేయండి తంగిరాల అశోక్ రెడ్డి, కిషోర్ రెడ్డి

దోర్నాల, మండల రిపోర్టర్ ఆవులయ్య (శుభోదయం న్యూస్): ప్రకాశం జిల్లా,పెద్దదోర్నాల మండలం లోని తదితర గ్రామాల నుండి అధిక సంఖ్యలో పాల్గొని 5వ తేదీన విజయవాడలో జరగబోయే హైందవ శంఖారావం సభకు హిందువులందరూ తరలి రావాలని హైందవ శంఖారావ సభ జిల్లా మీడియా కన్వీనర్ తంగిరాల అశోక్ రెడ్డి, ఆర్ ఎస్ ఎస్ మార్కాపురం గ్రామీణ ఖండ కార్యవాహ తంగిరాల. కిషోర్ రెడ్డి లు శుక్రవారం పిలుపునిచ్చారు. హిందూ దేవాలయాలు స్వయం ప్రతిపత్తి ఇవ్వాలనే డిమాండ్ తో సుమారు 60 ఎకరాలలో భారీ సభను నిర్వహిస్తున్నట్లు తెలిపారు.ప్రభుత్వాలు హిందూ దేవాలయాలను తమ ఆధీనంలో పెట్టుకొని ఇష్టం వచ్చినట్లు చేస్తున్నారని తంగిరాల. అశోక్ రెడ్డి, కిషోర్ రెడ్డిలుతెలిపారు.కావున హైందవ శంఖారావం సభకు, ప్రతి ఒక్క హిందువు తరలివచ్చి సభను జయప్రదం చేయాలని,శుక్రవారం కోరారు.

## బడిలోనే బంగారు బాల్యం : ఎంవిఎస్ పార్వతి




ప్రకాశం జిల్లా బ్యూరో - చంద్ర (శుభోదయం న్యూస్):కనిగిరి నియోజకవర్గం పామూరు మండలం వగ్గం పల్లి సచివాలయంలో బంగారు బాల్యం పై వగ్గం పల్లి గ్రామ కమిటీ సమావేశం పంచాయతీ సెక్రెటరీ ఐ. హరి నారాయణ అధ్యక్షతన నిర్వహించబడినది. ముఖ్యఅతిథిగా ఐసిడిఎస్ సూపర్వైజర్ ఎం.వీ.ఎస్ పార్వతి హాజరైన ఆమె మాట్లాడుతూ ప్రతినెల మొదటి శుక్రవారం గ్రామ కమిటీ సమావేశం నిర్వహించాలని, బాలబాలికలందరూ పాఠశాలకు వెళ్లాలని, బడిలోని విద్య వల్ల బంగారు బాల్యం కలుగుతుందని అన్నారు. పాఠశాల మానివేసిన పిల్లలను పాఠశాలలో చేర్పించేలా చూడాలని, లింగ వివక్షత, బాల కార్మిక వ్యవస్థ ,బాల్యవివాహాలు వలన పిల్లలు విద్యకు దూరమవుతున్నారన్నారు. దీనిని అరికట్టుటకు మనం కృషి చేయాలి అన్నారు. 18 సంవత్సరములు నిండువరకు బాలికలకు వివాహం చేయకూడదని, పిల్లల చేత ఇంటి పనులు చేయించడం, పశువుల కాపరికిపంపడం, కూలి పనులకు పంపడం వంటివి నేరమని తల్లిదండ్రులుకు తెలియజేశారు. గ్రామంలోని పిల్లలందరిని పాఠశాలకువెళ్లేలా చూడాలని, డ్రాప్ అవుట్ పిల్లలను పాఠశాలలో చేర్పించేలా కృషి చేయాలని, కమిటీ సభ్యులను, తల్లిదండ్రులను, గ్రామంలో అందరూ సహకరించాలని కోరారు . బాలికలకు బాల్య వివాహాలు జరిగిన, పాఠశాలకు వెళ్లినప్పుడు ఏమైనా సమస్యలు వచ్చిన బాలల హెల్ప్ లైన్ 1098, పోలీసులు 100, వన్ నేషన్ వన్ నెంబర్ 112 కు ఫోన్ చేయవచ్చునున్నారు. ఈ కార్యక్రమంలో కమిటీ కన్వీనర్ బి. లక్ష్మి ,పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు పి. అరుణకుమారి, వెల్ఫేర్ అసిస్టెంట్ నరేష్ అంగన్వాడీ కార్యకర్తలు దేవిశ్రీ, రామాంజమ్మ, మరియమ్మ, సువార్తమ్మ ,ఎం ఎస్ కే విజయలక్ష్మి ,తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## మంత్రి నారా లోకేష్ ను కలిసిన మాత్రపు జెస్సీరాజ్ కుటుంబం

### స్కేటింగ్ క్రీడాకారిణి జెస్సీరాజ్ ను అభినందించిన మంత్రి అన్ని విధాల సహకారం అందిస్తామని భరోసా



మంగళగిరి, (శుభోదయం న్యూస్) : రాష్ట్రపతి ద్రౌపది ముర్ము చేతులమీదుగా ప్రధానమంత్రి రాష్ట్రీయ బాలపురస్కార్-2025 అవార్డు అందుకున్న గుంటూరు జిల్లా మంగళగిరికి చెందిన స్కేటింగ్ క్రీడాకారిణి మాత్రపు జెస్సీ రాజ్ కుటుంబంతో కలిసి విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ ను ఉండవల్లిలోని నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. స్కేటింగ్ లో అత్యుత్తమ ప్రతిభ కనబరచి బాలపురస్కార్ అవార్డు అందుకున్న జెస్సీరాజ్ ను ఈ సందర్భంగా మంత్రి అభినందించారు. భవిష్యత్ లో ఉన్నత శిఖరాలు అధిరోహించాలని ఆకాంక్షించారు. ప్రభుత్వం తరపున పూర్తి సహకారం అందిస్తామని భరోసా ఇచ్చారు.

## ఘనంగా మున్నంగి రత్నారెడ్డి జన్మదిన వేడుకలు..




చిలకలూరిపేట, పాలపర్తి శ్రీనివాసరావు (శుభోదయం న్యూస్) :టిడిపి నాయకులు మున్నంగి రత్నారెడ్డి జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి. శుక్రవారం పట్టణంలోని యన్ ఆర్ టి సెంటర్లోని గిరిజన సంఘం కార్యాలయంలో పలువురు ప్రజా సంఘాల నాయకులు నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ నిత్యం వార్డులోని ప్రజల సమస్యల పై తనదైన శైలిలో పరిష్కారం చేసి వారి హృదయాల్లో జరిగిన ముద్ర వేసుకున్న రత్నారెడ్డి ఇలాంటి పుట్టినరోజు వేడుకలు మరెన్నో జరుపుకోవాలని నాయకులు ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో బి. శ్రీను నాయక్,భూపని వెంకటేశ్వర్లు,పాలపర్తి శ్రీనివాసరావు, కొంద్రముట్ల నాగేశ్వరరావు, నేలం యేసు రాజు, జూపూడి రంజిత్, సుంకర ఆనంద్ బాబు, ప్రత్తిపాటి చిన్న, యం. వెంకటేష్ నాయక్, చుండూరి ఆనంద్ బాబు, పుట్టా వెంకట బుల్లోడు తోపాటు పలువురు నాయకులు పాల్గొన్నారు.

## ఎల్లారెడ్డి నియోజకవర్గ యూత్ అధ్యక్షుడు,సెక్రెటరీ లకు సన్మానం



కామారెడ్డి జిల్లా ప్రతినిధి (శుభోదయం న్యూస్ ):- లింగంపేట్ మండల అధ్యక్షుడు బుర్ర నారా గౌడ్ ఆధ్వర్యంలో యూత్ కాంగ్రెస్ ఎలక్షన్ లో గెలుపొందిన ఎల్లారెడ్డి నియోజకవర్గ యూత్ అధ్యక్షుడు సర్దార్ నాయక్, ఎల్లారెడ్డి నియోజకవర్గ యూత్ సెక్రెటరీ గా ఎన్నికైన రాజేశ్వర్ గౌడ్ లను ఘనంగా సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో లింగంపేట్ టౌన్ అధ్యక్షుడు ప్రసాద్ గౌడ్, లింగంపేట్ మండల యూత్ అధ్యక్షుడు రాజు, మండల సోషల్ మీడియా కోఆర్డినేటర్ నగేష్, నాయకులు కిరణ్, ప్రదీప్, హరిచంద్, వేణు గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా సంఘాలు, రాజకీయ పార్టీల ఆధ్వర్యంలో మహాత్మా సావిత్రిబాయి పూలే జయంతికి ఘన నివాళి



చిలకలూరిపేట, పాలపర్తి శ్రీనివాసరావు (శుభోదయం న్యూస్) :ఎన్డీయే ప్రభుత్వం ప్రతి ఏటా జనవరి 3న రాష్ట్రవ్యాప్తంగా మహిళా ఉపాధ్యాయ దినోత్సవం నిర్వహించాలని ఎన్డీయే ప్రభుత్వం నిర్ణయించిందని, సావిత్రిబాయి పూలే జయంతిని మహిళా ఉపాధ్యాయురాలు దినోత్సవంగా నిర్వహించనున్నట్లు పేర్కొంటూ ఉత్తర్వులు జారీ చేసిందని ఈ విషయం పై హర్ష వ్యక్తం తెలుపుతున్నామని ప్రజా సంఘాల నాయకులు, రాజకీయ పార్టీల నాయకులు పేర్కొన్నారు. శుక్రవారం పట్టణంలోని గడియార స్తంభం సెంటర్లో సావిత్రిబాయి పూలే విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. సావిత్రిబాయి పూలే జయంతిని అన్ని జిల్లాల్లో ఘనంగా జరిపించాలని జిల్లా కలెక్టర్లను ప్రభుత్వం ఆదేశించిందని ఈ సందర్భంగా నాయకులు గుర్తు చేశారు. సావిత్రిబాయి పూలే జయంతిని ఇప్పటికే జాతీయ మహిళా ఉపాధ్యాయ దినోత్సవంగా నిర్వహిస్తున్నమన్నారు.పలువురు నాయకులు మాట్లాడుతూ బడుగు, బలహీన వర్గాల ప్రజలకు విద్యను నేర్పించడం వలన స్వశక్తితో నిలబడగలుగుతారని చెప్పిన మాతృమూర్తిరాలు సావిత్రిబాయి పూలేని ఈ ఘనత ఆమెకే దక్కుతుందని కొనియాడారు. మహాత్మ జ్యోతిరావు పూలే ఆచరించిన బాటలోని ఆమె ముందుకు సాగిందని, అగ్రవర్ణాల దురహంకారాలకు తిప్పి కొట్టిన సంఘసంస్కర్తలని, అటువంటి మహనీయుల ఆశయాలను ముందుకు తీసుకెళ్లవలసిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్సి,ఎస్టీ, బి.సి,ముస్లిం మైనారిటీ సంఘాల నాయకులు, రాజకీయ పార్టీల నేతలు బి.శ్రీను నాయక్, భూపని వెంకటేశ్వర్లు, నేలంయేసు రాజు, వంజా ముత్తయ్య, సాతులూరి రవి, సాపా ఆదినారాయణ, తుర్లపాటి వెంకట నగేష్, కొంద్రముట్ల నాగేశ్వరరావు,ప్రత్తిపాటి చిన్న, పాల పాలపర్తి శ్రీనివాసరావు, చుండూరి ఆనంద్ బాబు, ఎం వెంకటేష్ నాయక్, పుట్టా వెంకట బుల్లోడు, కొర్నెపాటి నాగరాజు, బి. చిన్నా నాయక్, షేక్ సుభాని, కె.రామాంజనేయులు, జూపూడి రంజిత్,సుంకర ఆనంద్ బాబు, తోపాటు పలువురు నాయకులు పాల్గొన్నారు.

## సీఐ భీమా నాయక్, ఎస్ ఐ కిషోర్ బాబు లకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన అద్దంకి నాగరాజు




ప్రకాశం జిల్లా బ్యూరో - చంద్ర (శుభోదయం న్యూస్): కనిగిరి నియోజకవర్గం పామూరు సర్కిల్ ఇన్స్పెక్టర్ ఎం భీమా నాయక్, ఎస్ ఐ టి కిషోర్ బాబు లను మర్యాదపూర్వకంగా కలిసి, ఘనంగా సన్మానించి వారి ఫోటో లు అందజేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన అద్దంకి నాగరాజు. సిఐ ఎస్ఐ లకు శుభాకాంక్షలు తెలిపిన వారిలో పలువురు నాగరాజు మిత్రులు ఉన్నారు.



## సావిత్రి బాయి పూలే రాష్ట్ర స్థాయి ప్రతిభ పురస్కారాన్ని అందుకున్న గోలివాడ చంద్రకళ



రామగుండం మండలం రిపోర్టర్–తిరుపతి,(శుభోదయం న్యూస్): శుక్రవారం హైదరాబాద్ నగరంలోని రవీంద్రభారతి నందు శ్రీమతి సావిత్రి బాయి పూలే 194 వ జయంతి ఉత్సవాలు బీసీ మహిళా సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఘగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కాంగ్రెస్ పార్టీ పీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్, మంత్రి సీతక్క, తదితరులు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. సావిత్రీ బాయి పూలే చేఅఇన సేవలనుగుర్తించి రాష్ట్ర ప్రభుత్వం సావిత్రి బాయి పూలే జయంతి రోజును మహిళా ఉపాధ్యాయ దినోత్సవం గా తెలంగాణ రాష్ట్ర ప్రప్రభుత్వం అధికారికంగా నిర్వహిస్తున్నామని అన్నారు. అనంతరం సావిత్రి బాయి పూలే రాష్ట్ర స్థాయి ప్రతిభా పురస్కారాలను అందజేశారు. ప్రతిభ పురస్కారాల కమిటీ చైర్మన్ మణి మంజరి చేతుల మీదుగా మహిళలకు అవార్డులను అందజేశారు. ఈ సందర్భంగా గత 25 సంవత్సరాలుగా కార్మిక క్షేత్రమైన రామగుండం నియోజకవర్గంలో మహిళా సాధికారత, మహిళ అభ్యుదయం కోసం కృషి చేస్తున్న గోలివాడ చంద్రకళను ప్రత్యేకంగా అభినందించి, చంద్రకళ చేసిన సేవలను కొనియాడారు. అనంతరం శాలువాతో సత్కరించి, మెమొంటోను అందజేశారు.

## ఘనంగా సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలు



టేక్మాల్, మండలం రిపోర్టర్ కృష్ణ (శుభోదయం న్యూస్):టేక్మాల్ మండల పరిధిలోని బొడ్మట్ పల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సావిత్రిబాయి పూలే జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ,మండల విద్యాధికారి సుజాత మాట్లాడుతూ తొలి మహిళ ఉపాధ్యాయురాలు సావిత్రిబాయి పూలే గొప్ప సంఘసంస్కర్త కవి రచయిత్రి మహిళా సమాజం కోసం అహర్నిశలు కృషి చేసినటువంటి మాతృమూర్తి సావిత్రిబాయి పూలే చిన్నతనం నుండి ఎన్నో అవమానాలు తలవంపులు ఎదుర్కొనీ మహిళలు మగవారితో సమానంగా చదువు నేర్చుకోవాలనే దృఢ సంకల్పంతో ముందుకు సాగారు ఈరోజు మహిళలందరం విద్యా,వైద్యం రాజకీయ రంగంలో ఉన్నామంటే దానికి కారణం సావిత్రిబాయి పూలే అని వారు కొనియాడారు.విద్యార్థులు ఆటలు ,నాటకాలతో అందరినీ ఆకట్టుకున్నాయి. అనంతరం సావిత్రి బాయి పూలే పుట్టినరోజు సందర్భంగా మహిళా ఉపాధ్యాయులకు శాలువ పూల దండతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో అమ్మ ఆదర్శ పాఠశాల చైర్మన్ కోటంగారి యాదమ్మ, ఇంచార్జ్ హెచ్ఎం స్వప్న , గ్రామ పెద్దలు అంజయ్య ,రవి శంకర్, ఉపాద్యాయులు కృష్ణ,అశోక్,దశరథ్,లత, విద్యార్థులు పాల్గొన్నారు.

## ప్రజలకు ప్రభుత్వానికి వారధి స్వతంత్ర న్యూస్ ఛానల్ నూతన సంవత్సర క్యాలెండర్ ను ఆవిష్కరించిన కార్పొరేటర్ ముద్దం



తెలంగాణ స్టేట్ బ్యూరో, దొమ్మాటి శివ కుమార్, (శుభోదయం న్యూస్ )జనవరి 03: ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారధిగా పనిచేస్తున్న స్వతంత్ర నేషనల్ ఛానల్ ప్రచురించిన నూతన సంవత్సరం 2025 క్యాలెండర్ ను, ఓల్డ్ బోయిన్ పల్లి డివిజన్ కార్పొరేటర్ ముద్దం నరసింహ యాదవ్ చేతుల మీదుగా ఆవిష్కరించడం జరిగింది. ఈ సందర్భంగా ముధం నరసింహ యాదవ్ మాట్లాడుతూ... ప్రజలకు ప్రభుత్వానికి మధ్య వారధిగా పనిచేస్తూ, ప్రజా సమస్యలను పరిష్కరించడంలో స్వతంత్ర న్యూస్ ఛానల్ నిష్పక్షపాతంగా ముందుకు వెళుతుందని, ఛానల్ యజమాన్యానికి, సిబ్బందికి, విలేకరులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జర్నలిస్ట్ లు మీసాల ఎల్లేష్, బాబురావు, బిఆర్ఎస్ పార్టీ 119 డివిజన్ ఎస్సీ సెల్ అధ్యక్షుడు బుర్రి యాదగిరి, స్థానిక బిఆర్ఎస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే అనిల్ కుమార్ రెడ్డికి శుభాకాంక్షలు తెలిపిన వాకిటి అనంతరెడ్డి



వలిగొండ, మండల రిపోర్టర్ వెంకట్ రెడ్డి (శుభోదయం న్యూస్): యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డికి కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు వాకిటి అనంతరెడ్డి శుక్రవారం నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు,అలాగే ఎమ్మెల్యే అనిల్ కుమార్ రెడ్డిని శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వాకిటి అనంతరెడ్డి మాట్లాడుతూ 2025 నూతన సంవత్సరంలో ఎమ్మెల్యే అనిల్ కుమార్ రెడ్డి భువనగిరి నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకు వెళ్లాలని,జిల్లాలోనే భువనగిరి నియోజకవర్గం అభివృద్ధిలో ముందుండాలని ఆకాంక్షించారు.

## క్రికెట్ క్రీడోత్సవాలను ప్రారంభించిన ఎమ్మెల్యే మందుల సామేల్



మోత్కూర్, మండల రిపోర్టర్ – పబ్బు ప్రవీణ్ (శుభోదయం న్యూస్): యాదాద్రి భువనగిరి జిల్లా మోత్కూర్ మున్సిపల్ కేంద్రంలో బుజలాపురంలో శుక్రవారం ఉమ్మడి నల్గొండ జిల్లా క్రికెట్ క్రీడోత్సవాలను తుంగతుర్తి ఎమ్మెల్యే మందల సామేల్, ప్రారంభించారు. అనంతరం కాంగ్రెస్ జిల్లా నాయకులు గుర్రం లక్ష్మీనరసింహారెడ్డి బాలు వేయగా ఎమ్మెల్యే సామేల్, బ్యాట్ తో క్రికెట్ ఆడారు క్రీడాకారులకు ఉత్సాహాన్ని నింపారు. ఈ కార్యక్రమంలో ఏపీ ఐ డి సి మాజీ డైరెక్టర్ కంచర్ల యాదిరెడ్డి, సింగిల్ విండో చైర్మన్ పేలపూడి వెంకటేశ్వర్లు, కాంగ్రెస్ జిల్లా నాయకులు పైళ్ల సోమిరెడ్డి, గుర్రం లక్ష్మీనరసింహారెడ్డి, మండల అధ్యక్షుడు వంగల సత్యనారాయణ, కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## 26వ డివిజన్ కు కార్పొరేటర్ ఉన్నాడా? డివిజన్లో అభివృద్ధి పనులన్నీ ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్న చందంగా ఉన్నాయి సిపిఐ నగర కార్యదర్శి కామ్రేడ్ కే.కనకరాజ్





రామగుండం మండలం రిపోర్టర్–తిరుపతి, (శుభోదయం న్యూస్) రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 26వ డివిజన్ అభివృద్ధికి నోచుకోకుండా ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్న చందంగా ఉందని పేరుకే పెద్ద ప్రాంతం అభివృద్ధి మాత్రం శూన్యంగా ఉందని మార్కండేయ కాలనీలోని సిద్ధి వినాయక వీధి నూతన రోడ్డు కోసం పాత రోడ్డున తవ్వి ఆరు సంవత్సరాలు కావస్తున్న ఇంతవరకు రోడ్డు నిర్మించకపోవడం వలన ప్రజలు నడవలేక నరకయాతన పడుతున్నారు. వాహనదారులు నిత్యం పడిపోతూ గాయాల పాలవుతున్నారు.పన్నుల వసూలు మీద ఉన్న శ్రద్ధ అభివృద్ధి పనులపై లేదని సిపిఐ నగర కార్యదర్శి కామ్రేడ్ కే కనకరాజ్ విమర్శించారు. శుక్రవారం స్థానిక 26వ డివిజన్ లోని మార్కండేయ కాలనీ సిద్ధి వినాయక వీధిలో రోడ్డును పరిశీలించిన అనంతరం డివిజన్ ప్రజలతో కలిసి మాట్లాడుతూ 26వ డివిజన్ కు కార్పొరేటర్ ఉన్నాడని అని ప్రశ్నించారు.గెలిచినప్పటి నుండి ఇప్పటివరకు డివిజన్ లో ఏ ఒక్క పనిని కూడా చేపట్టలేదని దానికి నిదర్శనమే సిద్ధి వినాయక వీధి అని అన్నారు.మార్కండేయ కాలనీలో దాదాపు అన్ని వీధుల్లో రోడ్ల పరిస్థితి ఇలాగే దాపురించాయని వర్షాకాలమైతే ప్రజల అవస్థలు వర్ణనాతీతమని.అయినప్పటికినీ మున్సిపల్ అధికారులు కానీ, ఎన్నికైన ప్రజాప్రతినిధులు గాని పట్టించుకున్న పాపాన పోలేదని విమర్శించారు.లక్ష్మీ నగర్ తర్వాత అత్యధికంగా పన్నుల రూపకంగా 26వ డివిజన్ ప్రజలు లక్షలాది రూపాయలు చెల్లిస్తున్నారని,ప్రజలు చెల్లించిన పన్నులతో డివిజన్ లోని అభివృద్ధి పనులు చేపట్టకుండా ఇతర పనులకు కేటాయించి వాడుకోవడం విడ్డూరంగా ఉందని ఆయన అన్నారు .రామగుండం మున్సిపాలిటీకి కమిషనర్ గా వచ్చిన జిల్లా అదనపు కలెక్టర్ అరుణశ్రీ మేడంగారు తక్షణం స్పందించి డివిజన్ లో పర్యటించాలని,అనేక సమస్యలతోసతమతమవుతున్న ప్రజల ఇబ్బందులను నివారించాలని ఈ సందర్భంగా కమిషనర్ గారిని కోరారు.ఈ కార్యక్రమంలో సిపిఐ మహిళా నాయకురాలు మడి కొండ,ఓదేమ్మ,రేణుక,నర్మద, బస్తిపెద్దలుకిషోర్,రమేష్,కమలాకర్,శ్రీధరాచారీ,రాధ,మల్లయ్య, పోషం తదితరులు పాల్గొన్నారు.

## మండల స్థాయి ఉపన్యాస పోటీల్లో బూంపల్లి విద్యార్థిని నిహారిక ప్రతమ స్థానం



కామారెడ్డి జిల్లా ప్రతినిది (శుభోదయం న్యూస్ ):- సదాశివనగర్ మండల స్థాయి ఉపన్యాస పోటీల్లో భూంపల్లి ఉన్నత పాఠశాల విద్యార్థి గాండ్ల నిహారిక ప్రథమ స్థానం సాధించడంతో గాండ్ల లక్ష్మీ రాములు రెండో కుమార్తె అయిన నిహారిక మండల స్థాయిలో ఉపన్యాస పోటీలో గెలుపొందడం భూంపల్లి గ్రామస్తులు నిహారిక ను మరియు వారి తల్లిదండ్రులను అభినందిస్తున్నారు.కామారెడ్డి జిల్లా సదాశివ నగర్ మండల కేంద్రంలో జరిగిన మండల స్థాయి ఉపన్యాస పోటీలో భూంపల్లి ఉన్నత పాఠశాల విద్యార్థి గాండ్ల నిహారిక ప్రతమస్థనం సాధించడం తో కామారెడ్డి జిల్లా విద్యాధికారి రాజు అభిందించడం జరిగింది.అలాగే జిల్లా స్థాయిలో జరిగే పోటీలో కూడా విజేత గ నిలవాలని కోరడం జరిగింది. గాండ్ల లక్ష్మి రాములు రెండో కుమార్తె అయిన గాండ్ల నిహారిక మండల స్థాయి ఉపన్యాస పోటీల్లో భూంపల్లి ఉన్నత పాఠశాల విద్యార్థి గాండ్ల నిహారిక మండల స్థాయిలో గెలవడంతో భూంపల్లి గ్రామస్తులు గాండ్ల నిహారికను మరియు వారి తల్లిదండ్రులను అభినందిస్తున్నారు.ఈ కార్యక్రమం లో మండల విద్యాధికారి యోసేఫ్, ఏఎంఓ వేణు శర్మ, ఎం ఎన్ ఓ దామోదర్ రెడ్డి, భూంపల్లి ఇంగ్లీష్ టీచర్ శ్రీనివాస్ యాదవ్ మరియు మండలం లోని వివిధ పాఠశాలల ఆంగ్ల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## గౌడ హక్కుల పోరాట సమితి అధ్యక్షుడి గా ప్రవీణ్ గౌడ్?





పాపన్నపేట, మండల రిపోర్టర్ రవి, శుభోదయం న్యూస్: గౌడజన హక్కుల పోరాట సమితి మండల అధ్యక్షులుగా పాపన్నపేటకు చెందిన క్యాసగల్ల ప్రవీణ్ గౌడ్,ఉపాధ్యక్షులుగా కుర్తివాడ ప్రసాద్ గౌడ్?,ప్రధాన కార్యదర్శిగా మహేష్ గౌడ్ ఎకగ్రీవ్రంగా ఎన్నికైయ్యారు.ఆసంఘం రాష్ట్ర అధ్యక్షులు యెలికట్టె విజయ్ కుమార్ గౌడ్,ప్రధాన కార్యదర్శి చంద్రం దుర్గాగౌడ్ సమక్షంలో శుక్రవారం పాపన్నపేట మండల గౌడజన హక్కుల పోరాట సమితి నూతన కమిటిని నియమించారు.మండల వర్కింగ్ ప్రెసిడెంట్ గా మల్లంపేట మచ్చేంధర్ గౌడ్,కార్యదర్శి సాయిబాబా గౌడ్,కోశాధికారి దున్న సాయిప్రశాంత్ గౌడ్ నియమకం అయ్యారు.ఈసందర్భంగా రాష్ట్ర అధ్యక్షులు,ప్రధాన కార్యదర్శులకు సంఘము సభ్యులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## సమాజం కోసం..సావిత్రి బాయి పూలే సేవలు





పాపన్నపేట, మండల రిపోర్టర్ రవి,(శుభోదయం న్యూస్):స్త్రీలు బయటకు వెళ్లాలంటే పరదా వేసుకోవాలని శాసించిన సమాజాన్ని చీల్చి సమస్త భారత మహిళా లోకానికి స్వేచ్ఛ,స్వాతంత్రాలను ప్రసావించిన,ధైర్యశాలి సావిత్రి బాయి పూలే అని శ్రీవిద్య పాఠశాల ప్రిన్సిపాల్ రవీందర్ గుప్తా అన్నారు.శుక్రవారం మండల కేంద్రమైన పాపన్నపేటలోని శ్రీవిద్య పాఠశాలలో ఆమె 194 వ జయంతి వేడుకలు ఘనంగా జరుపుకున్నారు .ఆమె చిత్రపటానికి పూలమాలవేసి ఉపాధ్యాయులు విద్యార్థులు నివాళు లర్పించారు.అ నంతరం ఆమె సేవలను కొనియాడారు. ఈసందర్భంగా పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## నీటిలో మునిగి మహిల మృతి:



కామారెడ్డి జిల్లా ప్రతినిధి (శుభోదయం న్యూస్):- ఎల్లారెడ్డి మండలం జా న్కంపల్లి కుర్దు తండాకు చెందిన మెగావత్ అన్సీ తేది 2వ తారీకు నాడు మధ్యాహ్నం 3 గంటలకు తన యొక్క ఆవులను మేపడానికి తన గ్రామ శివారులోకి వెళ్లి తిరిగి ఇంటికి రాలేదు. ఈ విషయమై అన్సి భర్త అయిన వసురాం ఆమె కోసం వెతకగా తన ఆచూకీ ఎక్కడ దొరకలేదు. దీంతో ఉదయం 6 గంటలకు గ్రామ శివారులో గల రామసముద్రం చెరువులో అన్సి శవం తేలి కనబడినది. తన భార్య చెరువులో నీరు త్రాగడానికి వెళ్లిన అవులను తోలే క్రమంలో ప్రమాదవశాత్తు చెరువులో పడి ఈత రాక మునిగి చనిపోయినది. అని ఆమె భర్త ఐన వాసురాం (వ(సం)ఎల్లారెడ్డి పోలీస్ స్టేషన్ నందు ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని పోలీసులు తెలిపినారు.

## సావిత్రి భాయి పూలే 194వ జయంతిని నిర్వహించిన.. తెలంగాణ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు మేకపోతుల నరేంద్ర గౌడ్




తెలంగాణ స్టేట్ బ్యూరో, దొమ్మాటి శివకుమార్,( శుభోదయం న్యూస్):రోదమేస్త్రీ కాలనీ, కుత్బుల్లాపూర్ ,భారతదేశపు మొట్టమొదటి మహిళ ఉపాధ్యాయురాలు క్రాంతి జ్యోతి మాతా సావిత్రి భాయి పూలే 194 వ జయంతి కార్యక్రమం ఘనంగా నిర్వహించారు.మేకపోతుల నరేందర్ గౌడ్ తెలంగాణ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు, కుత్బుల్లాపూర్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కొలను హనుమంతరెడ్డి సీనియర్ కాంగ్రెస్ నాయకులు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు.కుత్బల్లపూర్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కొలను హనుమంతు రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ పార్లమెంటరీ పక్షనేత చీఫ్ రాహుల్ గాంధీ గారు బీసీ ల అభ్యున్నతి కొరకు పాటుపడుతున్నారని బీసీ అభివృద్దే కాంగ్రెస్ పార్టీ రాహుల్ గాంధీ, రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి లకు ముఖ్యమని తెలిపారు. బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు మేకపోతుల నరేందర్ గౌడ్ మాట్లాడుతూ మహిళ,బీసీ, బడుగు బలహీన వర్గాలకు ఆశాజ్యోతి పూలే దంపతుల అని వారిసేవలను కొనియడారు. అదేవిధంగా మహాత్మా జ్యోతిరావు పూలే సావిత్రి భాయి పూలే దంపతులకు భారత దేశ అత్యున్నత పురస్కారం భారతారత్న బిరుదును ఇవ్వాలని ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ ప్రభుత్వన్నీ డిమాండ్ చేశారు.తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు సావిత్రి భాయి పూలే గారి194వ జయంతి కార్యక్రమం ను పురస్కరించుకుని సావిత్రి భాయి పూలే జయంతిని మహిళ ఉపాధ్యాయ దినోత్సవం గా ప్రకటిచడం హర్షణీయం అని నరేందర్ గౌడ్ హర్షం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమనిర్వాహకులు,తెలంగాణ బీసీ యువజన సంఘం మేడ్చల్ అధ్యక్షులు పులియ గారి అంబాదాస్ ముదిరాజ్,మేడ్చల్ జిల్లా మహిళ సంఘం ఉపాధ్యక్షురాలు పులయగారి సరితా ముదిరాజ్,కొండపల్లి రజిత పటేల్ తెలంగాణ బీసీ మహిళ సంక్షేమ సంఘం ప్రధాన కార్యదర్శి, ధనలక్ష్మి తెలంగాణ బీసీ మహిళ సంఘం ఉపాధ్యక్షురాలు, ఉట్ల అశ్విని, కుమారి,సామల వెంకటేష్ మేడ్చల్ జిల్లా బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు,ఎస్. కె, అన్వర్ బాషా దూదేకుల,సత్యం, చాపర్తి కుమార్ గాడ్గే, కాంగ్రెస్ నేతలు జేమ్స్, శ్రవణ్, అమీర్ లు,గిరగాని భిక్షపతి గౌడ్, ఎర్ర శ్రీహరి గౌడ్ పలువురు నేతలు ప్రముఖులు హాజరయ్యారు ఘనంగా నివాళులు అర్పించారు.

## మౌలాన్ ఖేడ్ అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలు





కామారెడ్డి జిల్లా ప్రతినిధి (శుభోదయం న్యూస్):- భారతదేశంలో మహిళల చైతన్యానికి ఆదర్శురాలు, చదువుల తల్లి, సావిత్రిబాయి పూలే ప్రముఖ సంఘ సేవకురాలు. దేశంలో తొలి మహిళా ఉపాధ్యాయురాలు అయిన చదువుల తల్లి సావిత్రి బాయి పూలే అని వారి ని ఆదర్శంగా తీసుకోవాలని అతిథిగా వచ్చిన వారు మాట్లాడారు. అంతే కాక సావిత్రి బాయి పూలే జయంతి సందర్భంగా పాఠశాలలో గల ఉపాధ్యాయినులు ఆయన మంజుల మేడం, హేమలత(ఆయా) లను సన్మానించారు.బబ్లు మాట్లాడుతూ ఇన్నిరోజులకు ఈ దేశ మొట్ట మొదటి మహిళ ఉపాధ్యాయురాలుగా గుర్తించి రాష్ట్ర ప్రభుత్వం "మహిళా ఉపాధ్యాయ దినోత్సవం"గా ఆ తల్లి జయంతి ని అధికారికంగా ప్రకటించడం చాలా సంతోషం గా ఉంది. అని రాష్ట్ర ప్రభుత్వం సీఎం రేవంత్ రెడ్డి కి కృతజ్ఞతలు తెలిపారు. తొలుతగా సావిత్రిబాయి పూలే గారి చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించారు. పిల్లలకు పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఎచ్ఎం బేల సార్, సాయి కిరణ్, అంబెడ్కర్ యువజన సంఘ ఎల్లారెడ్డి మండల ప్రధాన కార్యదర్శి కుసులకంటి సాయిలు,చంద్రశేఖర్,సాయి ప్రకాష్,రాజు,హన్మాండ్లు, తదితరులు పాల్గొన్నారు.

## వ్యక్తిగత మరియు వృత్తిపరమైన వృద్ధికి నిబద్ధత ఎంతో అవసరం : శ్రీ మూర్తి పోలోవరపు



హైదరాబాద్, (శుభోదయం న్యూస్): సిబిఐటిలో ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ విభాగం ఈ రోజు కళాశాల క్యాంపస్‌లో ఐఈఈఈ స్టూడెంట్ బ్రాంచ్ ధ్వారా మన సమాజంపైన సాంకేతికత యూక ప్రభావాలపై స్టూడెంట్ చాప్టర్ ని ప్రారంభి ప్రారంభిచనట్టు కళాశాల పి అర్ ఓ తెలిపారు. ప్రారంభోత్సవ కార్యక్రమానికి ఐఈఈఈ ఎస్ఐటీ అధ్యక్షుడు శ్రీ మూర్తి పోలోవరపు, ఐఈఈఈ ఎస్ఎస్ఐటీ ఉపాధ్యక్షురాలు (సభ్యత్వం) డాక్టర్ రమలత మరిముత్తు విచ్చేశారని చాప్టర్ కన్వీనర్, ఐటీ విభాగం అధిపతి డాక్టర్ ఎం. వేణు గోపాలాచారి తెలిపారు. ఈ సందర్భంగా శ్రీ మూర్తి పోలోవరపు ప్రసంగిస్తూ పోటీ ప్రపంచంలో నైపుణ్యానికి ప్రాధాన్యత ఉందన్నారు. కొత్త నైపుణ్యాలను పొందడం వల్ల సమర్థత, ఉత్పాదకత మరియు సమస్య–పరిష్కార సామర్థ్యాలను మెరుగుపరచడం ద్వారా ప్రస్తుత పాత్రలో మెరుగ్గా పని చేయడంలో సహాయపడుతుంది. నిరంతర అభ్యాసం యొక్క మనస్తత్వం వ్యక్తిగత అభివృద్ధి మరియు అనుకూలతను పెంపొందిస్తుంది, అభివృద్ధి చెందుతున్న టెక్నాలజీల గురించి డాక్టర్ రమలత చెప్పారు. ఈ సాంకేతికతలు ఆర్థిక వృద్ధికి తోడ్పడతాయి. ప్రక్రియలను క్రమబద్ధీకరిస్తుంది మరియు ఖర్చులను తగ్గిస్తుంది. కనెక్టివిటీ, ప్రాప్యత మరియు జీవన నాణ్యతను మెరుగుపరుస్తుంది. మరియు స్థిరమైన పద్ధతులు మరియు పునరుత్పాదక ఇంధన పరిష్కారాలను ప్రోత్సహిస్తుంది. సీబీఐటీ ప్రిన్సిపల్ ప్రొఫెసర్ సీవీ నరసింహులు మాట్లాడుతూ నైపుణ్యం పెంపుదల, వ్యక్తిగత అభివృద్ధిలో టెక్నికల్ క్లబ్‌లు గణనీయ పాత్ర పోషిస్తాయని అన్నారు. ఈ అధ్యాయం యొక్క ఫ్యాకల్టీ కోఆర్డినేటర్లు డాక్టర్ జి. సాగర్, డాక్టర్ వి. ప్రశాంతి, పి కిరణ్మయి మరియు విద్యార్థి కోఆర్డినేటర్లు ఎన్. పునీత్ శర్మ, వై. సాయి శ్రీష మరియు జె. దిశ కూడా పాల్గొన్న వారందరికీ కృతజ్ఞతలు తెలిపారు.

## విద్యార్థులకు సంఘీభావం ప్రకటించిన రాహుల్ గాంధీ



న్యూఢిల్లీ : బీహార్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ (బిపిఎస్‌సి) అభ్యర్థుల నిరసనకు కాంగ్రెస్ ఎంపి, లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ శుక్రవారం సంఘీభావం ప్రకటించారు. విద్యార్థుల హక్కుల కోసం జరిగే పోరాటంలో వారికి అండగా ఉంటామని అన్నారు. "ప్రభుత్వ నియామకాల్లో వైఫల్యం పెద్ద అన్యాయం. మొదటి రిక్రూట్‌మెంట్ ప్రకటించలేదు. రిక్రూట్‌మెంట్ ప్రకటించినా సకాలంలో పరీక్షలు నిర్వహించడం లేదు. ఒకవేళ పరీక్షలు నిర్వహించినా ప్రశ్నాపత్రాలు లీకవుతున్నాయి. న్యాయం కోరిన యువత గొంతుకను నిర్దాక్షిణ్యంగా అణచివేస్తున్నారు" అని రాహుల్ సోషల్‌మీడియా ఎక్స్‌లో పేర్కొన్నారు. మధ్యప్రదేశ్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ పరీక్షల్లో అవతవకలకు వ్యతిరేకంగా నిరసన తెలిపిన ఇద్దరు విద్యార్థులను అరెస్ట్ చేశారని అన్నారు. డిసెంబర్ 13న నిర్వహించిన బిపిఎస్‌సి పరీక్షా పేపర్ లీకైందని, పరీక్షను మళ్లీ నిర్వహించాలని విద్యార్థులు గత కొన్ని రోజులుగా ఆందోళన చేపడుతున్న సంగతి తెలిసిందే. విద్యార్థులకు మద్దతుగా శుక్రవారం తెల్లవారుజామున పూర్నియా ఎంపి పప్పుయాదవ్ మద్దతుదారులు సచివాలయ్ హాల్ట్ రైల్వే స్టేషన్‌లో రైల్ రోకో చేపట్టారు. రైల్‌రోకోను పోలీసులు అడ్డుకున్నారు.

## మహిళా సాధికారతలో సావిత్రీబాయి పూలే మార్గదర్శి



న్యూఢిల్లీ : మహిళా సాధికారతలో సావిత్రీబాయి పూలే మార్గదర్శి అని ప్రధాని మోడీ పేర్కొన్నారు. శుక్రవారం సావిత్రీబాయి పూలే జయంతి సందర్భంగా ఆమెకు ప్రధాని నివాళు లర్పించారు. ఆమె విద్య, సామాజిక సంస్కరణల రంగంలో అగ్రగామి, మహిళా సాధికారతలో మార్గదర్శి అని ఎక్స్‌లో పేర్కొన్నారు. ప్రజలకు మెరుగైన జీవన ప్రమాణాలను అందించడంలో మాకు ఆమె స్ఫూర్తిగా నిలుస్తారని అన్నారు. 1831లో మహారాష్ట్రలో జన్మించిన ఆమె సంఘసంస్కర్త జ్యోతీరావు పూలేను వివాహం చేసుకున్న తర్వాత మహిళల కోసం ప్రత్యేకంగా పాఠశాలను ప్రారంభించారు. మహిళలకు విద్యను అందించడంలో విశేష కృషి చేశారు. భారతదేశపు మొదటి మహిళా ఉపాధ్యాయురాలిగా నిలిచారు.

## అర్జున అవార్డుకు ఎంపికైన అథ్లెట్స్‌కు అభినందనలు




అమరావతి : అర్జున అవార్డుకు ఎంపికైన విశాఖపట్నంకు చెందిన జ్యోతి యర్రాజి, వరంగల్ జిల్లాకు చెందిన పారా అథ్లెట్ జీవాంజి దీప్తి కి సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు అభినందలు తెలిపారు. దీనికి సంబంధించి శుక్రవారం ఓ ప్రకటనను విడుదల చేశారు. మహిళలపై వివక్షతకు వ్యతిరేకంగా పోరాడిన ధీర వనిత మను భాకర్ కు ఖేల్ రత్న అవార్డు రావడం సముచితం అని అన్నారు. క్రీడా రంగంలో జాతీయ అవార్డులు సాధించిన చెస్ ఛాంపియన్ గూకేష్ తో సహా అందరికీ వి.శ్రీనివాసరావు అభినందనలు తెలిపారు.

## 200 విమానాలు, రైలు సర్వీసులు ఆలస్యం



న్యూఢిల్లీ : ఉత్తర భారతదేశంలోని వివిధ ప్రాంతాలను దట్టపొగమంచు కమ్మేసింది. పలు ప్రాంతాల్లో ఉష్ణోగ్రతలు కనిష్టస్థాయికి పడిపోయాయి. విజిబిలిటీ (దృశ్యమాన్యత) సున్నాకి తగ్గడంతో రైలు, విమాన సర్వీసులపై తీవ్ర ప్రభావం పడింది. 200 విమానాలు ఆలస్యంగా నడుస్తున్నట్లు ఇందిరాగాంధీ అంతర్జాతీయ విమానాశ్రయం ప్రకటించింది. ఢిల్లీ, లక్నో, బెంగళూరు,. అమృతసర్, గౌహతి మీదుగా దట్టమైన పొగమంచు కొనసాగుతోందని, దీంతో పలు విమానాలు ప్రభావితమైనట్లు స్పైస్‌జెట్, ఇండిగో, ఎయిర్ ఇండియా ప్రకటించాయి. ఢిల్లీ నుండి వెళ్లే సుమారు 24 రైళ్లు ఆలస్యమైనట్లు రైల్వే శాఖ ప్రకటించింది. అయోధ్య ఎక్స్‌ప్రెస్, గోరఖ్‌ధామ్, బీహార్ క్రాంతి ఎక్స్‌ప్రెస్, శ్రమశక్తి ఎక్స్‌ప్రెస్‌లు ఆలస్యంగా నడుస్తున్నాయి. భారత వాతావరణ శాఖ (ఐఎండి) విడుదల చేసిన 24 గంటల నివేదిక ప్రకారం.. ఢిల్లీలో గరిష్ట ఉష్ణోగ్రత 16 డిగ్రీల సెల్సియస్ కాగా సాధారణం కంటే మూడు డిగ్రీలు తక్కువగా ఉంది. కనిష్ట ఉష్ణోగ్రత 7.6 డిగ్రీల సెల్సియస్‌గా నమోదైంది. వారం రోజుల పాటు ఇదే వాతావరణం ఉంటుందని ఐఎండి అంచనా వేసింది. శుక్రవారం ఉదయం ఢిల్లీలో ఉష్ణోగ్రత 9.6 డిగ్రీల సెల్సియస్‌గా ఉంది.

## ఉత్తరాది రాష్ట్రాలపై చలి పంజా..



న్యూఢిల్లీ : ఉత్తరాది రాష్ట్రాలపై చలి పంజా విసురుతోంది. పలుచోట్ల కనిష్ట స్థాయిలో ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి. దట్టమైన పొగ మంచు కారణంగా కారణంగా విమానాలు, రైళ్ల రాకపోకలకు అంతరాయం కలుగుతోంది. మరోవైపు.. ఢిల్లీ సహా పలు ఉత్తరాది రాష్ట్రాల్లో వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ వెల్లడించింది. ఉత్తరాదిన పలు ప్రాంతాల్లో దట్టమైన పొగమంచు కమ్ముకుంది. ఉష్ణోగ్రతలు పడిపోవడంతో ప్రజలు చలికి వణికిపోతున్నారు. ఢిల్లీలో కనిష్టంగా 7.6 డిగ్రీల సెల్సియస్ నమోదు కాగా.. గరిష్టంగా 16 డిగ్రీల సెల్సియస్ ఉష్ణోగ్రత రికార్డయ్యింది. ఢిల్లీలో జనవరి 8 వరకు పొగమంచు కమ్ముకునే అవకాశం ఉందని, జనవరి 6న తేలికపాటి వర్షం కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ తెలిపింది. దట్టమైన పొగమంచు కారణంగా విమానాలు, రైళ్ల రాకపోకలకు తీవ్ర అంతరాయం కలుగుతోంది. ఢిల్లీ నుంచి బయలుదేరే విమానాలు ఆలస్యంగా నడుస్తున్నాయి. అలాగే, ఢిల్లీ నుంచి వెళ్లే, అక్కడి వచ్చే రైలు కూడా ఆలస్యంగా నడుస్తున్నాయి. మరికొన్ని రైలు సర్వీసులను రద్దు చేసినట్టు కూడా అధికారులు తెలిపారు. మరోవైపు తెలుగు రాష్ట్రాల్లో కూడా చలి తీవ్రత పెరిగింది. ఏపీలోని ఏజెన్సీ ప్రాంతాల్లో కనిష్ట ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. ఏజెన్సీ ప్రాంతాల్లో 10 డిగ్రీల కంటే తక్కువ ఉష్ణోగ్రత నమోదైంది. కొన్ని ప్రాంతాల్లో దట్టమైన పొగ మంచు కారణంగా చలి తీవ్రత పెరిగింది. ఇదిలా ఉండగా %% తెలంగాణలో కూడా చలి తీవ్రత ఎక్కువైంది. హైదరాబాద్ సహా పలు ప్రాంతాల్లో ఉష్ణోగ్రతలు పడిపోయి చలి దెబ్బకు ప్రజలు వణికిపోతున్నారు.

# రష్యా గ్యాస్ రవాణా నిలిపివేత!



మరి కొద్ది వారాల్లో ఉక్రెయిన్-రష్యా సంక్షోభం నాలుగో ఏడాదిలోకి ప్రవేశించనుంది. ఒప్పంద గడువు ముగియటంతో తూర్పు ఐరోపా దేశాలకు సరఫరా అవుతున్న రష్యా సహజవాయువును తమ భూభాగంలోని పైప్‌లైన్ నుంచి జనవరి ఒకటి నుంచి నిలిపివేస్తున్నట్లు ఉక్రెయిన్ ప్రకటించింది. ఒప్పంద పునరుద్దరణ సంప్రదింపులకు ససేమిరా అంది. ఈ నిర్ణయాన్ని చారిత్రాత్మకమైనదిగా వర్ణించింది. ఈ చర్య ద్వారా రష్యాను ఆర్థికంగా దెబ్బతీసి పోరు నిలిపివేసేందుకు ఒత్తిడికి పూనుకున్న ట్లు స్పష్టంగా కనిపిస్తోంది. అయితే ఇప్పటికే అనేక ఐరోపా దేశాలు ఆంక్షల అమల్లో భాగంగా రష్యా నుంచి గ్యాస్ కొనుగోళ్లు నిలిపివేసిన సంగతి తెలిసిందే. చట్టపరంగా లేదా సాంకేతికంగా చేయగలిగిందేమీ లేదని రష్యా పేర్కొన్నది ఈ పరిణామంతో ఇప్పటికే గణనీయంగా పడిపోయిన ఎగుమతులు మరింతగా తగ్గను న్నాయి. దీనివలన రష్యాకు జరిగే నష్టం కంటే గ్యాస్ దిగుమతి చేసుకొనే దేశాల మీద ఆర్థిక భారం పడనుందని విశ్లేషణలు వెలు వడ్డాయి. మూడేండ్లుగా పశ్చిమ దేశాలు అమలు జరుపుతున్న ఆంక్షల వలన తనదైన తీరులో పుతిన్ పరిస్థితికి తగినట్లుగా కొత్త మార్కెట్లను వెతుకుతున్నాడు. ఈ పైప్‌లైన్ ద్వారా రష్యాకు ఏటా ఐదు బిలియన్ డాలర్లు, ఉక్రెయిన్‌కు ఒక బిలియన్ డాలర్ల ఆదాయం వచ్చేది. టర్కీ ద్వారా మరో పైప్ లైన్ ద్వారా సరఫరా అవుతున్న రష్యన్ గ్యాస్‌కు ఎలాంటి అంతరాయం లేదు. ఐరోపాకు రష్యా నుంచి జరుగుతున్న 35శాతం సరఫరాలకు ఇప్పుడు పదికి పడిపోయాయి. తమ రెండు దేశాల మధ్య సాగుతున్న పోరుకు త్వరలో ముగింపు పలకనున్నట్లు రష్యా అధినేత పుతిన్, ఉక్రెయిన్ నేత జెలెన్‌స్కీ 2024 సంవత్సర ముగింపులో ప్రకటించారు తప్ప ఎలా అన్నది చెప్పలేదు. తాను అధికారానికి వచ్చిన 24 గంటల్లోనే ఉక్రెయిన్ పోరుకు స్వస్తి పలుకుతానని అమెరికా అధ్యక్షుడిగా ఎన్నికైన డోనాల్డ్ ట్రంప్ ప్రకటించాడు. మరోవైపు పదవి నుంచి దిగిపోతున్న తరుణంలో జో బైడెన్ ఉక్రెయిన్‌కు పెద్ద మొత్తంలో ఆయుధాలతో పాటు ఆరు బిలియన్ డాలర్ల గ్రాంట్ అందజేయనున్నట్లు ప్రకటిం చాడు. మూడేండ్ల సైనిక చర్యను చూసినపుడు పశ్చిమ దేశాల మీడియా ఎన్నిక కట్టుకథలు చెప్పినప్పటికీ ప్రారంభదినాలతో పోలిస్తే రష్యా ఆధీనంలోకి వచ్చిన ఉక్రెయిన్ ప్రాంతాలు పెరిగాయి. జనం నమ్మకపో వటంతో ఇప్పుడు తగ్గించాయి. రష్యా 2023లో స్వాధీనం చేసుకున్న విస్తీర్ణంతో పోల్చితే 2024లో ఏడు రెట్లు అదనంగా నాలుగువేల చదరపు కిలో మీటర్లలో చొచ్చుకుపోయింది. ప్రారంభంలో చేసిన పొరపాట్లను పునరావృతం కానివ్వకుండా వేగాన్ని తగ్గించి మెల్లమెల్లగా ముందుకు పోతున్నది. ఉక్రెయిన్ మౌలిక సదుపాయాలను ధ్వంసం చేస్తున్నది. గతేడాది ఎదురుదాడులకు దిగిన ఉక్రెయిన్ తన సరిహద్దు సమీపంలోని రష్యాలో కొంత ప్రాంతాన్ని ఆక్రమించి అక్కడే తిష్టవేసింది. మూడేండ్ల రష్యా దాడులకు కొత్త సంవత్సరంలో స్వస్తి పలుకుతామని, ఈ ఏడాది తమదే అని జెలెన్‌స్కీ నూతన సంవత్సర సందేశంలో పేర్కొన్నాడు. ఈ పోరులో అమెరికా తమవెంటే ఉందన్నాడు. తమ భూభాగం నుంచి గ్యాస్ రవాణా నిలిపివేత రష్యాకు అతి పెద్ద ఓటమి అన్నాడు. నూతన సంవత్సరంలో పరిస్థితి నాటకీయంగా మారిపోతుందని పుతిన్ వార్షిక విలేకర్ల సమావేశంలో చెప్పాడు. మూడేండ్ల పోరులో పది లక్షల మంది మరణించటం లేదా గాయపడినట్లు, ఉక్రెయిన్ ఓటమి బాటలో ఉన్నట్లు బిబిసి పేర్కొన్నది. ప్రమాణ స్వీకారం చేసిన 24గంటల్లోనే యుద్ధాన్ని ముగిస్తానని ట్రంప్ చేసిన ప్రకటన మీద సందేహాలు తలెత్తుతున్నాయి. అయితే పైకి ఏం మాట్లాడినప్పటికీ విశ్వసనీయత లేని ట్రంప్ మాటలను ఎవరూ పెద్దగా పట్టించుకోవటం లేదు. తొలి విడత అధికారానికి వచ్చినపుడు నాటో ఏర్పాటుతో లబ్దిపొందుతున్నది ఐరోపా కాగా దాని కోసం తామెందుకు ఖర్చు పెట్టాలంటూ ట్రంప్ మాట్లాడిన సంగతి తెలిసిందే. ట్రంప్ తీరుతో గడచిన నాలుగేండ్లుగా అనేక దేశాలు నాటో కూటమితో పాటు తమ మిలిటరీ బడ్జెట్‌లను కూడా గణనీయంగా పెంచాయి. ఉక్రెయిన్ పోరులో ఆ దేశం ఓడిపోతే ఐరోపా దేశాలకు రష్యా నుంచి ముప్పు పెరుగుతుందని అమెరికా భయపెడు తోంది. అయితే అవగాహనకు విరుద్ధంగా ఉక్రెయిన్‌కు నాటో తీర్థమిచ్చి తమ ముంగిట్లోకి ముప్పు తెస్తున్నారనే కారణంతోనే అడ్డుకొనేందుకు పుతిన్ సర్కార్ మిలిటరీ చర్యకు పూనుకున్న సంగతి తెలిసిందే. ట్రంప్ పైకి ఏమి చెప్పినప్పటికీ నాటో రంగం నుంచి అమెరికా తగ్గి ఐరోపాను స్వతంత్రంగా పనిచేయనివ్వటం కలలో మాట. పశ్చిమ దేశాలను ఎదుర్కొనేందుకు రష్యా-చైనా మరింత సన్నిహితం అవుతున్నాయి. ఈ పూర్వరంగంలో ట్రంప్ యంత్రాంగం అదిరించి బెదిరించి ఐరోపాను తమ పరిధిలో ఉంచుకుంటుంది తప్ప వదలేసే అవకాశమే లేదు.

# మహిళా చైతన్యదీప్తి



భారత దేశంలో ఆడపిల్లల చదువు, వారి అభివృద్ధి గురించి మాట్లాడుకోవాలంటే ముందుగా గుర్తుకు వచ్చేది సావిత్రి బాయి పూలే అని చెప్పవచ్చు. ఆమె స్త్రీ అభ్యున్నతికి కృషి చేసిన మొట్టమొదటి బహుజన మహిళ. అనాదిగా 'స్త్రీ' చైతన్యానికి తల్లివేరుగా చెప్పబడిన 'విద్య'ను నిరాకరించబడి సామాజిక, రాజకీయ, ఆర్థిక హక్కులకు దూరమైనది. దీనికి తోడు 19వ శతాబ్దం నాటి అసంబద్ధ సామాజిక వ్యవస్థలో మహిళ సామాజిక చైతన్యాన్ని ఎవరు కూడా ఊహించరు. కానీ, ఆమె తన భర్త జ్యోతిరావు పూలేకు తోడుగా నిలవడంతో పాటు 'నా ధర్మాన్ని నేను నెరవేరుస్తానని' మహిళలకు విముక్తి కల్పించిన గొప్ప యోధురాలుగా నిలిచింది. ఆ కాలంలో దేశంలో చాలా మంది మహిళలు చదువు, సంపద వంటి సమస్త హక్కులు నిరాకరించబడి అంధకారంలోకి నెట్టబడ్డారు. ఈ మానవ నిర్మిత అడ్డుగోడలను ఎదిరించిన భారతదేశ మొట్టమొదటి ఉపాధ్యాయురాలుగా నిలిచిన మహిళా చైతన్య దీప్తి సావిత్రిబాయి పూలే. ఈ మాతృమూర్తి మహారాష్ట్రలోని సతారా జిల్లాలోని నాయాగవ్ అనే గ్రామంలో 1831 జనవరి 3న ఒక సామాన్య రైతు కుటుంబంలో జన్మించారు. నిరక్షరాస్య అమాయక బాల్యంలో జీవిస్తున్న ఆమెకు 9వ యేటనే నిమ్నవర్గాల అభ్యున్నతికి కృషి చేసిన 12 సంవత్సరాల జ్యోతిరావు పూలేతో వివాహం జరిగినది. భర్త ప్రోత్సాహంతో ఇంట్లోనే అక్షరాభ్యాసం చేసి విద్యావంతురాలై, అహ్మద్‌నగర్‌లోని ఉపాధ్యాయ శిక్షణ పొందినది. అనంతరం విద్య ఉద్యమానికి పునాది వేశారు. విద్య ద్వారానే స్త్రీ విముక్తి సాధ్యమని నమ్మిన సావిత్రిబాయి పూలే 1848లో భర్తతో కలిసి బాలికల కోసం పుణెలో మొట్టమొదటి పాఠశాలను ప్రారంభించి స్త్రీలకు చదువు చెప్పినది. దీంతో సావిత్రిబాయి పూలేకు అగ్రవర్ణ సనాతన సమాజంనుంచి వేధింపులతోపాటు భౌతిక దాడులు ఎదురైనాయి. చివరకు వారిద్దరూ గృహ బహిష్కరణకు కూడా గురైనారు. అయినప్పటికీ వారు మొక్కవోని ధైర్యంతో మడమతిప్పని పోరాటం చేశారు. మహిళా హక్కులే మానవ హక్కులనీ నినదించిన సావిత్రి బాయి అనేక సామాజిక సమస్యలపై కూడా అలుపెరుగని పోరాటం చేశారు. ముఖ్యంగా స్త్రీలను చైతన్యపరచడానికి 1852 లో 'మహిళా సేవ మండల్' అనే మహిళా సంఘాన్ని స్థాపించారు. లింగ వివక్షకు, పితృస్వామ్య వ్యవస్థకు వ్యతిరేకంగా పోరాడారు. నిచ్చెనమెట్ల కులంలో చోటుచేసుకున్న సామాజిక అణచివేతను, మూఢత్వాన్ని పారద్రోలి 'సత్యాన్ని' శోధించడానికి 1873లో తన భర్త మహాత్మ జ్యోతిరావు పూలేతో కలిసి సత్యశోధక సమాజాన్ని ప్రారంభించారు. ఈ సంస్థ ద్వారా బాల్య వివాహాలకు, మూఢనమ్మకాలకు, సతీసహగమనానికి వ్యతిరేకంగా బలమైన ఉద్యమాన్ని నడిపారు. వితంతు పునర్వివాహాల కోసం కృషి చేశారు. బాల్యంలోనే వైధవ్యాన్ని అనుభవించే ఎంతో మంది ఆడపిల్లలకు అన్నం పెట్టి ఆశ్రయం కల్పించారు. గర్భవతులైన వారికి పురుళ్లు పోసి వారి కళ్ళు లో వెలుగు చూపారు. వితంతు స్త్రీల శిరోముండనాన్ని తీవ్రంగా ఖండించారు. సత్యశోధక్ సమాజ్‌లోని 'మహిళా విభాగం' సావిత్రిబాయి నేతృత్వంలో వివాహాలు వంటి శుభకార్యాలు పురోహితులు లేకుండానే నిర్వహించే విధానానికి శ్రీకారం చుట్టారు. కరువుబారిన పడి అనాథలైన పిల్లలను అక్కున చేర్చుకున్నారు. యశ్వంత్ రావు అనే అనాథ బాలున్ని దత్తపుత్రుడిగా పెంచుకొని కోట్లాది మంది పిల్లలకు అక్షరాలు నేర్పిన ఆది దంపతులుగా భారతీయ సమాజంపై చెరగని ముద్రవేశారు. సావిత్రిబాయి పూలే ఆధునిక భారతదేశంలో మొట్టమొదటి మహిళా ఉపాధ్యాయురాలు, పీడిత వర్గ స్త్రీల అభివృద్ధికి కృషి చేసిన తొలి తరం మహిళ ఉద్యమకారిణే కాక గొప్ప రచయిత్రి కూడా గుర్తింపు తెచ్చుకున్నారు. 1854లో ఆమె తన కవితా సంపుటి 'కావ్య పూలే'ను ప్రచురించినవి. తరువాత కవితా సంపుటి 'పావన కాశి సుబోధ్ రత్నాకర్'ను 1891లో ప్రచురించారు. ఆమె ఉపన్యాసాల్లో కొన్ని 1892 పుస్తకరూపంలో వచ్చాయి. 1890 నవంబర్ 28న భర్త జ్యోతిరావు పూలే మరణించడంతో అంతులేని దుఃఖసాగరంలో ఉన్నప్పటికీ తన భర్త చితికి తానే స్వయంగా నిప్పుపెట్టి కొత్త సంప్రదాయానికి తెర లేపారు. తదుపరి సత్యసోధక్ సమాజ్ బాధ్యతలను స్వీకరించారు. మహారాష్ట్రలోని పుణె నగరాన్ని అతలాకుతలం చేస్తున్న తీవ్ర కరువు, ప్లేగు వ్యాధిగ్రస్థులకు యశ్వంత్ రావుతో కలిసి సేవలందించారు. చివరకు ఆమె కూడా ప్లేగు వ్యాధి బారినపడి మార్చి 10, 1897లో తుదిశ్వాస విడిచారు. భారతదేశంలో సావిత్రిబాయి పూలే మహిళల హక్కుల కోసం కృషి చేసిన తొలి మహిళా విప్లవకారిణిగా నిలిచారు. నేటికీ ఆమె త్యాగాలను, పోరాటాలను ప్రతి మహిళ గుర్తు చేసుకొని ఆమె ఆశయ సాధనకై కృషి చేయవలసిన అవసరం ఎంతైనా ఉంది. అసామాన్యమైన ఆమె సేవలకు గాను 1997లో భారత ప్రభుత్వం సావిత్రిబాయి పూలే జ్ఞాపకార్థం తపాలా స్టాంపు ను విడుదల చేసింది. పుణె విశ్వవిద్యాలయానికి సావిత్రిబాయి పూలే పేరు పెట్టారు. సావిత్రిబాయి పూలే అక్షర ఉద్యమాన్ని ముందుకు నడిపించడానికి ఆమె జయంతి రోజున గతేడాది ధర్మ టీచర్ యూనియన్ ఏర్పడింది. విద్యను ప్రజాస్వామీకరించాలని యుద్ధం చేయనుంది. స్త్రీల సాధికారతకు పునాది వేసి, అసామానమైన సేవలందించిన ఆమెను ప్రభుత్వాలు అధికారికంగా స్మరించుకోవాలి. సావిత్రి బాయి పూలే జయంతిని జాతీయ మహిళ ఉపాధ్యాయ దినోత్సవంగా నిర్వహించాలి. ఇదే మనం ఆమెకిచ్చే ఘన నివాళి.

# పుస్తకాల వనం 'బుక్ ఫెయిర్'





గత నెల డిసెంబరులో పదకొండు రోజులు సాగిన పుస్తకాల పండుగలో అన్ని భావజాలాల, మతాల, భాషల పుస్తకాలు పక్కపక్కనే కొలువుదీరాయి. పుస్తకాల్లో ఉన్నది ఏదైనా ఒక రచనగా దానిని గౌరవిస్తూ విక్రేతలంతా కలుపుగోలుగా ఉన్నారు. విక్రేతలది వ్యాపారమే తప్ప భావజాల వ్యాప్తి వారి పాత్ర లెక్కలోకి రాదు. అందుకే తమ వద్ద లేని పుస్తకాలు ఎక్కడ దొరుకుతాయో స్టాల్ నెంబర్‌తో సహా సూచించి ఒకరికొకరు సాయపడ్డారు. అది అభ్యుదయమైనా, ఆధ్యాత్మికమైనా వారికి ఒకటే. ఇక్కడ పుస్తకం అమ్మబడాలి అనేది స్టాల్‌కు, చదవబడాలి అనేది రచయితకు ముఖ్యం. పఠనం పెరిగి భావజాలాల చర్చల ద్వారా వాస్తవం, యథార్థం, నిజం బయటపడాలి. అది మానవజాతి సామరస్యతకు తోడ్పడాలి. పుస్తక ప్రదర్శన లక్ష్యం కూడా అదే. అలాంటి సుహృద్భావ వాతావరణంలో బెదిరింపులకు తావు లేదు. ఫలానా పుస్తకం ఎందుకు అమ్ముతున్నావని అడిగే హక్కు ఎవరికీ లేదు. రచనలు, ప్రసంగాలు రాజ్యాంగం ప్రసాదించిన భావ ప్రకటనలో భాగమే. అది పౌరుల హక్కు. దాన్ని అడ్డుకోవడం నేరం. అయితే బుక్ ఫెయిర్ చివరి రోజున ఒక ఊహించని సంఘటన జరిగింది. 'తిరుపతి బాలాజీ బౌద్ధ క్షేత్రమే' అన్న అనువాద గ్రంథం అమ్మకాలపై కొందరు స్టాళ్ల ముందుకు వచ్చి వాదానికి దిగినట్లు తెలుస్తోంది. ఈ పుస్తకాన్ని సమాంతర ప్రచురణ ద్వారా వెలువడింది. సమాంతర స్టాల్ సహా మరి కొన్ని చోట్ల ఈ పుస్తకాన్ని అమ్మకానికి పెట్టారు. చివరగా ఆ కొందరు వీక్షణం స్టాల్ వద్ద దురుసుగా ప్రవర్తించినట్లు రచయిత ఎన్ వేణుగోపాల్ వెల్లడించారు. ఇదంతా ఒక పద్ధతి ప్రకారం, దురుద్దేశంతో జరిగింది. వాదన మొదలైన క్షణం నుంచే ఆ సన్నివేశాన్ని వారిలో ఒకరు వీడియో తీశారు. అది నిన్నటి నుంచి సంఘ్ పరివార్ గ్రూపుల్లో వైరల్ అవుతున్నది. నిజానికి అనుమతి లేకుండా వీడియో తీయడం, దాన్ని వైరల్ చేయడం సైబర్ నేరం అని ఆయన తన ఫెస్ బుక్‌లో పేర్కొన్నారు. అడిగేవారు ముందు ఆ పుస్తకాన్ని చదవాలి. అందులో ఉన్న అంశాలను విభేదిస్తే రచయితతో చర్చించాలి. పుస్తకాన్ని విశ్లేషిస్తూ పత్రికలకు రాయవచ్చు. సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడవచ్చు. రచయితను, ముద్రణా సంస్థను అడగకుండా మార్కెట్‌లో వాటిని అమ్ముకొనేవారిని ప్రశ్నించడం పద్ధతి కాదు. పుస్తకం రాకలో రచయిత, ముద్రాపకుడు, అమ్మకందారు ఉంటారు. అందులో చివరివాడు కమీషన్‌పై బతుకుతాడు. బుక్ ఫెయిర్ స్టాల్‌కు వేల రూపాయల కిరాయి కట్టి, దూర ప్రాంతాల్లోంచి పుస్తకాలను రవాణా చేసి, చివరకు లాభమో, నష్టమో అన్నిటికీ సిద్ధపడినవారు ఈ అసహనజీవుల లక్ష్యం కాకూడదు. ఫలానా పుస్తకం అమ్మొద్దని స్టాల్ వద్ద వాగ్వాదానికి, బెదిరింపులకు దిగడం పూర్తిగా తప్పు. వీలైతే ఆ రచయితను అడగాలి. మనోభావాలకు బాధకలిగితే కోర్టును ఆశ్రయించవచ్చు. ఇక ఆ పుస్తకాన్ని విషయానికొస్తే 'తిరుపతి బాలాజీ బౌద్ధ క్షేత్రమే' అనేది ఒక అనువాద గ్రంథం. మహారాష్ట్ర, చంద్రాపూర్‌కు చెందిన డా.కె జమునాదాస్ 1991లో 'తిరుపతి బాలాజీ వాజ్ బుద్దిస్ట్ శ్రయిన్' అనే పుస్తకాన్ని ఇంగ్లీషులో రాశారు. వృత్తి రీత్యా జమునాదాస్ ప్రముఖ శస్త్రవైద్యులు. చరిత్ర పరిశోధన ఆయన ఇష్ట వ్యాపకం. ఎఎన్ నాగేశ్వరరావు తెలుగులోకి తెచ్చినట్లు తెలుస్తోంది. గత 34 సంవత్సరాలుగా మూల గ్రంథం ఇంగ్లిష్‌లో ముద్రణలు పొందుతోంది. చరిత్రకారుల, ఆలోచనాపరుల మధ్య దీనిపై చర్చ జరుగుతోంది. ఎవరూ రచయితను తప్పు పట్టలేదు. ఆయనపై దాడికి దిగలేదు. తమ మనోభావాలను దెబ్బతీస్తున్నాడని ఎవరూ ఆయనపై కోర్టుకు వెళ్ళలేదు. ఎందుకంటే అదొక చారిత్రిక పరిశోధనకు చెందిన పుస్తకం. పుస్తకం పేరు, ముఖచిత్రం చూసి దాడికి దిగడం మూఢత్వం, మూర?త్వం. గతంలో మన వద్ద రచయితలను అడ్డుకొని, వ్యక్తిగతంగా వారిని నిలదీసిన, వారిపై దాడి చేసిన సంఘటనలు ఉన్నాయి కానీ అమ్మేవారిని ఎన్నడూ ప్రశ్నించలేదు. పుస్తకం కన్నా స్టాల్ యజమానియే లక్ష్యంగా జరిగిన సంఘటనగా దీన్ని భావించాలి. వారి ప్రశ్నలకు తగిన రీతిలో సమాధానం చెప్పిన వేణుగోపాల్‌కు రచయితలు, పాఠకులు సంఘీభావం ప్రకటిస్తున్నారు. ఇది ఆవశ్యకం. ఇన్నేళ్ల బుక్ ఫెయిర్ నిర్వహణలో ఈ సంఘటన ఒక అపశ్రుతిగానే భావించాలి. ఫలానా పుస్తకాలే అమ్మాలి అనే నిబంధలేమి బుక్ ఫెయిర్ పెట్టలేదు. ఇక్కడ పుస్తకమే ప్రధానం. అయితే ఈ దాడి బుక్ ఫెయిర్ ఆవరణలో జరిగింది. బుక్ సెల్లర్స్ రక్షణ బాధ్యతను బుక్ ఫెయిర్ చేపట్టాలి. దాడిని ఖండిస్తూ అమ్మకందారులకు మనోధైర్యాన్ని కలిగించవలసిన అవసరం ఉన్నది. ఇలాంటివి భవిష్యత్తులో జరగకుండా ఏర్పాట్లు చేసుకోవాలి. పోలీసుల తోడ్పాటు తీసుకోవాలి. ఒక స్టాల్ పోలీస్ పాయింట్‌కు కేటాయించి హెల్ప్ లైన్ నెంబర్ తెలియజేయాలి. వ్యాపార సమయాల్లో పోలీస్ పహారా ఉండేలా చూడాలి. స్టాళ్ల వద్ద బయటి వ్యక్తులు ఏదైనా గొడవకు దిగితే తక్షణం నిర్వాహకులు అక్కడికి వచ్చేలా సమాచార వ్యవస్థను ఏర్పాటు చేసుకోవాలి. ఒక బృందం స్టాళ్ల సౌకర్యాలు, సదుపాయాల గురించి పర్యవేక్షించాలి. స్టాళ్లలో పుస్తకాలు తప్ప ఆవు పేడ పిడకలు లాంటివి అమ్మకుండా జాగ్రత్తపడాలి. పుస్తకాల అమ్మకాల కోసం కాకుండా స్టాళ్లు ఏదైనా ప్రచారం కోసం వాడకుండా పరిశీలించాలి. ఏ పుస్తకం కూడా బుక్ ఫెయిర్‌లోకి రావడానికి జంకగూడదు. రచనకు ప్రతిరచన, విమర్శయే జవాబు కావాలి. పుస్తకాల పూదోట ఏటేటా విరబూయాలి.